పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

N 24 NEWS
AWJA NEWS
MEDIA TODAY

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 151 | సోమవారం 16-3-2026 | పేజీలు 12 | వెల 5/-

## రోహిత్‌రెడ్డి జైలుకు

**డ్రగ్స్ కేసులో మాజీ ఎమ్మెల్యేకు 14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు**

**మొయినాబాద్ ఫాంహౌస్ కేసులో రోజంతా హైడ్రామా**



**మొయినాబాద్, మార్చి 15 మీడియా టుడే**
తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ పార్టీ కేసులో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి కటకటాల్లోకి వెళ్లారు. రోహిత్‌రెడ్డితోపాటు డ్రగ్స్ పార్టీలో పాల్గొని నిర్ధారణ పరీక్షలో పాజిటివ్‌గా తేలిన ఆయన సోదరుడు రితేశ్‌రెడ్డి, నమిత్‌శర్మకు కూడా కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో ఈ ముగ్గురిని పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. డ్రగ్స్ పార్టీలో మొత్తం 11 మందిని అదుపులోకి తీసుకోగా.. వారిలో ఆరుగురికి పాజిటివ్ వచ్చినట్లు తెలిపారు. వీరిలో ఏపీలోని ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ యాదవ్ కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే మహేశ్‌కుమార్‌తోపాటు మిగిలిన నిందితులందరికీ పోలీసులు స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపించివేశారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌పై శనివారం రాత్రి ఈగల్ టీం, ఎస్‌వోటీ, స్థానిక పోలీసులు కలిసి దాడులు నిర్వహించడం, ఈ సందర్భంగా కాల్పులు కూడా చోటుచేసుకోవడం తెలిసిందే. కాగా, ఫాంహౌస్‌లో డ్రగ్స్ పార్టీ జరుపుకొంటున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని డ్రగ్స్ పరీక్షలు నిర్వహించారు. ఆదివారం తెల్లవారు జామున వారందరినీ ఫాంహౌస్ నుంచి తరలించిన పోలీసులు.. మొయినాబాద్ పోలీస్‌స్టేషన్‌కు కాకుండా ఫ్యూచర్ సిటీ పరిధిలోని శంషాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. అక్కడే వారిని విచారించి.. ఆ తరువాత హైదరాబాద్‌కు తీసుకెళ్లి డ్రగ్స్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. అయితే ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు నిందితులు ఎక్కడున్నారన్న అంశంపై హైడ్రామా కొనసాగింది. అసలు ఏం జరుగుతుందో తెలియకుండా పోలీసులు జాగ్రత్త వహించారు. అయితే కేసు నమోదు చేసిన పోలీసులు గంట గంటకూ విచారణ నివేదికను సవరించారు.

**ఆరుగురికి డ్రగ్స్ పాజిటివ్..**
ఫాంహౌస్‌లో పార్టీలో పాల్గొన్నవారు డ్రగ్స్ తీసుకున్నట్లు తెలియడంతో శనివారం రాత్రే అందరికీ యూరిన్ పరీక్షలు నిర్వహిచారు. ఇందులో రోహిత్‌రెడ్డితోపాటు మరికొందరికి పాజిటివ్ వచ్చినట్లు పేర్కొన్నారు. అనంతరం రక్త పరీక్షలు నిర్వహించగా.. రోహిత్‌రెడ్డి, ఎంపీ పుట్టా మహేశ్‌యాదవ్‌తోపాటు రోహిత్‌రెడ్డి సోదరుడు రితేష్‌రెడ్డి, నమిత్‌శర్మ, కౌశిక్ రవి, అర్జున్‌రెడ్డిలకు పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు నిర్ధారించారు. నెగిటివ్ వచ్చిన వారిలో ఎం.రమేశ్, శ్రవణ్‌కుమార్, విజయ్‌కృష్ణ, సిలివేరి శరత్‌కుమార్, ప్రియాంకరెడ్డి ఉన్నట్లు పేర్కొన్నారు. ఆయా వ్యక్తుల మెటబాలిజం ఆధారంగా డ్రగ్స్ తీసుకున్నవారి శరీరంలో వాటి ఆనవాళ్లు యూరిన్‌లో ఆలస్యంగా బయట పడతాయని పోలీసులు చెబుతున్నారు. ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన చట్టం ప్రకారం రక్త పరీక్షల నమూనాల ఆధారంగానే కేసులు నమోదు చేయాల్సి ఉందని, ఆ మేరకే కేసులు నమోదు చేశామని అన్నారు. తాము ఫాంహౌస్‌కు వెళ్లిన సమయంలో నమిత్‌శర్మ అనే వ్యక్తి కాల్పులు జరిపాడని, అయితే తుపాకీ లైసెన్స్ రితేశ్‌రెడ్డి పేరిట ఉందని, కాల్పులు జరపాల్సిందిగా రోహిత్‌రెడ్డి చెప్పారని పోలీసులు తెలిపారు. ఈ ఆరోపణలపైనే ఈ ముగ్గురిని రిమాండ్‌కు తరలించినట్లు చెబుతున్నారు. వీరు ముగ్గురిని ఆదివారం రాత్రి రాజేంద్రనగర్‌లోని ఉప్పరిపల్లి మెజిస్ట్రేట్ ఎందుట హాజరు పరచగా రిమాండ్ విధించారు. ఎంపీ మహేశ్‌కుమార్‌తోపాటు మిగిలిన వారందరికీ పోలీసులు స్టేషన్ బెయిల్ ఇచ్చారు.

# పాంచ్ నగారా..

**బెంగాల్, తమిళనాడు, కేరళ, అసోం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో ఎన్నికలు**

**న్యూఢిల్లీ, మార్చి 15 మీడియా టుడే**
దేశ రాజకీయాల్లో అత్యంత కీలకంగా భావిస్తున్న మరో ఎన్నికల ఘట్టానికి నగారా మోగింది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అసోం రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదివారం షెడ్యూల్ ప్రకటించింది. దేశంలో అందరి దృష్టి కేంద్రీకృతమై ఉన్న పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29వ తేదీల్లో కేవలం రెండు దశల్లోనే ఎన్నికలు నిర్వహించనున్నారు. తమిళనాడు, అసోం, కేరళ, పుదుచ్చేరిలో ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. తమిళనాడులో ఏప్రిల్ 23న, అసోం, కేరళ, పుదుచ్చేరిలో ఏప్రిల్ 9న పోలింగ్ నిర్వహించాలని నిర్ణయించినట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ ప్రకటించారు. ఈ మేరకు ఎన్నికల కమిషనర్లు ఎస్ఎస్ సంధు, వివేక్ జోషితో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఎన్నికల జరగనున్న నాలుగు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి తక్షణమే అమల్లోకి వస్తుందని సీఈసీ పేర్కొన్నారు. కాగా, ఈ అన్ని అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను మే 4న ప్రకటిస్తారు. ఈ ఎన్నికల తోపాటు గోవా, గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర, నాగాలాండ్, త్రిపుర రాష్ట్ర ల్లో ఖాళీగా ఉన్న ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. గోవా, కర్ణాటక, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో ఉప ఎన్నికలు ఏప్రిల్ 9న జరగనుండగా, గుజరాత్, మహారాష్ట్రలో ఉప ఎన్నికలు ఏప్రిల్ 23న నిర్వహిస్తారు.

**వివాదాలపై స్పందించబోం..**
ఎన్నికల జాబితాలో అనర్హులైన ఓటర్లను తొలగించేందుకు, అర్హులకు అవకాశం కల్పించేందుకు రాజ్యాంగంలోని 326 అధికరణ ప్రకారం ప్రత్యేక విస్తృత ఓటర్ల జాబితా (ఎస్ఐఆర్) సవరణ చేపట్టినట్లు సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ తెలిపారు. స్వచ్ఛమైన ఎన్నికల జాబితా నిజమైన ప్రజాస్వామ్యానికి పునాది అని అన్నారు. పశ్చిమ బెంగాల్ ఓటర్ల జాబితాపై వివాదాలు, కేసుల గురించి తాను మాట్లాడబోనన్నారు. ఈ దేశ చట్టాలు, ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. తప్పుడు సమాచారం, డీప్ ఫేక్ వార్తలపై కఠిన చర్యలు తీసుకుంటామని, వాటిని గమనించి ఎఫ్ఐఆర్ దాఖలు చేసేందుకు రాష్ట్ర నోడల్ అధికారులను నియమించామని చెప్పారు. రాజకీయ పార్టీల, నేతల ప్రకటనల్ని తాము పట్టించుకోబోమని, వాటికి ప్రతిస్పందించలేమని అన్నారు. ఎన్నికలకు ముందు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు ప్రకటించడంపై స్పందిస్తూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విధాన నిర్ణయాలు తీసుకునే అధికారం ఉందని, కానీ.. ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన తర్వాత ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే ఏ నిర్ణయాన్నీ అనుమతించబోమని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లోనూ నూటికి నూరుశాతం పారదర్శకత ఉండేలా వెబ్ కాస్టింగ్ జరుగుతుందని, ప్రతి రెండు గంటలకోసారి పోలైన ఓట్ల సంఖ్యను ప్రకటిస్తామని చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లో మొదటి దశ ఎన్నికలకు నోటిఫికేషన్ ఈ నెల 30న జారీ అవుతుందని సీఈసీ తెలిపారు. నామినేషన్లు దాఖలు చేయడానికి ఏప్రిల్ 6 చివరి తేదీ అని, ఉపసంహరణ ఏప్రిల్ 9 వరకు చేసుకోవచ్చని అన్నారు. ఏప్రిల్ 23న తొలి దశ పోలింగ్ జరుగుతుందన్నారు. రెండో దశకు ఏప్రిల్ 2న నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు, నామినేషన్లు దాఖలుకు చివరి తేదీ ఏప్రిల్ 9 కాగా, ఉపసంహరణకు చివరి తేదీ ఏప్రిల్ 23 అని పేర్కొన్నారు. ఏప్రిల్ 29న రెండోదశ పోలింగ్ జరుగుతుందన్నారు. ఇక తమిళనాడు ఎన్నికలకు మార్చి 30న నోటిఫికేషన్ ప్రకటిస్తారు. నామినేషన్లు దాఖలుకు చివరితేదీ ఏప్రిల్ 6 కాగా, ఉపసంహరణకు చివరి తేదీ ఏప్రిల్ 9. తమిళనాడులో ఏప్రిల్ 23న ఓటింగ్ జరుగుతుంది.




# నేటి నుంచి అసెంబ్లీ

## గవర్నర్ ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం

**గవర్నర్, సీఎం చేతుల మీదుగా తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ**

**తర్వాత బీఏసీ భేటీ.. 20న భట్టి బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం**

**6 గ్యారెంటీలకు చట్టబద్ధతపై ప్రైవేటు మెంబర్ బిల్లు: కేటీఆర్**

**మూసీ అభివృద్ధిపై చర్చ పెడతామన్న సీఎం.. డ్రగ్స్ కట్టడి అంశమూ చర్చకు వచ్చే అవకాశం**



**హైదరాబాద్, మార్చి 15 మీడియా టుడే**
అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 11.45 గంటలకు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగిస్తారు. ప్రసంగానికి ముందు.. అసెంబ్లీ ఆవరణలో గాంధీ విగ్రహం పక్కన ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని గవర్నర్ శుక్లా ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్, మండలి చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొననున్నారు. గవర్నర్ ప్రసంగం ముగిసిన తర్వాత సభ మంగళవారానికి వాయిదా పడనుంది. ఆ తర్వాత స్పీకర్ ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన శాసనసభ బిజినెస్ అడ్వయిజరీ కమిటీ (బీఏసీ) భేటీ అవుతుంది. బడ్జెట్ సమావేశాలకు సంబంధించిన అజెండా ఈ సమావేశంలో ఖరారు కానుంది. మంగళ, బుధ వారాల్లో.. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపైన చర్చ, సమాధానం ఉంటాయి. 19న ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని విరామం ఇవ్వనున్నారు. ఆ తర్వాత రోజు.. అంటే 20న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్ర బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టే ఆస్కారం ఉంది. అయితే రంజాన్ పండుగ ఏరోజు వస్తుందన్నదానిపై ఇది ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు. ఈ నెల 31లోపు బడ్జెట్‌పైన, శాఖల పద్దులపైన చర్చలను పూర్తి చేసి ద్రవ్య వినిమయ బిల్లునూ ప్రభుత్వం ఆమోదించుకోనుంది. ఆ తర్వాత సమావేశాలను కొనసాగించాలా లేక ముగించాలా అన్నది బీఏసీ భేటీలో నిర్ణయించనున్నారు. కాగా.. ఈ బడ్జెట్ సమావేశాలకు మరో ప్రత్యేకత ఉంది. అదేంటంటే.. శాసనమండలి బడ్జెట్ సమావేశాలు పునరుద్ధరించిన శాసనమండలి హాల్లో జరగనున్నాయి. ఇటీవలే ఈ హాల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించిన సంగతి తెలిసిందే. కాగా.. బడ్జెట్ సమావేశాలకు గవర్నర్ శుక్లాను రాష్ట్రప్రభుత్వం తరఫున డిప్యూటీ సీఎం భట్టి ఆహ్వానించారు. పలు అంశాలపై చర్చకు అధికార, ప్రతిపక్షాలు అస్త్ర, శస్త్రాలతో సిద్ధమవుతున్న నేపథ్యంలో బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా జరగనున్నాయి. ముఖ్యం గా ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధతపైన ప్రైవేటు మెంబర్ బిల్లు పెడతామంటూ ఇటీవల బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై సభలో ప్రభుత్వాన్ని నిలదీయాలని బీజేఎల్పీ భేటీ కూడా నిర్ణయించింది. ఇలా ఒకే అంశంపైబీఆర్ఎస్, బీజేపీలు శాసనసభ వేదికగా సర్కారును నిలదీయనుండటం ఆసక్తికరంగా మారింది. అయితే కౌంటర్‌గా.. బీఆర్ఎస్ ఎన్నికల హామీలను.. పదేళ్ల పాలనలో అవి ఏ మేరకు అమలయ్యాయన్నదానిపైన.. ఆ ఆ పార్టీని నిలదీసేందుకు అధికార కాంగ్రెస్ సిద్ధమవుతోంది. ఇదే వేదికగా.. మోదీ ఎన్నికల హామీల అమలుపైనా ప్రశ్నించే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వీటితోపాటు.. పలు ప్రజా సమస్యలు, రైతులు, ఉద్యోగుల సమస్యలపైన ప్రభుత్వాన్ని నిలదీసేందుకు బీఆర్ఎస్, బీజేపీ సిద్ధమవుతున్నాయి. ఆయా అంశాలపై సమాధానం ఇచ్చేందుకు అధికార పక్షం కూడా సమాయత్తమవుతోంది. ఇక.. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌పై ఈగల్ టీమ్ దాడి, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డితో పాటు పలువురు డ్రగ్స్ తీసుకున్నట్లుగా తేలిన నేపథ్యంలో రాష్ట్రంలో డ్రగ్స్ కట్టడిపైనా చర్చ చేపట్టే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీని ఇరుకున పెట్టేందుకు వ్యూహాత్మకంగా ఈ అంశాన్ని తెరపైకి తీసుకువచ్చే ఆస్కారం ఉందంటున్నారు. ఇక మూసీ అభివృద్ధి ప్రణాళికపైనా శాసనసభలో చర్చ పెట్టి విపక్షాల అభిప్రాయాలను తీసుకుంటామని సీఎం రేవంత్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఆ ప్రణాళికను తప్పుపడుతూ కేటీఆర్ ఇప్పటికే ఒక ప్రజెంటేషన్ ఇచ్చారు.

## 22 నుంచి యాసంగి

# రైతు భరోసా..

**హైదరాబాద్, మార్చి 15 మీడియా టుడే**



రైతులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న యాసంగి 'రైతు భరోసా'పై రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం కీలక నిర్ణయం తీసుకుంది. యాసంగి సీజన్‌కు సంబంధించి రైతు భరోసా కింద అందించే పెట్టుబడి సాయాన్ని ఈ నెల 22వ తేదీ నుంచి రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించింది. రైతు భరోసా కింద మూడు విడతల్లో మొత్తం రూ.9వేల కోట్ల నగదు బదిలీ చేయాలని నిర్ణయించింది. ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో చర్చించిన అనంతరం రైతు భరోసా నగదు బదిలీ షెడ్యూల్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. సిద్దిపేట జిల్లా నర్మెట్టలో నిర్మించిన ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని ఈనెల 22న సీఎం రేవంత్ ప్రారంభిస్తున్నారు. అదే రోజున రైతు భరోసా నగదు బదిలీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభిస్తారు. రైతు భరోసా నిధుల బదిలీని ప్రభుత్వం మూడు విడతలుగా చేయనుంది. తొలి విడతగా ఈ నెల 22 నుంచి 70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకిరూ.3,590 కోట్ల నగదు బదిలీ చేయనున్నారు. మొదటి రోజు ఒక ఎకరం భూ విస్తీర్ణం ఉన్న రైతుల ఖాతాల్లో ఎకరానికి రూ.6 వేల చొప్పున నిధులు జమ చేస్తారు. అనంతరం మూడు వారాల తర్వాత రెండో విడతలో రూ.2,650 కోట్లు జమ చేయనుంది. ఏప్రి ల్ నెలాఖరులోపు మూడో విడతగా మిగిలిన రూ.2,760 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. కాగా, రైతు భరోసా నిధుల విడుదలపై నిర్ణయం తీసుకున్నందుకు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు రైతుల తరఫున మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు. తమది రైతు పక్షపాత ప్రభుత్వమని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ప్రభుత్వమని మరోసారి రుజువైందని తుమ్మల పేర్కొన్నారు.

# ఇరాన్‌ను నాశనం చేశాం

**అన్ని విధాలుగా ఆ దేశాన్ని ఓడించాం**

**ఖార్గ్ ద్వీపంపై సరదా కోసం మళ్లీ దాడి చేస్తాం**

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన**



**వాషింగ్టన్ మార్చి 15: మీడియా టుడే**
యుద్ధంలో ఇరాన్‌ను పూర్తిగా నాశనం చేశామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. సైనికపరంగా, ఆర్థికంగానే కాక.. అన్ని రకాలుగా ఆ దేశాన్ని ఓడించామని చెప్పారు. ఈ మేరకు ట్రూత్ సోషల్‌లో ఆదివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. 'సైనికపరంగా, ఆర్థికంగానే కాక.. అన్ని రకాలుగా ఇరాన్‌ను అమెరికా ఓడించి నాశనం చేసింది. అయితే, తనకు ఉన్న పరిమితమైన వనరులతో హోర్ముజ్ జలసంధిలో నౌకల రాకపోకలను అడ్డుకొనేందుకు ఇరాన్ ఇంకా ప్రయత్నిస్తోంది. ఆ జలసంధి ద్వారా చమురు తీసుకెళ్లే దేశాలన్నీ కలిసి.. ఆ మార్గం నౌకా రవాణాకు తెరిచే ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. హోర్ముజ్ ద్వారా చమురు వేగంగా, ఇబ్బంది లేకుండా రవాణా అయ్యేందుకు అమెరికా సహాయం చేస్తుంది. ప్రపంచ శాంతి భద్రతల కోసం అందరం కలిసికట్టుగా ఈ పని చేద్దాం' అని ట్రంప్ పిలుపునిచ్చారు. హోర్ముజ్ ద్వారా చమురు రవాణా ఆగిపోయి ఇబ్బందులు పడుతున్న దేశాలు.. ఆ మార్గాన్ని తెరిచి ఉంచేందుకు తమ నౌకాదళాలను పంపాలని కోరారు. ఇరాన్ చమురు నిల్వలకు అత్యంత కీలకమైన ఖార్గ్ ద్వీపంపై సరదా కోసం మరికొన్నిసార్లు దాడి చేసే అవకాశముందని ట్రంప్ తెలిపారు. ఈ ద్వీపంలోని ఇరాన్ సైనిక మౌలిక సదుపాయాలపై వైమానిక దాడులు చేసి ఇప్పటికే ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. కాగా, ఇరాన్‌లో అణు కేంద్రం ఉన్న ఇస్ఫహాన్ నగరంపై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు ఆదివారం బాంబుల వర్షం కురిపించాయి. నగరంలో చాలాచోట్ల భారీ పేలుళ్లు వినిపించాయి. దట్టమైన పొగ ఆకాశాన్ని కమ్మేసింది. దేశ రాజధాని టెహ్రాన్‌లోని అంతరిక్ష పరిశోధన కేంద్రంపై కూడా దాడి జరిగింది. ఇరాన్‌పై దాడులకు బీ-52 బాంబర్‌ను వినియోగించినట్లు అమెరికా ప్రకటించింది. ఇది దాదాపు 38 టన్నుల బరువైన బాంబులను మోసుకెళ్లగలదు. ఇదిలా ఉండగా ఇటీవల టెహ్రాన్‌లోని చమురు డిపోలను అమెరికా, ఇజ్రాయెల్ పేల్చివేసిన తర్వాత నగరంలోని కొన్ని ప్రాంతాల్లో నల్లని వర్షం కురిసినట్లు స్థానికులు తెలిపారు. దీని కారణంగా తమకు కళ్లు విపరీతంగా మంటలు పుట్టాయని, ఊపిరి తీసుకోవటం కూడా కష్టమైందని చెప్పారు.

## ఆ మూడు పార్టీల

# మధ్య చీకటి ఒప్పందం..

**బీఆర్ఎస్, కాంగ్రెస్, మజ్లిస్‌లపై రాంచందర్‌రావు ధ్వజం**

**హైదరాబాద్, మార్చి 15 మీడియా టుడే**



కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లి స్‌ల మధ్య చీకటి ఒప్పందం కొనసాగుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు ఆరోపించారు. ఆ పార్టీల వైఖరిని నగర ప్రజలు గుర్తించారని పేర్కొంటూ, వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో వాటికి గుణపాఠం చెప్పబోతున్నారన్నారు. జీహెచ్ఎంసీ విభజన అశాస్త్రీయంగా జరిగిందని, దీని వెనుక రాజకీయ కుట్ర కోణం ఉందని ఆరోపించారు. మూడు కార్పొరేషన్‌లలో బీజేపీని గెలిపిస్తేనే హైదరాబాద్ సురక్షితంగా ఉంటుందని చెప్పారు. ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన పలువురు గౌడసంఘం నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు రాంచందర్‌రావు సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చే లక్ష్యంతో యువత, మహిళలు పెద్దఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గౌతంరావు, బండా కార్తీకరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించలేదు

**ఉపాధి హామీ పనుల నిధుల మంజూరుకు ట్రెజరీ దోషం.**

**గతంలో ఈ పథకం కింద పనుల ను ఎంపీడీవోలు మరియు డిపీఆర్ఈ ల ద్వారా చేపట్టి ఖర్చు చేసేవారు...**

**కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుతం నిధులు ట్రెజరీ ద్వారా విడుదల చేస్తున్నాయి..**

**అప్పటినుండే పనులు చేసిన వారికి ఇబ్బందులు మొదలయ్యాయి...**





**జగిత్యాల మీడియా టుడే- మార్చు 15**

కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎం జీ ఎన్ ర్ ఈ జి ఎస్ పథకం కింద గ్రామాలలో ఇంకుడు గుంతలు, కాంటూరు గుంతలు, గ్రామపంచాయతీ భవనాలు, మహిళా సంఘ భవనాలు, అంగన్వాడి భవనాలు, సీసీ రోడ్లు మొదలగు పనులు గత సంవత్సర కాలం క్రితమే పూర్తయ్యాయి.. వాటికి సంబంధిత నిధులను కేంద్ర ప్రభుత్వం కూడా మంజూరు చేసింది.. సంబంధిత బిల్లులు ట్రెజరీ శాఖ నుండి రాబట్టుకోవడానికి నాన అవస్థలు పడుతున్నారు..గతంలో ఈ పథకం కింద పనులు చేసిన వారికి నిధులను సంబంధిత జిల్లా కలెక్టర్ ద్వారా మరియు ఎంపీడీవోలు, డి పి ర్ ఈ లు, ద్వారా పనులు చెప్పటి నిధులు ఖర్చు చేసేవారు.... కానీ ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకం కింద విడుదల చేయాల్సిన నిధులకు సంబంధించి కొన్ని నిబంధనలను మార్చి ట్రెజరీ ద్వారా విడుదల చేయాలని నిర్ణయించాయి.. అప్పటినుండే ఈ పనులు చేసినవారికి ఆర్థిక సమస్యలు చుట్టు ముట్టాయి.. ట్రెజరీ శాఖ ఉద్యోగులు కొత్త కొత్త సర్క్యులర్ లంటూ పనులు చేసిన వారిని ఇబ్బందులకు ఎందుకు గురి చేస్తున్నారో ట్రెజరీ ఉద్యోగులకే తెలియాలి....? బహుశా వారి ఉద్దేశం వేరే అయ్యిఉండవచ్చు..

**! గత రెండు సంవత్సరల కాలం నుండి**

మాజీ ప్రజా ప్రతినిధులు చేసిన పనుల కోసం బిల్లులు మంజూరు చేయాలని కోరుతూ ట్రెజరీ కార్యాలయం చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్న పట్టించుకునే నాధుడే లేరు.. చేసిన పనుల కు దాదాపు 25 నుండి 40 కోట్ల వరకు నిధులు విడుదల అయవున్నా కాని బిల్లు లు మంజూరు చేయడం లేదు.. ఈ పనులు చేసే వారంతా దిగువ మధ్యతరగతివారే అప్పులు తెచ్చి పనులు చేసామని బిల్లులు రాక చేసిన అప్పులకు వడ్డీలు కడుతూ అవస్థలు పడుతున్నామని భూములు మరియు ఇంట్లో ఉన్న బంగారం అమ్ముకున్నామని వారు వాపోతున్నారు... గతంలో ఏసీబీ అధికారులు దాడి చేసి ఒక ఉద్యోగిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.. మళ్ళీ అలాంటి మరక పడకుండా చూసుకోవలసిన బాధ్యత సంబంధిత శాఖ అధికారుల పై ఉంది...కావున ఈ ప్రత్యేక అత్యవసర పరిస్థితి ని గుర్తించి ట్రెజరీ కార్యాలయం వారు సంబంధిత పనులు పూర్తి చేసిన వారికి మేము ఉన్నాం అని బరోసా కలిగే విధంగా బిల్లు లు త్వరగ మంజూరు చేసి వారికి అండగా నిలవల్సిన అవసరం ఎంతో ఉంది.. ముందు ముందు సాధారణ మధ్యతరగతి వారు,నిరుద్యోగులు ప్రభుత్వ పథకాల పనులు చేయడం వల్ల ఉపాధి పొందగలమనే బరోసా ట్రెజరీ శాఖ మరియు జిల్ల యంత్రాంగం కల్పించాల్సిన అవసరం ఉంది..


# ఏప్రిల్ నెలాఖరు నాటికి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు పూర్తి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.**

**-లాభదాయక పంటల వైపు రైతులు దృష్టి సారించాలి.**

**-ఫ్యాక్టరీ సమీపంలో సీడ్ గార్డెనింగ్ ఏర్పాటుకు చర్యలు.**

**-కొణిజెర్ల మండలం అంజనాపురంలో ఏర్పాటు చేస్తున్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని పరిశీలించిన మంత్రి తుమ్మల**






**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి-**

ఏప్రిల్ నెలాఖరు నాటికి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం కొణిజెర్ల మండలంలో పర్యటించి అంజనాపురంలో ఏర్పాటు చేస్తున్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పరిశీలించారు.

**ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ**

స్వర్గీయ ఎన్టీఆర్ హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో ఆయిల్ పామ్ మొక్కలు తీసుకొచ్చి మొదటిసారిగా నాటడం జరిగిందని అన్నారు. అప్పటివరకు మనకు ఈ పంట లేదని, రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కూడా ఆయిల్ పామ్ పంట విస్తరణ కోసం అనుమతులు తాను సాధించినట్లు మంత్రి అన్నారు. ప్రతి ఎకరానికి 51 వేల రూపాయలు సబ్సిడీ ప్రభుత్వం రైతులకు అందిస్తుందని అన్నారు. పంటల మార్పిడి చేసుకోలేకపోతే రైతులు ఇబ్బందులు పడతారని, ధాన్యం కొనుగోలును కేంద్ర ప్రభుత్వం క్రమంగా తగ్గిస్తున్నదని తెలిపారు. పంజాబ్ రాష్ట్రంలో వరి పంట వేయకపోతే డబ్బులు ఇస్తున్నారని అన్నారు. యూరియా అధిక వాడకం వల్ల పంజాబ్ లో క్యాన్సర్ ఎక్కువ అయిందని, ప్రస్తుతం మన దగ్గర కూడా యూరియా ఎక్కువగా వాడుతున్నామని దీనివల్ల నష్టాలు వస్తాయని అన్నారు. పంటల మార్పిడి విధానం రైతులు తప్పని సరిగా అనుసరించాలని లేని పక్షంలో చాలా నష్టాలు వస్తాయని మంత్రి అప్రమత్తం చేశారు. మల్టీ నేషనల్ కంపెనీ గోద్రెజ్ వ్యవసాయ ఉత్పత్తులపై దృష్టి సారించిందని, ఏపీలో గతంలోనే ఫ్యాక్టరీలు ఏర్పాటు చేశారని ప్రస్తుతం ఖమ్మంలో ఫ్యాక్టరీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ తో పాటు ఇక్కడ రీసెర్చ్ డెవలప్మెంట్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, రైతులకు ఎటువంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవచ్చని మంత్రి తెలిపారు. ఈ నెల 22న సిద్దిపేట జిల్లాలో సీఎం రేవంత్ చేతుల మీదుగా జరిగే నూతనంగా నిర్మించిన నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రైతులందరూ వెళ్లాలని, అక్కడ 3 రోజుల పాటు వ్యవసాయ ప్రదర్శన ఉంటుందని అన్నారు. సీడ్ గార్డెనింగ్ ఏర్పాటుకు కంపెనీలకు ప్రభుత్వం నుంచి సంపూర్ణంగా సహకారం అందిస్తామని అన్నారు. సీడ్ గార్డెనింగ్ కోసం రైతుల దగ్గర్నుంచి భూమి తీసుకునే సమయంలో వారు సంతోషంగా ఉండేలా పరిహారం అందించాలని మంత్రి ఆదేశించారు. సీడ్ గార్డెనింగ్ ఏర్పాటు చేయడం ద్వారా దేశ రైతాంగానికి ఉపయోగపడుతుందని, దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి కోరారు. అకాల వర్షాలు, కరువు కాటకాలకు తట్టుకొని నిలబడే పంట ఆయిల్ పామ్ అని అన్నారు. మిర్చి, మొక్క జొన్న, చివరికి వరిలో కూడా అంతర్ పంట కింద సాగు చేసి మొదటి 3 సంవత్సరాలు ఆదాయం సమకూర్చుకోవచ్చని తెలిపారు. ధాన్యం పంట సాగు వైపు కాకుండా వక్క, జాజి, ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటల వైపు రైతులు దృష్టికి సారించాలని అన్నారు. కష్టాలు లేకుండా తక్కువ ఖర్చుతో మంచి ఆదాయం వచ్చే పంట ప్రస్తుత పరిస్థితుల్లో ఆయిల్ పామ్ మాత్రమేనని అన్నారు. సీడ్ గార్డెనింగ్ కు సంబంధించి ఫ్యాక్టరీ సమీపంలో ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలం రైతులను ఒప్పించి నెలాఖరు నాటికి సేకరణ చేయాలని అన్నారు. ఫ్యాక్టరీ వద్ద రోడ్లు, సబ్ స్టేషన్ సకాలంలో అందేలా చూడాలని అన్నారు.

**వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ**

గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రావడం ద్వారా రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీనీ త్వరగా పూర్తి చేసుకొని ప్రారంభించుకునే విధంగా అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. ఆయిల్ పామ్ సాగు జిల్లాలో క్రమంగా పెరుగుతుందని, ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ద్వారా స్థానిక రైతాంగానికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, ప్రాజెక్ట్ డిజిఎం., సర్పంచ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు వాసవి క్లబ్ సన్మానం




**మణుగూరు,మార్చి15(మీడియా టుడే):**

మణుగూరు పట్టణంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సూపరింటెండెంట్ డాక్టర్ గౌరీ ప్రసాద్‌ను ఆదివారం మణుగూరు వాసవి క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ గౌరీ ప్రసాద్‌కు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. ఆసుపత్రి అభివృద్ధి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆయన విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.మణుగూరు ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు తాము సహకరిస్తామని వాసవి క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం స్థానిక సంస్థలు, సేవా సంస్థలు కలిసి పనిచేయడం అవసరమని వారు పేర్కొన్నారు.డాక్టర్ గౌరీ ప్రసాద్ వాసవి క్లబ్ సభ్యుల అభినందనలకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి సిబ్బందితో కలిసి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ శ్యామ్ పాల్గొన్నారు. అలాగే పుర ప్రముఖులు దోసపాటి నాగేశ్వరరావు, మరియు క్లబ్ ప్రతినిధులు గౌరీ శంకర్, సముద్రాల కిషోర్, క్లబ్ జిల్లా బాధ్యులు బండారు నరసింహారావు, చిత్తలూరు రమేష్ బాబు గారు, శేషు కుమార్ గారు, దింటకుర్తి బ్రహ్మయ్య గారు, చిత్తలూరి ఉమ గారు ఉన్నారు.

## శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్

**వేద పాఠశాల అభివృద్ధికి ఒక లక్ష 11 వేల రూపాయలు విరాళం**

**మీడియా టుడే షాద్ నగర్ మార్చి 15**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ కిషన్ నగర్ రోడ్డు లో గల శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జన్మదినశీ సందర్భంగా శివలింగానికి అభిషేకం నిర్వహించిన గౌరవ శాసనసభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అంతకుముందు ఆలయ అర్చకులు వేద పాఠశాల విద్యార్థులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ కు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు సంగయ్య స్వామి,విద్యార్థులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఆశీర్వదించారు అనంతరం జన్మదినశీ సందర్భంగా వేద పాఠశాల అభివృద్ధికి ఒక లక్ష 11 వేల రూపాయలు విరాళాన్ని అందజేశారు,ఈ సందర్భంగా కాశి వేద పాఠశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ సజ్జల కాశీనాథ్ భువనేశ్వర్,సజ్జల విశ్వేశ్వర్,కౌన్సిలర్లు మురళీమోహన్ అప్పి, పెంటయ్య,శివ కుమార్ చందు నాయక్ కేకే కృష్ణ సత్యనారాయణ రెడ్డి సురేష్ శ్రీకాంత్ రెడ్డి లింగారెడ్డిగూడెం అశోక్,జంగారి రవి, కిట్టు, పాల్గొన్నారు..

## ఏప్రిల్ నెలాఖరు నాటికి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు పూర్తి

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.**

**-లాభదాయక పంటల వైపు రైతులు దృష్టి సారించాలి.**

**-ఫ్యాక్టరీ సమీపంలో సీడ్ గార్డెనింగ్ ఏర్పాటుకు చర్యలు.**

**-కొణిజెర్ల మండలం అంజనాపురంలో ఏర్పాటు చేస్తున్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని పరిశీలించిన మంత్రి తుమ్మల**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**

ఏప్రిల్ నెలాఖరు నాటికి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం కొణిజెర్ల మండలంలో పర్యటించి అంజనాపురంలో ఏర్పాటు చేస్తున్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పరిశీలించారు.

**ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ**

స్వర్గీయ ఎన్టీఆర్ హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో ఆయిల్ పామ్ మొక్కలు తీసుకొచ్చి మొదటిసారిగా నాటడం జరిగిందని అన్నారు. అప్పటివరకు మనకు ఈ పంట లేదని, రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కూడా ఆయిల్ పామ్ పంట విస్తరణ కోసం అనుమతులు తాను సాధించినట్లు మంత్రి అన్నారు. ప్రతి ఎకరానికి 51 వేల రూపాయలు సబ్సిడీ ప్రభుత్వం రైతులకు అందిస్తుందని అన్నారు. పంటల మార్పిడి చేసుకోలేకపోతే రైతులు ఇబ్బందులు పడతారని, ధాన్యం కొనుగోలును కేంద్ర ప్రభుత్వం క్రమంగా తగ్గిస్తున్నదని తెలిపారు. పంజాబ్ రాష్ట్రంలో వరి పంట వేయకపోతే డబ్బులు ఇస్తున్నారని అన్నారు. యూరియా అధిక వాడకం వల్ల పంజాబ్ లో క్యాన్సర్ ఎక్కువ అయిందని, ప్రస్తుతం మన దగ్గర కూడా యూరియా ఎక్కువగా వాడుతున్నామని దీనివల్ల నష్టాలు వస్తాయని అన్నారు. పంటల మార్పిడి విధానం రైతులు తప్పని సరిగా అనుసరించాలని లేని పక్షంలో చాలా నష్టాలు వస్తాయని మంత్రి అప్రమత్తం చేశారు. మల్టీ నేషనల్ కంపెనీ గోద్రెజ్ వ్యవసాయ ఉత్పత్తులపై దృష్టి సారించిందని, ఏపీలో గతంలోనే ఫ్యాక్టరీలు ఏర్పాటు చేశారని ప్రస్తుతం ఖమ్మంలో ఫ్యాక్టరీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ తో పాటు ఇక్కడ రీసెర్చ్ డెవలప్మెంట్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, రైతులకు ఎటువంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవచ్చని మంత్రి తెలిపారు. ఈ నెల 22న సిద్దిపేట జిల్లాలో సీఎం రేవంత్ చేతుల మీదుగా జరిగే నూతనంగా నిర్మించిన నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రైతులందరూ వెళ్లాలని, అక్కడ 3 రోజుల పాటు వ్యవసాయ ప్రదర్శన ఉంటుందని అన్నారు. సీడ్ గార్డెనింగ్ ఏర్పాటుకు కంపెనీలకు ప్రభుత్వం నుంచి సంపూర్ణంగా సహకారం అందిస్తామని అన్నారు. సీడ్ గార్డెనింగ్ కోసం రైతుల దగ్గర్నుంచి భూమి తీసుకునే సమయంలో వారు సంతోషంగా ఉండేలా పరిహారం అందించాలని మంత్రి ఆదేశించారు. సీడ్ గార్డెనింగ్ ఏర్పాటు చేయడం ద్వారా దేశ రైతాంగానికి ఉపయోగపడుతుందని, దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి కోరారు. అకాల వర్షాలు, కరువు కాటకాలకు తట్టుకొని నిలబడే పంట ఆయిల్ పామ్ అని అన్నారు. మిర్చి, మొక్క జొన్న, చివరికి వరిలో కూడా అంతర్ పంట కింద సాగు చేసి మొదటి 3 సంవత్సరాలు ఆదాయం సమకూర్చుకోవచ్చని తెలిపారు. ధాన్యం పంట సాగు వైపు కాకుండా వక్క, జాజి, ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటల వైపు రైతులు దృష్టికి సారించాలని అన్నారు. కష్టాలు లేకుండా తక్కువ ఖర్చుతో మంచి ఆదాయం వచ్చే పంట ప్రస్తుత పరిస్థితుల్లో ఆయిల్ పామ్ మాత్రమేనని అన్నారు. సీడ్ గార్డెనింగ్ కు సంబంధించి ఫ్యాక్టరీ సమీపంలో ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలం రైతులను ఒప్పించి నెలాఖరు నాటికి సేకరణ చేయాలని అన్నారు. ఫ్యాక్టరీ వద్ద రోడ్లు, సబ్ స్టేషన్ సకాలంలో అందేలా చూడాలని అన్నారు.

**వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ**

గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రావడం ద్వారా రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీనీ త్వరగా పూర్తి చేసుకొని ప్రారంభించుకునే విధంగా అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. ఆయిల్ పామ్ సాగు జిల్లాలో క్రమంగా పెరుగుతుందని, ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ద్వారా స్థానిక రైతాంగానికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, ప్రాజెక్ట్ డిజిఎం., సర్పంచ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
సోమవారం, మార్చి 16, 2026

## గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం చేసిన సర్పంచ్ అంకం సుమలత రాజు యాదవ్




**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిది మర్చి 15.**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో గ్రామంలోని గ్రామపంచాయతీ చుట్టుపక్క ప్రాంతాలను నిరంతరం సేవ చేయడంతో గ్రామపంచాయతీ సిబ్బందికి సర్పంచ్ అంకం సుమలత రాజు యాదవులకు శాలువాలతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ఎంతో పనులు చేయడం గ్రామ పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ అంకం సుమలత రాజు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దిద్యాల శేఖర్ మూడో వార్డు సభ్యులు మహిళా విద్యాచరన్ నాలుగో వార్డ్ సభ్యులు దిద్యాల నరేష్ శృతి చెన్నకేశవ బొగ్గ రమేష్ రాజు కేతవత్ లీలాబాయి శీను తదితరులు పాల్గొన్నారు

## 5లక్షల రూపాయలతో సిసి రోడ్డు అభివృద్ధి నిర్మాణ పనులు



మర్రికుంట సీసీ రోడ్డు నిర్మాణంలో భాగంగా గరిడే పల్లి మండల పార్టీ అధ్యక్షులు నాయకులు, త్రిపురం అంజన్ రెడ్డి , మరికుంట సర్పంచ్ కర్ణం భద్రయ్య ,గడ్డిపల్లి మాజీ సర్పంచ్ సుశీదరి నాగేశ్వరరావు, గడ్డిపల్లి ఎంపీటీసీ మేకల స్రవంతి శోభన్ బాబు, గడ్డిపల్లి ఉప సర్పంచ్ షేక్ గులాం, గడ్డిపల్లి, మర్రికుంత,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కొత్తూరు నూతన తాసిల్దార్ గా ముంతాజ్ బేగం



**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి మర్చి 15...**

రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల నూతన తాసిల్దార్ గా ఎస్కే ముంతాజ్ బేగం నియమితులైనారు. ఆమె చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో డిఏఓగా విధులు నిర్వహిస్తూ కొత్తూరుకు బదిలీపై వచ్చారు. కాగా ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న తాసిల్దార్ రవీందర్ రెడ్డి డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతిపై వెళ్లారు. ఈ మేరకు నూతన తాసిల్దార్ గా సోమవారం పదవి బాధ్యతలు చేపట్టనున్నారు.

## పోలీస్ బెటాలియన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ మార్చి 15:**

కొండాపూర్ పోలీస్ బెటాలియన్ పరిధిలోగల సిసి రోడ్ల పనులు, పలు అభివృద్ధి పనులు చేయించినందుకు 8 వ బెటాలియన్ పోలీస్ కమాండెంట్ రామకృష్ణ , ఏసీ రాంబాబు , సత్యనారాయణ , ఎస్సై మహేందర్ రెడ్డి శేరిలింగంపల్లి శాసనసభ్యులు పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ ని వారి నివాసంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా మాట్లాడుతూ పోలీస్ బెటాలియన్ అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ చొరవతో కృషి చేస్తామని తెలిపారు.

## క్రీడా ప్రాంగణానికి రూ.50 వేలు వితరణ




**మీడియా టుడే మధిర:**

ఎర్రుపాలెం మండలం వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం మరమ్మత్తుల నిమిత్తం స్థానిక సర్పంచి బొగ్గుల గోవర్ధన్ రెడ్డి వితరణగా 50వేల రూపాయలు సాయం చేసి ఆదివారం పనులు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలు పట్ల ఆసక్తిని కలిగి ఉండి సరైన వసతులు లేని మైదానాన్ని చూసి చలించి ఈ నిర్ణయం తీసుకున్నానని మా సొంత పాఠశాలకు సేవ చేయటం చాలా సంతోషకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో మామునూరు మాజీ సర్పంచ్ మారాభత్తుల మోహన్ రావు, కర్నాటి సుధాకర్ రెడ్డి, గ్రామ పెద్దలు వేముల వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకుడు మేకల రమేష్ తదితరులు పాల్గొన్నారు

# శిక్షణ ను సద్వినియోగం చేసుకొని జనగణన పకడ్బందీగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

శిక్షణ ను సద్వినియోగం చేసుకొని, జనగణన-2027 ను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ప్రధాన గణన అధికారి అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులకు చేపట్టిన 3 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

జనగణన సమాచారం వివిధ పథకాల రూపకల్పన, నియోజకవర్గాల పునర్విభజన, ఓటరు నమోదు ప్రక్రియ లో ఎంతో కీలకమని అన్నారు. జనగణన ఎన్యుమరేషన్ బ్లాక్ ఎంపిక ప్రక్రియ చేయాలన్నారు. జనగణన లో తొలిసారిగా డిజిటల్ ఆధారంగా గణన ప్రక్రియ, పౌరులు వెబ్ ఆధారంగా తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకొనే అవకాశాన్ని కల్పించాలని కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో ఇండ్ల జాబితా ప్రక్రియ ను 11 మే, 2026 నుండి 9 జూన్, 2026 వరకు, రెండవ దశలో జనగణన ఫిబ్రవరి, 2027 నెలలో జరుగునని కలెక్టర్ అన్నారు. శిక్షణ లో ఛార్జ్ అధికారులైన తహశీల్దార్లు, అదనపు ఛార్జ్ అధికారులైన మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మునిసిపల్ పరిధిలోని మునిసిపల్ కమిషనర్లు, మేనేజర్లు హాజరుకాగా, డైరెక్టరేట్ జనగణన విభాగం సంయుక్త సంచాలకులు శ్రీకాంత్, మాస్టర్ ట్రైనర్ రవికుమార్ శిక్షణ ను ఇవ్వనున్నారు. శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా గణనాధికారి ఏ. శ్రీనివాస్ ఏ. శ్రీనివాస్ సమన్వయం చేస్తూ, జనగణన యొక్క ప్రాముఖ్యత, ఇందులో వివిధ అధికారుల పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక



**(సూర్యాపేట జిల్లా)// హుజూర్ నగర్ మీడియా టుడే మార్చి 15 :**

ఈనెల 20-3- 2026 నుండి25-3-2026 వరకు జాతీయ సివిల్ సర్వీసెస్ వాలీబాల్ క్రీడలు నిర్వహించ నుండగా ఈ క్రీడలకు మఠంపల్లి మండలానికి చెందిన మన్నెం వెంకట్ రెడ్డి సరోజనమ్మల పెద్ద కుమారుడైన సీతారాం రెడ్డి ఎంపికయ్యారు. ఈయన 2025లో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్రీడలలో భాగంగా ఎల్బీ స్టేడియం హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్రస్థాయి వాలీబాల్ సెలక్షన్స్ లో మన రాష్ట్రం నుండి ఎంపికయ్యారు. చదువుపై ఆయనకు ఆసక్తి ఎక్కువ. చిన్నతనం నుండి చదువులో ముందుండేవాడు. క్లాసులో ఎప్పుడూ మొదటి ర్యాంకు సాధిస్తూ ఉండేవాడు. అతనికి ఆటలపై కూడా ఉన్న ఆసక్తి ముఖ్యంగా వాలీబాల్ పై వున్న శ్రద్ధ అతన్ని జాతీయస్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపిక అయ్యేలా చేసింది. ఆయన 2003 డీఎస్సీ ద్వారా పి ఈ టీ గా వృత్తిలోకి ప్రవేశం చేసి ఓపెన్ కేటగిరీలో జిల్లాలో నాలుగవ ర్యాంకు సాధించారు. వివిధ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ఎంతోమంది విద్యార్థులను జాతీయస్థాయిలో, రాష్ట్రస్థాయిలో ఆడేటట్టు మంచి శిక్షణను అందించారు. 2022లో జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడుగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించడం జరిగింది. ప్రస్తుతం పాలెం అన్నారం గ్రామంలో( చిలుకూరు మండలం) పనిచేస్తున్నారు. గతంలో త్రిపురారం, బిల్యానాయక్ తండ,మఠంపల్లి లో పనిచేశారు. ప్రస్తుతం తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులుగా, వాలీబాల్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా పనిచేస్తున్నారు. సీతారాంరెడ్డి జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనందుకు అతని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, మఠంపల్లి గ్రామ ప్రజలు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, వాలీబాల్ క్రీడాకారులు, జడ్పీహెచ్ఎస్ అన్నారం ప్రధానోపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు, పాలె అన్నారం గ్రామ సర్పంచ్ మండవ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్,వార్డు సభ్యులు, మరియు వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ గంగూరి ప్రకాష్,మరియు ఇతర సభ్యులు,జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మల్లాపూర్ పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ చిట్టెడు నర్సింహ రెడ్డి సన్మానం

### గ్రామ పంచాయతీ సిబ్బందే గ్రామ భాగ్యవిధాతలు అలుపెరుగని సేవలకు ఘనమైన గౌరవం:చిట్టెడు నర్సింహ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిది మర్చి15**

మల్లాపూర్ గ్రామ పంచాయతీలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' అమలులో భాగంగా గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న పంచాయతీ సిబ్బందిని సర్పంచ్ చిట్టెడు నర్సింహ రెడ్డి ఈరోజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలోనూ, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలోనూ సిబ్బంది కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. వారి సేవలను గుర్తించి ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఈ సన్మాన కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. గ్రామంలోని పారిశుధ్య కార్మికులు, కార్యాలయ సిబ్బంది మరియు ఇతర క్షేత్రస్థాయి సిబ్బందికి శాలువాలు కప్పి, వారి పనితీరును సర్పంచ్ అభినందించారు. పాలకవర్గం, సిబ్బంది మరియు ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తేనే మల్లాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దగలమని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ




కార్యదర్శి రాణి మరియు రాజేష్, జయంధర్ రెడ్డి, భరత్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు పాల్గొని సిబ్బందిని అభినందించారు. తమ కష్టాన్ని గుర్తించి గౌరవించినందుకు పంచాయతీ సిబ్బంది సర్పంచ్ చిట్టెడు నర్సింహ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా

- ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి - ఎదిరలో నిరుపేద క్రిష్ణయ్య ముదిరాజ్ కు దక్కని ఇందిరమ్మ ఇల్లు
- కాంగ్రెస్ కండువ వేసుకుంటేనే అర్హతకు కొలమాణమా - కాంగ్రెస్ కండువా వేసుకుంటేనే ఇందిరమ్మ ఇల్లంటున చౌదర్ గూడ మండల అధికారులు స్థానిక నాయకులు
- ఎదిర గ్రామంలో క్రిష్ణయ్య ముదిరాజ్ కంటే ఆర్థికంగా మెరుగైన వారికీ ఇల్లు ఇచ్చి ఇతని ఇవ్వకపోవడం రాజకీయ కక్షే
- క్రిష్ణయ్య ముదిరాజ్ నివసిస్తున్న పూరి గుడిసెను సందర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



నిరుపేదలందరికీ ఇళ్లు ఇస్తానని అబద్ధపు హామీతో అధికారులకు వచ్చిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లపేరుతో ఇల్లును పంపిన మొదలుపెట్టి అర్హులైన పేదవాళ్ళకి ఇవ్వకుండా తమకు పార్టీ నాయకులకు మాత్రమే ఇల్లను కేటాయించడం సమంజసం కాదని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. షాద్నగర్ నియోజకవర్గం లోని జిల్లెడు చౌదరి కూడా మండలంలోని ఎగిరే గ్రామంలో నిరుపేద కృష్ణయ్య ముదిరాజ్ నివసిస్తున్న పూరిగుడిసెను స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లుకు అర్హులైన క్రిష్ణయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అత్యంత అర్హత కలిగిన అర్హునికి ఇవ్వకుండా రాజకీయ కక్ష సాధింపు చర్యకు స్థానిక నాయకులు మండల అధికారులు చేస్తున్నారని కాంగ్రెస్ కండువా కప్పుకుంటేనే ఇల్లు సాంక్షన్ చేస్తాననడం దుర్మార్గమని ప్రభుత్వం ఏదైనా ముందుగా అర్హులైన పేదలను గుర్తించి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని అలా కాకుండా సాక్షాత్తు మండల అధికారి ఎంపీడీవోనే కాంగ్రెస్ కండువా కప్పుకుంటేనే ఇల్లు సాంక్షన్ చేస్తాననడం సిగ్గుచేటు అని అధికారులను ఉద్దేశించి మాట్లాడారు రాబోయే లిస్టులో అన్ని అర్హతలు ఉన్న క్రిష్ణయ్యకు ఇల్లు మంజూరు చేయకపోతే పెద్ద ఎత్తున మండలం పరిషత్ ఆఫీసు వద్ద స్థానిక అర్హులతో ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం కొందుర్గు మాజీ జాడ్పి టిసి తనయుడు రామక్రిష్ణ,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహాదేవ్ పూర్ రవీందర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,ఎదిర విజయలక్ష్మి దామోదర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి ప్రమోద్ పంతులు,ముష్టిపల్లి సర్పంచ్ జంగయ్య,ఉమెంతల్ మాజీ సర్పంచ్ నర్సిమ, అయోధ్య పూర్ మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్ గ్రామస్తులు,శ్రీనివాస్ రెడ్డి,వెంకటేష్ బీర్ఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హ్యాపీ బర్త్‌డే ఎమ్మెల్యే సాబ్

**- ప్రజల ప్రియతమ నాయకుడు వీర్లపల్లి శంకర్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు**

**కొత్తూరు మున్సిపల్ కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్**



షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ప్రజల ప్రియతమ నాయకుడు, అభివృద్ధి పరుడు అయిన

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారి జన్మదిన వేడుకలు నియోజకవర్గమంతటా ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆయన నివాసంలో పండుగ వాతావరణం నెలకొంది. అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తూరు మున్సిపల్ కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ ఎమ్మెల్యే గారి నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తూ షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు సేవలు అందిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారి నాయకత్వం ప్రజలకు ఎంతో నమ్మకాన్ని కలిగిస్తోందని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, తనపై చూపుతున్న ప్రేమాభిమానాలకు నియోజకవర్గ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జండాగూడెం సుదర్శన్ గౌడ్, పత్రిక విలేఖరి మైపాల్, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

**జన్మదిన శుభాకాంక్షలు ఎమ్మెల్యే సారు ప్రజల ప్రియతమైన నాయకుడు**

## వీర్లపల్లి శంకర్ కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

గూడూరు గ్రామ సర్పంచ్ ఉప్పల దయానద్ గుప్తా గారి ఆధ్వర్యంలో షాద్ నగర్ నియోజకవర్గ ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానం సంపాదిం చుకున్న ప్రజలకు ప్రియతమైన నాయకుడు అభివృద్ధి పరుడు అయిన ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ గారికి ఘనంగా జన్మదిన వేడుకలు నియోజకవర్గం అంతట నిర్వహిం చబడ్డాయి ఈ సందర్భంగా ఆయన నివాసంలో పండగ వాతావరణం నెలకొంది అభిమానులు కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు ఈ సందర్భంగా కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా గూడూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుల్ సిద్దు గౌడ్ గూడూరు మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్ కాసారం రాజు మొగులపల్లి రాజిరెడ్డి ఎస్ డి మల్లేష్ ఎం సంపత్ మైలారం విశాల్ గూడూరు కార్యకర్తలు




భారీగా తరలి వెళ్లి ఎమ్మెల్యే శంకర్ అన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు

## హుజురాబాద్ మండల పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశాలు

**-సింగపూర్ లో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశానికి హాజరైన ప్రణవ్**







**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :**
**మీడియా టుడే , మార్చి 15 :**
ఏళ్ల తరబడి గా కలలు కన్న సొంతింటి కల నెరవేరుతున్న శుభ సందర్భంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు హుజు రాబాద్ కాంగ్రెస్ పార్టీ నియో జకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ శు భాకాంక్షలు తెలిపారు . ఆదివారం నాడు హుజూ రాబాద్ మండల పరిధిలోని తన సొంత గ్రామమైన సింగాపూర్ లో శనిగరపు రజిత-శంకర్ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడి నూతన గృహ ప్రవేశానికి ముఖ్య అతిథిగా ప్రణవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయి గృహప్రవేశాలకు వెళ్లారని,అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా చూస్తామని,గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇళ్లు కేటాయించామన్నారు . మరల రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఇల్లు ఇస్తున్నామని దీని ద్వారా లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని అన్నారు.రాబోయే రోజుల్లో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లు ప్రభుత్వం కేటాయిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగపూర్ గ్రామ సర్పంచ్ సంపత్,వార్డు సభ్యులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో చెరువుల పునరుజ్జీవ పనులు

**జిల్లా కలెక్టర్ కుమార దీపక్**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్**
**మీడియా టుడే మార్చి 15, 2026:**
జిల్లాలో చెరువులకు పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా చెరువుల పునరుజ్జీవ పనులు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాముని చెరువు, నస్పూర్ మండల కేంద్రంలోని చెరువుల పునరుజ్జీవ పనులకు మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమృత్ 2.0 పథకం క్రింద మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాముని చెరువు, నస్పూర్ మండల కేంద్రంలోని చెరువు పునరుజ్జీవ పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. చెరువులలో నీళు నిండేలా చెరువులకు పూర్వ వైభవం కల్పించేలా ప్రభుత్వం పునరుజ్జీవ చర్యలు చేపడుతుందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో భాగంగా అనేక చర్యలు చేపట్టడం జరుగుతుందని, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా



చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్యం, త్రాగునీరు, కనీస మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్లను పరిష్కరించే విధంగా ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలను భాగస్వాములను చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ పట్టణంలో గ్యాస్ కొరతతో హోటళ్లు, టిఫిన్ సెంటర్లు బంద్

**కోదాడ, మార్చి 15 (మీడియా టుడే)-:**
కోదాడ పట్టణంలో కమర్షియల్ గ్యాస్ కొరత తీవ్రంగా మారడంతో పట్టణంలో సగానికి పైగా హోటళ్లు, టిఫిన్ సెంటర్లు ఈరోజు మూతపడ్డాయి. దీంతో అక్కడ పనిచేసే కార్మికులు ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం జనంతో రద్దీగా ఉండే టిఫిన్ సెంటర్లు ఖాళీగా కనిపిస్తున్నాయి. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా పెంచి సమస్యను పరిష్కరించాలని హోటల్ యజమానులు కోరుతున్నారు.



## ఘనంగా మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు

**వినాయకుడి గుడిలో ప్రత్యేక పూజలు**



**మీడియా టుడే మధిర:**
ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు టిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్సభపక్షా నేత నామా నాగేశ్వరావు జన్మదిన వేడుకలను మధిర టిఆర్ఎస్ పార్టీ కార్యాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చైర్మన్ లింగాల కమలరాజు కేక్ కట్ చేసి స్వీట్లు పంచి నామాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పార్టీ పట్టణ రూరల్ కమిటీ నాయకులు వినాయకుడి గుడిలో ఆయన పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మధిర పట్టణ పార్టీ అధ్యక్షులు పల్లబోతు వెంకటేశ్వరావు, మండల పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, మాజీ సహకార సంఘం అధ్యక్షుడు బిక్కి కృష్ణ ప్రసాద్, మున్సిపాలిటీ19 వార్డు టిఆర్ఎస్ కౌన్సిలర్ యన్నం శెట్టి వెంకట అప్పారావు, మండల పార్టీ కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, శివాలయం మాజీ అధ్యక్షుడు వంకాయలపాటి నాగేశ్వరావు, రాఘవరావు, దేరావత్ మాధవి, బొగ్గుల వీరారెడ్డి, నాగబాబు, రాంబాబు, అబ్దుల్ ఖురేషి, పెదపూడి సుధాకర్,( చంటి) కోటిరెడ్డి,కుర్ర రజిత్ కుమార్,నాగేశ్వరావు, దోర్నాల శ్రీనివాసరావు, దోర్నాల కొండలరావు, చెరుకు అప్పారావు, మల్లికార్జునరావు బి ఆర్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు

**ప్రజా సేవలో ముందుండే నాయకుడు నామ**

**నామా పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్సీ తాత మధుకు కేక్ తినిపించిన నగర బిఆర్ఎస్ అధ్యక్షుడు పగడాల నాగరాజు**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను ఆదివారం నాడు ఖమ్మం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తాత మధుసూదన్ కేక్ కట్ చేసి నామకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తాత మధు మాట్లాడుతూ నామ నాగేశ్వరరావుకు జిల్లా పార్టీ తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గత మూడు దశాబ్దాలుగా ప్రజా సేవలో నామ చేసిన కృషిని కొనియాడారు. ప్రజా జీవితంలో మరింత సేవ చేస్తూ, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం, కేటీఆర్ నాయకత్వంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నామ జన్మదిన వేడుకలు శనివారం అర్ధరాత్రి నుంచే ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాత్రి 12 గంటలు దాటగానే కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తూ నామకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలు ప్రాంతాల్లో యువకులు భారీ కేక్‌లను కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరిపారు. అలాగే ఆదివారం ఉదయం నుంచే పలు దేవాలయాల్లో నామ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. అనంతరం నామ క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ, పగడాల నరేందర్, మాజీ సర్పంచ్ మెంటెం రామారావు ఆధ్వర్యంలో ఖమ్మం జీవన్ సంధ్య వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని ఖమ్మం, సత్తుపల్లి, పాలేరు, వైరా, మధిర, కొత్తగూడెం, అశ్వారావుపేట తదితర నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణాలు, మండలాలు, గ్రామాల్లో కేక్ కటింగ్ కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు చేపట్టారు. అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాల్లో పండ్లు, ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. అనాధ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. పేదలకు భోజనం అందించేందుకు పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వైరా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నామ పుట్టిన రోజు సందర్భంగా ఇఫ్తార్ విందు కూడా ఏర్పాటు చేశారు. నామ నాగేశ్వరరావు రాజకీయాల్లోకి రాకముందు నుంచే ప్రజా సేవలో ముందుండే వ్యక్తి అని అభిమానులు తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా పలువురు నాయకులు స్మరించుకున్నారు. రాజకీయంగా మాత్రమే కాకుండా సామాజిక సేవలో కూడా నామ ముందుండి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన నాయకుడిగా నామ నాగేశ్వరరావు పేరు నిలిచిపోయిందని అభిమానులు అన్నారు. నామ నాగేశ్వరరావు ఆయురారోగ్యాలతో మరింత కాలం ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ అభిమానులు, శ్రేయోభిలాషులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ఖమ్మం నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, భాషాబోయిన వీరన్న, కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, తోట రామారావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, భాషాబోయిన వీరన్న, కనగాల వెంకట్రావు, నాయకులు బోజెడ్ల రాంమోహన్, పెనుగొండ ఏడుకొండలు, తన్నీరు రవి, ముత్యాల వెంకటఅప్పారావు, కోటి అనంతరాములు, బంకా మల్లయ్య, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, మందడపు వెంకటేశ్వరరావు, కోడె బాబు, కనగాల వెంకటేశ్వర్లు, నామ వెంకన్న, కొత్తపల్లి నాగార్జున, కోటేష్, బలుసు మురళి కృష్ణ, మహమ్మద్ రఫీ, మహిళా నాయకురాలు చిత్తారు ఇందుమతి, ఎమ్మెల్సీ తాత మధు పీఏ సుమంత్, మాజీ ఎంపీ నామ వ్యక్తిగత కార్యదర్శి గోపాళం నాగరాజు, యువ నాయకులు పాల్వంచ రాజేష్, తాళ్లూరి హరీష్ బాబు, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, పగడాల రవి, షారుఖ్, మునిగంటి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వ సహకారం



**కోదాడ, మార్చి 15 (మీడియా టుడే)–:**
ప్రకృతి వ్యవసాయానికి తన సహకారంతో పాటు ప్రభుత్వ సహకారం కూడా ఉంటుందని కోదాడ శాసనసభ్యురాలు నలమాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ లోని రైస్ మిలర్స్ అసోసియేషన్ భవనం లో జి హెచ్ ఆర్ హోండా షో రూమ్ సౌజన్యంతో సిరి ఫౌండేషన్ ప్రకృతి వ్యవసాయం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ముఖ్య అతిధిగా హాజరైన ఆమె మాట్లాడారు. రోజు రోజుకు వాతావరణం లో మార్పులు వస్తున్నాయని దానికి అనుగుణంగా, నేలలకు అనుగుణంగా పంటల సాగు చేపట్టాలన్నారు. ప్రస్తుత రోజులలో రసాయన సాగుతో నేల సారం దెబ్బతింటున్నదన్నారు. భవిష్యత్ తరాల కోసం ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయం కోసం ఒక ప్రత్యేక విధానం తేవడానికి కృషి చెస్తానని హామీనిచ్చారు.కోదాడ పట్టణంలో మిద్దె తోటల సాగు అభివృద్ధికి తనవంతు కృషి చేస్థానన్నారు. నకిరేకల్ ఏ డి ఏ ఎం డి జానిమియా, ఖమ్మం జిల్లా ప్రకృతి రైతు కుడుముల వెంకట రామి రెడ్డి ప్రకృతి వ్యవసాయంలో మెలకువలు, ఖమ్మం కు చెందిన కొణిదెనా శ్రీనివాస్ మిద్దె తోటల సాగులో మెలకువలు వివరించారు. అనంతరం కోదాడ, హుజుర్నగర్ డివిజన్ ల లోని ప్రకృతి వ్యవసాయం చేస్తున్న, మిద్దె తోటలు సాగు చేస్తున్న, రైతులకు సేవ చేస్తున్న వారికి ఉగాది పురస్కారాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ 12 వ వార్డు కౌన్సిలర్ గుండపునేని పద్మావతి నాగేశ్వరావు, సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మొలుగూరి గోపయ్య, సమీకృత సాగు రైతు వాసికర్ల శేషు కుమార్, చంద్రా వెంకటేశ్వరరావు, శ్రీనాథ్ రెడ్డి, ఓరుగంటి రోజా, కొండల్ రావు, గుండెపంగు రమేష్, రైతులు, మిద్దె తోటల సాగుదారులు పాల్గొన్నారు.

# చైతన్యానికి మారుపేరుగా కోదాడ పబ్లిక్ క్లబ్ నిలవాలి

**విజ్ఞానం ,వినోదం , ఆనందం లక్ష్యాలను క్లబ్ నెరవేర్చాలి**

**కోదాడ పబ్లిక్ క్లబ్ జనరల్ బాడీ సమావేశం లో ఏక గ్రీవ తీర్మానాలు**



**కోదాడ, మార్చి 15 (మీడియా టుడే)–:**
నూతన పాలక వర్గం ఎన్నిక కు నామినేషన్ లు..చైతన్యానికి మారుపేరుగా కోదాడ పబ్లిక్ క్లబ్ నిలవాలని పబ్లిక్ క్లబ్ అధ్యక్షుడు పట్టాభి రెడ్డి అన్నారు. ఆది వారం కోదాడ పబ్లిక్ క్లబ్ లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. విజ్ఞానం వినోదం ఆనందం లక్ష్యాలతో ఏర్పడ్డ క్లబ్ ఆ లక్ష్యాలను ముందుకు సాగే విధంగా సభ్యులు సహకరించాలన్నారు. క్లబ్ సామాజిక సేవలను ముందుకు తీసుకెళ్ళాలన్నారు.ఈ సందర్భంగా గత రెండేళ్ల కాలంలో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జమాఖర్చుల వివరాలను కార్యదర్శి నివేదికలో కార్యదర్శి రాంబాబు సభ్యుల ముందు చదివి వినిపించారు. కార్యదర్శి నివేదికను సభ్యులు ఏకగ్రీవంగా చప్పట్లతో ఆమోదించారు. నూతన పాలకవర్గానికి ఎన్నికల అధికారిగా ఎస్ ఆర్ కె మూర్తి వ్యవహరిస్తూ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేశారు. కాగా అధ్యక్ష కార్యదర్శులతో పాటు పలు పదవులకు పలువురు నామినేషన్లు వేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగుతుందని క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో సీనియర్ క్లబ్ సభ్యులు ముత్తవరపు పాండురంగారావు, రావెళ్ల సీతారామయ్య, చిన్నపరెడ్డి, ఆవుల రామారావు, భారత రెడ్డి, సత్తిబాబు, రామిరెడ్డి, వేనేపల్లి సత్యనారాయణ, వేణుగోపాలరావు, కారు మంచి సత్యనారాయణ, వేనేపల్లి వెంకటేశ్వరరావు, చింతలపాటి శ్రీనివాసరావు, ఎయిర్ ఫోర్స్ వెంకట్ రెడ్డి, కొత్త బ్రహ్మయ్య, కత్రం సీతారాం రెడ్డి,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఎర్రమ్మ తల్లి జాతర నిర్వహణ



**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా మార్చ్ 15)**
మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కేంద్రంలో చంద్రుగూడెం లో గీతా పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో గౌడ సమాజ కులదైవమైన ఎర్రమ్మ తల్లి పండుగను ఆదివారం ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని భక్తులు, గౌడ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన ఈ వేడుకలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు సమ్మట సాంబయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే కుల పెద్దలు పంజాల రామస్వామి, బొల్లికొండ వెంకన్న తదితరులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు పానుగంటి వీరస్వామి, కొయ్యడా సారంగపాణి, బొల్లికొండ శ్రీనివాస్, నన్నుమాస సుధాకర్, నన్నుమాస సతీష్, ఏరుకొండ శ్రీనివాస్, చేబోతుల సుధాస్, బుర్ర శ్రీనివాస్, కన్నా శ్రీనివాస్, వడ్లకొండ మల్లయ్య, కన్న చంద్రమౌళి, రాజేష్, సురేందర్, మండవ సురేష్, పంజాల ఉపేందర్, తండా శ్రీహరి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పండుగ సందర్భంగా గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది. భక్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి గ్రామ ప్రజల శ్రేయస్సు, సుభిక్షం కోసం ప్రార్థనలు చేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన గౌడ సోదరులందరికీ గీతా పారిశ్రామిక సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా జరిగిన ఖమ్మం జిల్లా సర్వసభ్య సమావేశం

**ముఖ్య అతిథులుగా నూతి సత్యనారాయణ గౌడ్,నాగబండ్ల దీపక్ చౌదరి**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : ఖమ్మంలో సర్వసభ్య సభ్య సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగబండ్ల దీపక్ చౌదరి పాల్గొన్నారు. రెండుప్రజా ఆరోగ్య వైద్య ఉద్యోగులు యూనియన్ 3194 కాంగ్రెస్ అనుబంధ యూనియన్ రాష్ట్ర పిలుపుమేరకు ఖమ్మం జిల్లా నందు సర్వసభ్య సమావేశం జరిగింది. ఐ ఎన్ టి యు సి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు పాల్గొన్నారు.ప్రజా ఆరోగ్య వైద్య ఉద్యోగులు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యాంసుందర్, జనరల్ సెక్రెటరీ వెంకటేష్ రెడ్డి, నల్గొండ జిల్లా ప్రెసిడెంట్ బిక్షం, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు మనోజ్ రెడ్డ, కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, గౌరవ సలహాదారులుగా అధ్యక్షత వహించిన సభా అధ్యక్షులు అయినా కేవీ రామారావు,కొండ మురళి , అప్పారావు, ఎండి మోహినిద్దీన్, అనురాధ, ఇట్టి సమావేశాన్ని అధ్యక్షత న నూతన కమిటి ఏకగ్రీవంగా ఎన్నిక చేయడమైనది.వనం రంగధాం ఖమ్మం జిల్లా ఐ ఎన్ టి యు సి ప్రజా ఆరోగ్య వైద్య ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా ఎన్నిక కావడం జరిగినది.

# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేస్తున్న మండల నాయకులు



**నడిగూడెం,మార్చి 15 (మీడియా టుడే)–:**
పెదింటి ఆడపడుచులను ఆదుకోటమే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని నడిగూడెం మండల పార్టీ అధ్యక్షుడుభూత్కూరి వెంకటరెడ్డి, నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ లు అన్నారు.ఆదివారం కోదాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు మండలానికి చెందిన కళ్యాణ్ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను 30 మంది లబ్ధిదారులకు అందించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్, బృందావనపురం,చాకిరాల, వల్లాపురం ఎక్లాస్క ఖాన్ పేట, ఎక్లాస్ ఖాన్ పేట తండా సర్పంచులు కంభంపాటి సరిత, చిర్ర రమ్య నాగేందర్, కేశగాని సరిత లక్ష్మణ్, నరసింహారావు,ధారావత్ వరలక్ష్మి వెంకటనారాయణ,నాయకులుపల్లా వెంకటరెడ్డి,పాతకోట్ల నాగేశ్వర రావ ,కాసాని శివలింగం,బాణాల నాగరాజు,భారీ వెంకన్న,సైదా నాయక్,వీరబాబు అధికారులు,ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## శివాజీ భవన్ కు భూమిపూజ చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్.**
**మీడియా టుడే : మార్చి 15**
వేములవాడ పట్టణ అభివృద్ధిలో కులమతాలకు అతీతంగా సేవలు అందిస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.వేములవాడ మున్సిపల్ అయ్యోరు పల్లి సమీపంలో ఆదివారం శివాజీ భవన్ నిర్మాణానికి భూమి పూజ చేసారు ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పథంతో రాజన్న భక్తులకు నిత్యాన్నదానం ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో ఆరే క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో శివాజీ భవన్ ను ఏర్పాటు చేసుకోవడం సంతోషకరం అని అన్నారు. భవనానికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. సుమారు 54 కులాలను గుర్తించి ప్రతి కుల సంఘ భవనానికి 5 లక్షల వరకు వెచ్చించి కులాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామని అన్నారు. కులమతాలకు అతీతంగా పట్టణం లో అభివృద్ధి జరగాలన్నదే మా ప్రభుత్వం,నా లక్ష్యమని తెలిపారు ఆరే క్షత్రియ కులస్తులు కమిటీ ఏర్పాటు చేసి వీలైనంత త్వరగా శివాజీ భవన్ ను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు

## గ్రామపంచాయతీ సిబ్బందికి రక్తపరీక్షలు



**( మీడియా టుడే గరిడేపల్లి )**
ఈరోజు కాచ వారి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా గ్రామపంచాయతీ సిబ్బందికి రక్త పరీక్షలు మరియు బిపి షుగర్లు చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచి కాచవారు నరసింహారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడు ఏ పనైనా చేయగలమని తెలియజేశాడు వ్యక్తిగత పరిశుభ్రత చాలా అవసరమని వ్యాయామం చేయుట మరియు తన దినసరి కార్యక్రమంలో ప్రతిరోజు ఒక గంట నడవటం ఆరోగ్యానికి చాలా మంచిదని మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉండటం చాలా అవసరమని తెలియజేశారు అదే విధంగా గ్రామ పంచాయతీ లో పనిచేయుచున్న సిబ్బందికి సన్మానించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ బి నరేష్ సి హెచ్ ఓ తీగల నరసింహ ఎం ఎల్ హెచ్ పి సాయికుమార్ ఏఎన్ఎం కవిత అరుణ ఆశ వర్కర్ మణి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నేషనల్ ప్రతిభ నోబెల్ అవార్డు అందుకున్న తమలపాకుల సైదులు



**కోదాడ, మార్చి 15 (మీడియా టుడే)–:**
వల్లూరి ఫౌండేషన్ వార్షికోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాల నలుమూలల నుండి వల్లూరి ఫౌండేషన్ వివిధ రంగాలలో పని చేసే వాళ్లను గుర్తించి అవార్డులు ప్రధానం చేసినారు దానిలో భాగంగా సూక్ష్మ కళాకారుడు తమలపాకుల సైదులు గుర్తించి నేషనల్ ప్రతిభ నోబెల్ అవార్డ్ ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ వల్లూరి శ్రీనివాస్ ప్రముఖ జ్యోతిష్యులు దైవిజ్ఞ శర్మ చందు ఆంజనేయులు ప్రముఖుల చేతులమీదుగా అవార్డులు అందజేసినారు

## ఘనంగా కాన్షీరామ్ 92వ జయంతి ఉత్సవాలు




**జగిత్యాల మీడియా టుడే– మార్చ్ 15**
బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ,ధర్మసమాజ్ పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో కాన్సిరాం మహారాజ్ 92వ జయంతి ఉత్సవాలు జగిత్యాల లోని దేవిశ్రీ గార్డెన్ లో నిర్వహించడం జరిగింది కాన్షిరం కలలు కన్నా రాజ్యాన్ని తెలంగాణ గడ్డపై డాక్టర్ విశారదన్ మహరాజ్ నాయకత్వంలో సాధించి ఆయనకి ఘన నివాళులు అర్పిస్తాం అని తెలియజేయడం జరిగింది.జిల్లా అధ్యక్షుడు మానల కిషన్ మాట్లాడుతూ కాన్షీరాం కలలు కన్న రాజ్యాన్ని సాధిస్తాం అని అన్నారు తను కోరుకున్న మెజారిటీ ప్రజలు అయిన బడుగు బలహీన వర్గాల రాజ్యాన్ని సాధిస్తాం అని అన్నారు.ఇంచార్జి దువ్వక శివ మహారాజ్, బీసీ ఎస్సీ ఎస్టీ ఐక్య కార్యాచరణ పట్టణ అధ్యక్షులు, గొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్,బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్మినారాయణ జేఏసీ కార్యదర్శి, సల్లూరి రాజ గౌడ్, పట్టణ ఉప అధ్యక్షులు చేనీ అనిల్, బీసీ సంఘం మహిళా అధ్యక్షురలు జాలజ, లక్ష్మి , పెండెం గంగాధర్ ,

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న సర్పంచ్ టిఆర్ఎస్ నాయకులు

**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:**



పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని తోగాపూర్ గ్రామ సర్పంచ్ బోయిన్ శ్రీనివాస్, ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును స్థానిక మసీదులో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బ్రహ్మానంద రెడ్డి తో పాటు గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఎం నరేందర్ రెడ్డి అలాగే మజీద్ కమిటీ సభ్యులు అందరూ పాల్గొని ఇఫ్తార్ విందుని స్వీకరించారు. ఈ పండుగ మతసామరస్యానికి ప్రతీక అని కొనియాడారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## చొప్పదండిలో ఘనంగా కాన్షీరామ్ 92 వ జయంతి వేడుకలు : వడ్లూరి సరిత



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి15 :**
కాన్షీరామ్ ను స్మరించుకోవడం అంటే ఆయన కలలు గన్న బహుజన సమాజాభివృద్ధి, సాధికారత కోసం అందరం పాటుపడాలని చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత అన్నారు.పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కాన్షీరామ్ 92వ జయంతి కార్యక్రమం లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బుద్ధుడు కలలు కన్న సంక్షేమాన్ని ఆనాడు అశోకుడు అమలుచేయగా దళితులు పాలకులు కావాలన్న డా. బిఆర్ అంబేద్కర్ కలలను కాన్షీరామ్ నిజం చేసి చూపించారని కొనియాడారు. కార్యక్రమం లో ముందుగా బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ పెరుమాండ్ల మానస - గంగయ్య,5వ వార్డు కౌన్సిలర్ వడ్లూరి అనూష - శ్యామ్ సుందర్, 9వ వార్డు కౌన్సిలర్ గుర్రం రాజేందర్ రెడ్డి, 10వ వార్డు కౌన్సిలర్ గుర్రం సుజిత రెడ్డి,మండల అధ్యక్షుడు కడారి గంగరాజు,పట్టణ అధ్యక్షుడు వడ్లూరు శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి కళ్లేపెల్లి అరవింద్, ఉద్యోగులు మాచర్ల దినకర్, కొత్తూరి సుధాకర్,అంజయ్య గారు,రిటైర్డ్ ఉద్యోగులు ఎనగందుల రాజయ్య,మాజీ పట్టణ అధ్యక్షుడు పెద్దెల్లి శ్రీనివాస్, కడారి హరీష్,అనంతుల నరేష్, కడారి సాయి, పులిపాక సాయి, కడారి సాయి తదితరులు పాల్గొన్నారు.

## గుమ్లాపూర్ లో ఘనంగా పోచమ్మ బోనాల పండగ



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి16 :**
కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్లో ఆదివారం గౌడ కులస్థుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ పట్నాల ఉత్సవాల్లో భాగంగా పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనం ఎత్తుకొని డప్పు చప్పుల , డీజే పాటలు శివసత్తుల పూనకాలతో గ్రామవీధుల గుండా తరలి వెళ్తుండగా పెద్దలు ,పిల్లలు నృత్యం చేస్తూ సందడి చేశారు. పోచమ్మ తల్లి గుడికి చేరుకొని బోనాన్ని నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించారు. పోచమ్మ ఆశీస్సులు గౌడ కులస్తులు, గ్రామ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని వేడుకున్నామన్నారు. సిద్ధోగ మహోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పెరమండ్ల రాజా గౌడ్, ఉపాధ్యక్షులు బోడిగే రాజేశం గౌడ్, కార్యదర్శి పెరుమాండ్ల కనకయ్య గౌడ్, బీసావేణి రాజశేఖర్ గౌడ్, బొడిగ మల్లేశం గౌడ్, బీసావేణి పర్శరాములు గౌడ్, మహేష్ గౌడ్ , యూత్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల పర్శరాములు గౌడ్ ,బుర్ర మనోజ్ గౌడ్ ,కైరి అజయ్ గౌడ్ ,బుర్ర దీనెష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

**రాయికల్-మీడియా టుడే-మార్చి 15:**



రాయికల్ పట్టణంలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక..99 రోజుల కార్యాచరణలో భాగంగా మున్సిపల్ కార్యాల యంలో పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహిం చారు. బిపి షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వ్యక్తిగత రక్షణ పరికరాలు అందజేశారు. అనంతరం పట్టణంలోని గాంధీ చౌక్ ప్రాంతంలో రోడ్లు శుభ్రపరచి ప్లాస్టిక్ నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. పని ప్రదేశంలో పారిశుద్ధ్య కార్మికులకు భౌతిక గాయాలు, ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా అందించిన వ్యక్తిగత రక్షణ పరికరాలు భద్రత కల్పిస్తాయని వాటిని వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు, వైస్ చైర్మన్ తురగ సౌజన్య, కౌన్సిలర్లు పుర్రె శ్రీధర్, భూక్య రాకేష్ నాయక్, వైద్యులు అనిల్, మేనేజర్ వెంకటి, నాయకులు తురగ శ్రీధర్, మచ్చ శేఖర్, తోపారపు సురేష్, వేముల రాము, వార్డు అధికారులు ప్రత్యూష, వైద్య సిబ్బంది సంతోష్, రమ, వరలక్ష్మి, మెప్మా సిబ్బంది , పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఊటూర్‌లో ఘనంగా మల్లికార్జున పట్నాలు





**మానకొండూర్ ఆర్ సి రిపోర్టర్ యం శ్రీనివాస్**
**మార్చి15 (మీడియా టుడే )**
కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం ఊటూర్ గ్రామములో యాదవ సంఘం ఆధ్వర్యంలో పంచమ ఐదవ వార్షిక బ్రహ్మోత్సవాలు, ఘనంగా పూజారులతో శ్రీ మేడల కేతికీ దేవి సమేత మల్లికార్జున స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగినది. అనంతరం ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపు కార్యక్రమం జరిగినది. అనంతరం తెల్లవారుజామున అగ్నిగుండాలలో భక్తులు దాటుకుంటుమల్లికార్జున స్వామి నామస్వర నాలతో భక్తులు ఉప్పొంగి పోయారు. అనంతరం ఒగ్గు డప్పులతో శివసత్తులు ఆటలు మహిళలను నృత్యాలు పిల్లల ఆటపాటలతో శనివారం రాత్రి కీ గుడికి చేరుకొని ఆదివారం నాడు ఒగ్గు పూజారుల చేత పెద్ద పట్నాలు వేసి శ్రీమేడలా కేతికి దేవి సమేత మల్లికార్జున స్వామి కీ యాదవ కుల సభ్యులు మహిళలు శివసత్తులు ఒక్కపొద్దులతో శ్రీబోనాలు సమర్పించి మొక్కులు చెల్లించినారు,అదేవిధంగా గ్రామ ప్రజలు భక్తులు, వివిధ గ్రామాల భక్తులు కూడా మొక్కులు చెల్లించినారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు,మహిళలు యూత్ సభ్యులు యువకులు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# నేలకొండపల్లిలో ఇఫ్తార్ విందు

### హాజరైన దయాకర్ రెడ్డి



**నేలకొండపల్లి మార్చి 15**
**మీడియా టుడే**
కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ముస్లింలకు న్యాయం జరిగిందని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి దయాకర్ రెడ్డి చెప్పారు. ఆదివారం నేలకొండపల్లి మసీదులో ఇఫ్తార్ విందు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర ˇమానికి ముఖ్య అతిథిగా చేసిన దయాకర్ రెడ్డి మాట్లా డుతూ మాట్లాడుతూ రాష్ట్రంలోని ముస్లింలకు న్యాయం జరిగిం దంటే అది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వంలోనినని దయాకర్ రెడ్డి చెప్పారు. ముస్లింలు కాంగ్రెస్ కి అండగా ఉండాలని చెప్పారు. పేద ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు. రేషన్ కార్డులు.ఇళ్ల స్థలాలు ఉన్నవారికి ఐదు లక్షలు ఇచ్చిందన్నారు. అనంతరం ముస్లిం సోదరి సోదరీమ ణులకు రంజాన్ తోఫాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరివేక్షణ రాష్ట్ర అధ్యక్షులు సాదిక్.నేలకొండపల్లి తాసిల్దారు వెంకటేశ్వరరావు. ఏఎంసి చైర్మన్ వెన్నుపూసల సీతారాములు.మజీద్ కమిటీసెక్రెటరీసుభాన్. సదర్.మైబుఅలీ. పఠాన్ పాషా. షాకిర్. సోందు. సత్తార్. కాంగ్రెస్ పార్టీ నాయకులు జె ర్రి పోతుల సత్యనారాయణ. మామిడి వెంకన్న. తెలంగాణ యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజిని.నెల్లూరు భద్రయ్య. కొడాలి గోవిందరావు. పసుపులేటి శ్రీలత. అనాసాగరం గ్రామపంచాయతీ సర్పంచ్ బొడ్డు రాంబాబు. రాయపూడి నవీన్ పాల్గొన్నారు తదితరులు.

# కనుమరుగవుతున్న పెద్దతరం

### వెళ్ళిపోతున్న ఆ తరం నుంచి ఈ తరం ఏమి నేర్చుకోకపోతే

### భవిష్యత్తు అంధకారమే



**నేలకొండపల్లి మార్చి 15 మీడియా టుడే**
ఒక్కొక్కరుగా మన కళ్ళముందే శాశ్వత వీడ్కోలు పలుకుతూ ఒక తరం కనుమరుగవుతోంది. అన్నం తినేముందు ఇతరుల ఆకని గుర్తించిన తరం.ఇరుకు ఇళ్లల్లో గొప్ప ప్రేమతో బ్రతికిన తరం. బాధ్యతల్ని ఎరిగిన తరం.'నేను' అనకుండా 'మనం' అంటూ బతికిన ఆ తరం. డిగ్రీలు లేకున్నా, జీవితాన్ని చదివినఆ తరం. గడియారం లేకున్నా, సమయాన్ని సద్వినియోగం చేసుకున్న ఆ తరం. ఇంటర్నెట్ చూడకుండా జ్ఞానాన్ని నింపుకున్నఆ తరం.కాలిక్యులేటర్ లేకున్నా లెక్కలు చేయగలిగిన ఆ తరం. మొబైల్ ఫోన్ లు లేకున్నా స్నేహ సంభాషణలకు లోటు లేనిఆ తరం. టీవీ లు లేకున్నా వినోదంగా కాలంగడిపినఆ తరం. జిపిఎస్ లు లేకున్నా గమ్యం ఖచ్చితంగా చేరగలిగినఆ తరం.సాంకేతికత లేకున్నా సుఖసంతోషాలతోబతికినఆ తరం. ఏసిలు, కూలర్లు లేకున్నా ఆరుబయట హాయిగా నిద్రించిన ఆ తరం.మినరల్ వాటర్ కు బదులు చెరువు/బావి నీళ్లు తాగి ఆరోగ్యంగా బతికినఆ తరం.పిజ్జాలు, బర్గర్లు కాకుండా పీచు మిఠాయిలు, పేలాలు తిని ఆనందంగా బ్రతికినఆ తరం.రాత్రిళ్ళు ఇంటి అరుగులపై హాయిగా కబుర్లు చెప్పుకుంటూ ఆనందంగా బ్రతికినఆ తరం.ఆరో ఏడు వచ్చే వరకు పిల్లల బాల్యాన్ని ఆటపాటలతో నింపిన ఆ తరం. ఆ తర్వాత పైసా ఫీజు లేని సర్కారు బడుల్లో తెలుగు మీడియంలో పిల్లలను చదివించి అటు తెలుగు లోనూ, ఇటు ఇంగ్లీష్ లోనూ పండితులు అయ్యేలా పిల్లలను తీర్చిదిద్దిన ఆ తరం.కిలోమీటర్ల దూరాన్ని సైతం అవలీలగా నడవగలిగిన ఆ తరం.క్రమశిక్షణ తప్పిన పిల్లవాడికి స్కూల్ లో టీచర్ నాలుగు దెబ్బలు వడ్డిస్తే - వాడికి మరో పది దెబ్బలు ఇంట్లో వడ్డించినఆ తరం. వీధి నాటకాలను,తోలు బొమ్మలాటలను, బుర్రకథలను ఆస్వాదించినఆ తరం. సెన్సార్ అవసరం లేని సందేశాత్మక నలుపు-తెలుపు సినిమాలు చూసినఆ తరం.ఇంటి ముంగిటిని ముగ్గులతో అలంకరించినఆతరం.పనిమనుషులతో, యోగాలతో, జిమ్ లతో పని లేకుండా, బండెడు చాకిరీ చేసుకుంటూ, చెమటను చిందించి వందేళ్లు బతికినఆ తరం. బంధాలకు, బంధుత్వాలకు విలువనిచ్చినఆ తరం .ఆస్తులకన్నా, ఆప్యాయతలకు, అనుబంధాలకు ప్రాముఖ్యత నిచ్చిన ఆ తరం.ఉమ్మడి కుటుంబాలుగా ఆనందంగా జీవించినఆ తరం భేదాభిప్రాయాలున్నా అందర్నీ కలుపుకుని వెళ్ళగలిగినఆ తరం.వ్యాపారంలో కల్తీకి చోటివ్వని ఆ తరం. ఇతరుల మేలు కోరుకున్న ఆ తరం. నీతి నిజాయితీలతో మోసాలు చెయ్యకుండా బతికిన ఆ తరం.రాళ్లు తిన్నా అరిగించు కోగలిగినఆ తరం. కార్పొరేట్ హాస్పిటల్స్ లేకున్నా ఆరోగ్యంగా జీవించినఆ తరం.హార్ట్ ఎటాక్, క్యాన్సర్ ల గురించి తెలియని ఆ తరం.బీపీలు, షుగర్ లను దరిచేరనీయని ఆ తరం.లాంతర్లతో జీవితంలో వెలుగులు నింపుకున్న ఆ తరం.కష్టాల్ని ధైర్యంగా ఎదుర్కొన్నఆ తరం. ఎంత ఉన్నా ఇంకా ఇంకా కావాలనే దురాశ లేకుండా ఆనందంగా జీవించినఆ తరం.ఆడంబరాలకు దూరంగా ఉన్న ఆ తరం. పోస్ట్ కార్డులపై సంభాషణలు జరిపినఆ తరం.త్యాగాలతో పిల్లల భవిష్యత్ కు పునాదులు వేసినఆ తరం. కులమతాలకు అతీతంగా సోదరభావంతో బతికినఆ తరం.కాఫీ,టిఫిన్ లు లేకుండా చద్దన్నం తిని స్కూల్ కు పరుగెత్తినఆ తరం.అలాంటి తరంలోని అపురూపమైన వ్యక్తులునేడు ఒక్కొక్కరుగామనల్ని విడిచివెళ్లిపోతున్నారు. వారినికోల్పోతుంటేసర్వంకోల్పోతున్నట్టుగా అనిపిస్తుంది. ఆ తరం నిజంగా మన సంస్కృతి, మన విలువల ప్రతిరూపం.వాళ్ల లాంటి మనసులు మళ్లీ రారు .వారిని కోల్పోవడం అంటే మన మూలాలను కోల్పోవడమే.ఆ తరం చూపిన విలువలు, ప్రేమ, నిజాయితీ ఈ తరం నేర్చుకోవాలి.సాంకేతికతతో ముందుకెళ్తున్నాం కానీ విలువలతో వెనక్కి వెళ్తున్నాం.ఆ తరం మనకు మానవత్వం అంటే ఏమిటో నేర్పింది.లాంతర్ల కాంతిలో వెలుగులు నింపింది ఆ తరంకరెంట్డీ పాలవెలుగులో చీకట్లుపెంచుకుంటోంది ఈతరం.వాళు మనకనేర్పింది ప్రకృతితో సహజీవనం. మనంనేర్చుకుంటున్నది యాంత్రిక జీవనం మాత్రమే.

# వారసంత ప్రారంభం



**రాయికల్-మీడియా టుడే-మార్చి 15:**
రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఆదివారం వారసంతను సర్పంచ్ ఎంబారి గౌతమి, ఎంపిఓ సుష్మ ప్రారంభించారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. వారికి రక్షణ పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో పారిశుధ్య కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వినయ్ కుమార్, వార్డు సభ్యులు అనుమల్ల రాజ్ కుమార్, వనిత, రోజా, సంధ్య, నాగభూషణం, భూమయ్య, మల్లేశం, రాజేందర్, సురేష్, రాజు, మనీష్, రచన్, రత్నాకర్, కారోబార్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
సోమవారం, మార్చి 16, 2026

## వెలిదండ పాఠశాల అభివృద్ధిపై గ్రామస్థుల సమావేశం

( మీడియా టుడే గరిడేపల్లి మార్చి 15 )



గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం గ్రామ పెద్దలు, విద్యావంతులు, ఉపాధ్యాయులు, యువత కలిసి సమావేశం నిర్వహించారు. గ్రామానికి గొప్ప చరిత్ర ఉన్న వెలిదండలో 1950 సంవత్సరంలో ప్రారంభమైన ప్రాథమిక పాఠశాల నేడు ఉన్నత పాఠశాలగా అభివృద్ధి చెందిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు.పాఠశాల అభివృద్ధి కోసం గతంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, దాతలు కలిసి ఎంతో కృషి చేసి విద్యా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసి పాఠశాల అభివృద్ధికి సహకరించిన విషయాన్ని సమావేశంలో వివరించారు. విద్యాభివృద్ధి కోసం భూమి కొనుగోలు చేయడం, డిజిటల్ తరగతి గది ఏర్పాటు చేయడం, గ్రంథాలయం నిర్మించడం, కళావేదికలు నిర్మించడం వంటి అనేక కార్యక్రమాలు గ్రామ దాతల సహకారంతో జరిగాయని తెలిపారు.ఇటీవల గ్రామస్థులు మరియు ఉపాధ్యాయుల బృందం రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని ఆరుట్ల గ్రామంలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సందర్శించి అక్కడి విద్యా వాతావరణం, మౌలిక వసతులను పరిశీలించారు. అదే తరహాలో వెలిదండ పాఠశాలను కూడా అభివృద్ధి చేయాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు. పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులు, ఆంగ్ల మాధ్యమ బోధన, ఆధునిక సాంకేతిక సదుపాయాలు, క్రీడా వసతులు, పోషకాహారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నిర్ణయించారు. గ్రామంలో ఉన్న దాతలు, విద్యావంతులు, ప్రజాప్రతినిధులు కలిసి పాఠశాల అభివృద్ధికి దీర్ఘకాలిక కార్యాచరణ రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు.గ్రామానికి చెందిన ప్రతి ఒక్కరూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని గ్రామ పెద్దలు పిలుపునిచ్చారు. గ్రామ పిల్లలకు నాణ్యమైన విద్య అందించి వెలిదండ పాఠశాలను రాష్ట్రానికి ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దాలని సమావేశంలో సంకల్పించారు.ఈ కార్యక్రమానికి రిటైర్డ్ హెడ్‌మాస్టర్ పోటు రామారావు గారు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారుల జేఏసీ నాయకులు మేకల నాగేశ్వరరావు, సర్పంచ్ చెన్నగాని సాంబయ్య, ఉపసర్పంచ్ యానాల సోమయ్య, రిటైర్డ్ హెడ్‌మాస్టర్ పందిరి మట్టారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వక్కవంతుల మట్టపల్లి రావు, రిటైర్డ్ హెడ్‌మాస్టర్ పోటు నర్సింహారావు, రిటైర్డ్ టీచర్ ఎలుగురి బంగారయ్య, రిటైర్డ్ వీఆర్వో వల్లపుదాస్ వెంకటేశ్వర్లు, కొనాయిగూడెం సర్పంచ్ సైదులు, రంగాపురం సర్పంచ్ కట్ట అశోక్, టీచర్ పోటు శేఖర్, జెడ్పీహెచ్ఎస్ హై స్కూల్ ప్రిన్సిపాల్ కనకయ్య, రిటైర్డ్ హెడ్‌మాస్టర్ దామల్లా బాలస్వామి, టీచర్ ఏల్పుల గోపి పాల్గొన్నారు.అలాగే గ్రామ పెద్దలు చెన్నగాని సాంబయ్య, వీసాల వెంకటేశ్వర్లు, చెన్నగాని రామయ్య, ఏలుగూరి నర్సింహారావు, కొల్లు విద్యాసాగర్, వక్కవంతుల కిషోర్ బాబు, మాజీ సర్పంచ్ మాశెట్టి అంజయ్య, అనంతు సైదులు, అంబటి భిక్షం, రంగాపురం గ్రామ పెద్దలు అబ్రహాం, వార్డ్ సభ్యులు ములకలపల్లి నాగరాజు, ఆదూరి కార్తీక్, గ్రామ యువత చెన్నగాని వెంకన్న, వీసాల నాగరాజు, చెన్నగాని జగన్ మోహన్, కందుల వినోద్, బెల్లంకొండ మోహన్ రంగా, ఆదూరి సాయి, చెన్నగాని భాస్కర్, చెన్నగాని కిషోర్, బెల్లంకొండ వెంకటేష్, దుదీపాల గోపి, మామిడి కాశీ, దుదీపాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముప్పై రోజుల వరకు కాల్వ పనులు పూర్తి చేయకుంటే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తాం

### మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ , మీడియా టుడే : మార్చి 15

సిరిసిల్ల జిల్లా ఇల్లంత కుంట మండలంలోని పలు గ్రామాల్లో పర్యటి ంచిన మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాక మూడేళ్ళలో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి మొదటి సారిగా గోదావరి జలాలను అన్నపూర్ణ రిజర్వాయర్ ద్వారా ఇల్లంతకుంట మండలంలో వేలాది ఎకరాలకు సాగునీళ్లు ఇచ్చారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు ఏ ప్రాజెక్టులో ఎన్ని నీళ్లున్నాయో తెలియదు.. అసలు నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయి అనేది ఎమ్మెల్యే కవ్వంపల్లి కి తెలియదు. కిలోమీటరు కాల్వ కోసం రైతులు ఉద్యమిస్తే అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు.రైతులు 19 రోజులు గతేడాది రిలేదీక్ష చేస్తే ఎమ్మెల్యే ఎందుకు పట్టించుకోకుండా ఉన్నారు. ఇప్పుడు మళ్లీ 34 రోజుల నుంచి రైతులు రిలేదీక్ష చేస్తుంటే ఎమ్మెల్యే ఎందుకు స్పందించడం లేదు.ఎమ్మెల్యే కు అవగాహన ఉన్నదా, లేద, అవగాహన లేకుండా మాట్లాడుతూ భూసేకరణ జరగలేదని మాట్లాడుతున్నారు. ..భూసేకరణ జరుగకుంటే 3.19 కోట్ల ఎస్టిమేషన్ ఎలా వేశారు.ఎమ్మెల్యే సోయి లేకుండా మాట్లాడుతున్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఎల్ ఎం6 కెనాల్ నిర్మాణం కోసం ఫారెస్ట్ క్లియరెన్స్ తెచ్చి... కేటీఆర్ సహకారంతో బోటిమీదపల్లి నుంచి మేఘా కంపెనీ ద్వారా పైపులైన్ వేసి ఎల్ఎం6 కెనాల్ నిర్మాణం చేయడం జరిగింది. రంగనాయక సాగర్ ఆర్డి3 ఎల్ఎం6 కెనాల్ నిర్మాణం ఇప్పటికైనా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పూర్తి చేయించాలి.ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ లు అమలు చేయకుంటే ప్రజలు మీకు బడితే పూజ చేయడం ఖాయం.అన్నారు . ప్రాజెక్టులలో పుష్కలంగా నీళు ్లన్న కూడా కాల్వల ద్వారా నీళ్లు ఇప్పించి దమ్ము లేని ఎమ్మెల్యే కవ్వంపల్లికి రైతులు గోస ఏమి తెలుసు డాక్టర్ కదా డాక్టర్లకు రైతులు ఎంత కష్ట పడుతారూ రైతుచేసే పని కవ్వం పల్లి చేస్తే రైతు బాధ తెలుస్తాది . ఇప్పటికైనా నెల రోజుల్లోగా కాల్వ పనులు చేయకుంటే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట మేమే దీక్షచేస్తాంని హెచ్చరించారు కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, నాయకులు గోడిశెల జితేందర్, సావనపల్లి అనిల్, సాదుల్, కూనబోయిన రఘు,గొట్టిపర్తి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దేవదాసి వ్యవస్థ రద్దుకు మద్రాస్‌అసెంబ్లీలో

# పోరాడిన దేవదాసీ బిడ్డ ముత్తులక్ష్మి(రెడ్డి)




నేలకొండపల్లి మార్చ్ 15
మీడియా టుడే

సనాతన ధర్మశాస్త్రాలలో ఉందని నిమ్న వర్గాల బాలికలకు దేవుడితో పెండ్లి జరిపించి, వాళ్లని వేశ్యలుగా మార్చి సమాజ మంతా వాడుకునేది. వారినే దేవదాసీలనేవారు. ఆ దేవదాసీల వయసు నలభై దాటగానే వారిని వేలం వేసేవారు. వారిని వేలం పాటలో గెలుచుకుని, తీసుకుపోయిన వారు వారిని ఇంటి పనులకు, వ్యవ సాయ పనులకు ఇతరత్రా వాడుకునే వారు.ఇలాంటి నీచ నికృష్ట వ్యవస్థను సనాతన ధర్మం పేరుతో మనువాదులు ఈ దేశంలో వేల సంవత్సరాలు కొనసాగించారు. రాజరాజచోళుని కాలంలో ఒక్క తంజావూర్ దేవాలయంలోనే నాలుగు వందలకు పైగా దేవదాసీలు ఉండేవారని చరిత్ర చెపుతోంది.అక్టోబర్ 8-1947 మద్రాస్ అసెంబ్లీ సభ్యులు ఒ.పి. రామసామి రెడ్డి యార్, ముత్తులక్ష్మి రెడ్డి దేవదాసీ నిర్మూలన చట్టం కోసం ఒక తీర్మానం ప్రవేశపెట్టారు. అంతే- సభలో గందరగోళం ప్రారంభ మైంది. సత్యమూర్తి అయ్యార్, శ్రీనివాస్ అయ్యార్, గోవింద రాఘవ అయ్యార్, శేషగిరి అయ్యార్‌ల బృందం దాన్ని వ్యతిరేకించింది. అలా చేయడం సనాతన హిందూ ధర్మానికి వ్యతిరేకమని మత శాస్త్రాలకు వ్యతిరేకమని ఆందోళన ప్రారంభించారు. సనాతన ధర్మాన్ని వ్యతిరే కించే స్థాయి ఈ చట్టసభకు ఉందా? అని కూడా ప్రశ్నించారు. ఇరు పక్షాల ఆందోళనలను ఎలా అదుపు చేయాలో ఆలోచిస్తూ, సభను నిర్వహిస్తున్న రాజాజీ మౌనం వహించారు. గందర గోళాల మధ్య ఆనాటి సభ ముగిసింది. ఆ సాయంత్రం ముత్తులక్ష్మి రెడ్డి పెరియార్ ఇ.వి. రామసామి దగ్గరికి వెళ్లి సలహా అడిగారు. ఆయన ఆలోచించి కొన్ని సూచనలు చేశారు.మరునాడు 9 అక్టోబర్ 1947న సభ ప్రారంభం కాగానే సత్య మూర్తి అయ్యార్ చర్చ మొదలుపెట్టారు ”దేవదాసీలంటే సనాతన ధర్మం ప్రకారం శాస్త్రయుక్తంగా దేవాలయాలలో ఏర్పాటు చేయబడ్డ పరిచారికలు. వారు నేరుగా దైవసేవకులన్న మాట! వారు చేసే పవిత్రకార్యాలను బట్టి వారు భగవంతుని కృపకు పాత్రులవుతారు. వారికి భోగభాగ్యాలు లభిస్తాయి.”- అంటూ శాస్త్ర నియమాలన్నిటినీ ఉటంకిస్తూ సత్యమూర్తి సుదీర్ఘ ప్రసంగం చేశారు. మిగతా వారు కొందరు ఆయన బాణీలోనే మాట్లాడారు. అంతా అయ్యాక ముత్తు లక్ష్మి రెడ్డి లేచి ఇలా అన్నారు-అయ్యర్ చెప్పిన శాస్త్ర విషయా లన్నిటితోనూ నేను ఏకీభవిస్తున్నాను. ఇన్ని వందల సంవత్సరాల నుండి మేము చేస్తూ వచ్చిన సేవలకు మాకు అందిన దైవకృప మాకు చాలు. అందుకున్న భోగ భాగ్యాలు కూడా మాకు సరిపొయ్యాయి. ఇటువంటి పనులు- అంటే దేవదాసీలవృత్తి చేయడం వల్ల దేవుడి ఆశిస్సులు లభిస్తాయని నమ్మేవారూ, సనాతన ధర్మాన్ని గౌరవించా లని అనుకునేవారు నిరభ్యంతరంగా వారి ఇంటి ఆడవారిని స్వచ్ఛం దంగా దేవదాసీలుగా మార్చుకోవచ్చు, మాకు అభ్యంతరం లేదు అయితే మా నిమ్న వర్గాల మహిళ లంతా ఈ వృత్తిని తిరస్కరిస్తున్నాం! అని ముగించారు.సనాతన ధర్మం గురించి మహఉపన్యాసాలిచ్చిన వారి నోళు ్ల మూతప డ్డాయి. దొంగకు తేలు కుట్టినట్టు కిక్కురుమనకుండా కూర్చున్నారు. అప్పుడు అసెంబ్లీ ”దేవదాసీ నిర్మూలన చట్టాన్ని ఆమోదించింది.ఆ తర్వాత వివిధ రూపాల్లో ఉన్న 'దేవదాసీ వ్యవస్థ' రద్దయింది. అప్పటి మద్రాసు రాష్ట్రంలో రాయలసీయ కొస్తాంధ్ర ప్రాంతాలు కలిసి ఉండేవి. కోస్తాంధ్ర రాయలసీమ ప్రాంతాల్లో 'మాత మ్మ- జోగినీ' వ్యవస్థలు, మలబార్ ప్రాంతంలో ఉన్న 'నంగా'వ్యవస్థ: కన్నడ ప్రాంతంలోని 'బసివి' వ్యవస్థలు రద్దయ్యాయి. దేవదాసి వ్యవస్థ ఒక్కో ప్రాంతంలో ఒక్కో పేరుతో పిలవబడేది. అవన్నీ దేవ దాసీ నిర్మూలనా చట్టంతో రద్దయ్యాయి. ఆ ఘనత పూర్తిగా ముత్తు లక్ష్మి రెడ్డికి దక్కుతుంది. దేవదాసీ వ్యవస్థ నిర్మూలనా చట్టం కోసం అధికారికంగా అసెంబ్లీలో పోరాడిన డాక్టర్ ముత్తులక్ష్మి, స్వయంగా ఒక దేవదాసి కూతురు! ఒక దేవదాసి బిడ్డ దేవదాసీ వ్యవస్థను రద్దు చేయించడం ఇక్కడ ప్రత్యేకంగా చెప్పుకొవాల్సిన అంశం. ఆ జీవి తంలోని సాధక బాధకాలు ఆమె పిన్న వయసులోనే తెలుసుకున్నారు కాబట్టి, ఆ పరిధిలోంచి బయట పడాలని కష్ట పడి చదువుకుని డాక్టర్ అయ్యారు. పెరియార్ ఉద్యమాన్ని ఆసరాగా చేసుకుని అనేక ప్రతి కూల పరిస్థితులను ఎదిరించి పోరాడి అసెంబ్లీకి వెళ్ళారు.సుందర రెడ్డిని వివాహం చేసుకుని సాధారణ జీవితం గడుపు తూనే, అసాధారణ ప్రతిభా పాటవాలతో వైద్య, సామాజిక, రాజకీయ రంగాలలో రాణించారు. ప్రపంచ ప్రఖ్యాత అడయార్ క్యాన్సర్ ఇనిస్టూట్‌కు ఈమే వ్యవస్థాపకురాలు. ఈ సంస్థకు -- భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూను ఆహ్వానించి పునాదిరాయి వేయించారు. 18 జూన్ 1954న అది ప్రారంభ మైనప్పుడు దేశం లోనే అది రెండో క్యాన్సర్ ఆసుపత్రి అయ్యింది. ఇప్పుడది సంవత్స రానికి ఎనభైవేల మంది క్యాన్సర్ రోగులకు చికిత్స నందిస్తోంది. డాక్టర్ ముత్తులక్ష్మి 'స్త్రీ ధర్మ' పత్రికకు సంపాదకత్వం వహిస్తూ తమిళ భాషా సాహిత్యాలకు కూడా గణనీయమైన సేవలందించారు. మరో వైపు వుమెన్స్ ఇండియన్ అసోసియేషన్ కు వ్యవస్థాపక అధ్యక్షురాలిగా పనిచేస్తూ ఆల్ ఇండియా వుమెన్స్ కాన్ఫరెన్స్ పత్రిక 'రోషిని'కి సంపాదకత్వం వహించారు.30 జూలై 1886-22 జులై 1968 మధ్య కాలంలో 82 ఏండ్లు జీవించిన ముత్తులక్ష్మి, బ్రిటీష్ ఇండియా మద్రాస్ రాష్ట్రంలోని పుదు క్కొటై జిల్లా తిరుకోకర్నం గ్రామంలో జన్మించారు. ఆడపిల్లల చదు వుకు తీవ్రమైన ఆంక్షలున్న ఆ కాలంలో మద్రాస్ మెడికల్ కాలేజి నుండి 1912లో వైద్యశాస్త్ర పట్టా సాధించారు. ఉన్నత విద్యకోసం ఆమె ఇంగ్లాండు వెళ్లారు. కానీ, ఔవ్హా వుమెన్స్ ఇండియన్ అసోసియేషన్ వారి ఒత్తిడి మేరకు తన బంగారు భవిష్యత్ ద్వారాలు మూసేసుకుని వచ్చి, మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో చేరారు. అక్కడ ఏకగ్రీవంగా డిప్యూటీ ప్రెసిడెంట్‌గా ఎన్నికై బాధ్యతలు నిర్వహిం చారు. దాంతో మహిళా హక్కుల కోసం పోరాడే ఒక ఉద్యమకారిణి అసెంబ్లీ వ్యవస్థలో ప్రవేశించినట్లైంది. ఆ రకంగా ఆమె పేరు అనేక విషయాలలో ప్రథమ స్థానంలో నమోదయ్యింది. ఇప్పటికీ అవన్నీ రికార్డులుగానే ఉండిపొయాయి. ముత్తులక్ష్మీ రెడ్డి దేశంలో ప్రప్రథమంగా పురుషుల కళాశాలలో ప్రవేశం సాధించిన తొలి మహిళ. మామూలు ఎకడమిక్ డిగ్రీ కళాశా లలో కాకుండా వృత్తికి సంబంధించిన మెడికల్ కళాశాలలో ప్రవేశం సాధించడం ఆ రోజుల్లో (1907) చాలా గొప్ప విషయం. అందుకే ఆమె తొలి మహిళా హౌస్ సర్జన్. దేశంలో తొలి మహిళా డాక్టర్ కాగ లిగారు. అలాగే నాటి బ్రిటీష్ ఇండియాలో ఆమె తొలి మహిళా లెజి స్లేటర్ సోషల్ వెల్ఫేర్ అడ్వయిజరీ బోర్డుకు తొలి మహిళా లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు తొలి డిప్యూటీ ప్రెసిడెంట్ మద్రాస్ కార్పోరేషన్‌లో తొలి మహిళ కాగలిగారు. వీటన్నిటితో పాటు 1953లో 'అవ్వరు హోమ్' (అవ్వరు ఇల్లమ్)కు రూప కల్పన చేసి ఆ విషయంలో కూడా తొలి మహిళగా నిలిచారు. ఆడపిల్లల్ని మోసపూరితంగా ఇతర ప్రాంతా లకు తరలించి వేశ్యావృత్తిలోకి దింపడాన్ని ఆపడంలో ఆమె నెలకొ ల్పిన హోమ్ ప్రముఖపాత్ర పోషించింది. అలాంటి బాలికలకు, యువ తులకు, ఆశ్రయం కల్పించి, విద్య నందించి, స్వతంత్రంగా జీవనం గడిపే విధంగా తీర్చిదిద్దేవారు. ముఖ్యంగా ముస్లిం హరిజన బాలిక లకు స్కాలర్‌షిప్‌లు అందించి మరింతగా ప్రోత్సహించేవారు.ముత్తులక్ష్మి తల్లి చంద్రమ్మాళ్ నిమ్న వర్గానికి చెందిన తమిళ స్త్రీ తండ్రి యస్. నారాయణ సామి ఉన్నత వర్గానికి చెందిన అయ్యర్. అభ్యుదయ భావాలు గల నారాయణసామి తన కుటుంబాన్ని, బంధు వర్గాన్ని ఎదిరించి దేవదాసి అయిన చంద్రమ్మాళ్‌ను పెండ్లి చేసుకు న్నాడు. ఒక మహౌన్నతమైన మానవీయ విలువను నిలిపినందుకు ఆయన బంధు వర్గం ఆయనను దూరం పెట్టింది. ఆయన ఆందుకు బాధపడలేదు. వీరిద్దరికీ కలిగిన కూతురే ముత్తులక్ష్మి. తండ్రి నుండి అభ్యుదయ భావాలు పుణిక పుచ్చుకుని పెరిగింది.కూతురు ఆలోచ నలు పసిగట్టిన తండ్రి నారాయణసామి కూతురిని విద్యావంతు రాలుగా, మానవతామూర్తిగా చూడాలనుకున్నాడు. అందుకే ఆమె ను స్కూలుకు పంపడం ప్రారంభించాడు. ఆ రోజుల్లో అదొక సాహ సోపేతమైన చర్య. ఆమె ఒక ఉపాధ్యాయురాలై బాలికలకు విద్యనం దించాలని తండ్రి నారాయణసామి ఆశించాడు. కానీ, ఆమె అంతకన్నా ఉన్నతంగా ఎదిగి, అనేక సంస్కరణలకు కారణమైంది.యుక్త వయసు రాగానే పెండ్లి చేసి పంపడం ఆనాటి ఆచారం. కానీ, ముతులక్ష్మి స్వంత నిర్ణయాలు తీసుకోగల స్థాయికి చేరుకుంది. అందుకే ఉన్నత విద్యకోసం ఆరాటపడింది. మెట్రిక్యులేషన్ పూర్తి కాగానే అక్కడి మహారాజా కళాశాలలో ప్రవేశం కోసం ఆర్జీ పెట్టు కుంది. అమ్మాయి కళాశాలలో ప్రవేశిస్తే అబ్బాయిలంతా ఆమె ఆకర్ష ణలో పడిపోతారని. వారి చదువు చెడిపోతుందని ఆ కళాశాల ప్రిన్సి పాల్‌తో పాటు ఇతర విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున వ్యతిరే కించారు. ఆ ప్రాంతం పొడుకొట్టై మహారాజుకు అది అనవసరమైన రాద్ధాంతమని అనిపించింది. ఆయన వ్యతిరేకతల్ని పట్టించుకోకుండా ముత్తులక్ష్మికి ప్రవేశం కల్పించారు. పైగా ఆమె సాహసానికి మెచ్చి స్కాలర్‌షిప్ కూడా ప్రకటించాడు. ఆ రకంగా ఆమెకు ఎదురైన అడ్డం కులు తొలగిపోయాయి. ఉన్నత విద్యకు ద్వారాలు తెరుచుకున్నాయి.1914లో ముత్తులక్ష్మి తన ఇరవై ఎనిమిదవయేట 1872 నేటివ్ మ్యారేజ్ ఆక్ట్ ప్రకారం సుందరరెడ్డిని పెండ్లి చేసుకున్నారు. తనను జీవిత భాగస్వామిగా సమాన స్థాయిలో గౌరవిస్తానని, తన నిర్ణ యాలు తను తీసుకునే స్వేచ్ఛ ఉండాలన్న హామీ కాబోయే భర్త నుండి తీసుకున్న తర్వాతనే ఆమె సుందరరెడ్డితో వివాహానికి ఒప్పుకు న్నారు. అలా పెండ్లి తర్వాత ఆమె పేరుకు రెడ్డి అనే పదం జతకూ డింది. వారికి ఇద్దరు కొడుకులు పుట్టారు. ఒకరు డాక్టర్ కృష్ణమూర్తి, మరోకరు రామ్మోహన్. తమిళ సినిమా నటుడు జెమిని గణేషన్ ముత్తులక్ష్మికి అల్లుడు. తోడబుట్టిన సోదరి క్యాన్సర్‌తో చనిపోవడంతో ఒక డాక్టరుగా ఆమె క్యాన్సర్ ఆసుపత్రిని ప్రారంభించ గలిగారు. అంతేకాదు, మహిళలకు, పిల్లలకు ప్రత్యేకంగా ఆసుపత్రులుండా లన్నది ఆమె ఆలోచన-అందువల్ల మెటర్నిటీ, చిల్డ్రన్ హాస్పిటల్ కాన్సెప్ట్ ఆమెదే అయ్యింది. 1926లో ప్యారిస్‌లో జరిగిన వుమెన్స్ కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. లెజిస్లేటర్‌గా తన అనుభవాలు, ఆలోచనలు ఆమె ”మై ఎక్స్‌పీరియన్స్ ఏజ్ ఎ లెజిస్లేటర్” పేరుతో 1930లో గ్రంథస్థం చేశారు.1947లో ఎర్రకోట మీద ఆవిష్కరిం చిన తొలి భారతీయ పతాకంపై దేశంలో ముఖ్యమైన వారి పేర్లు రాశారు. అందులో ముత్తులక్ష్మి పేరు కూడా ఉంది. గాంధీజీ, అనిబి సెంట్, సరోజినీనాయుడు వంటి దేశనాయకులతో ఈమెకు సన్ని హిత సంబంధాలుండేవి. బహుముఖీనమైన ప్రతిభలో అనేక రంగాలలో కృషి చేస్తూ దేశసేవ చేసిన ముత్తులక్ష్మి కృషిని భారత ప్రభుత్వం గుర్తించి 1956లో పద్మ భూషణ్ ప్రకటించింది.( బైరం ప్రసాదరావు ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ నెలకొండపల్లి)

# మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవు

### - ట్రాఫిక్ ఎస్ఐ బైరెడ్డి అంజిరెడ్డి

కోదాడ, మార్చి 15 (మీడియా టుడే)–:



మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపితే తల్లిదండ్రులపై కూడా కఠిన చర్యలు తప్పవని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ బైరెడ్డి అంజిరెడ్డి హెచ్చరించారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ పోలీసులు ఆదివారం పట్టణంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతున్న ఘటనలను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.పట్టణంలోని పలు ప్రధాన రహదారులపై చేపట్టిన తనిఖీలలో ఆరుగురు మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారని ఎస్ఐ వివరించారు. వయస్సు నిండకముందే వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ఇది చట్టపరంగా కూడా నేరమని చెప్పారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై కూడా మోటార్ వెహికల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇటీవలి కాలంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని ఎస్ఐ అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. హెల్మెట్ ధరించడం, వాహనాలకు సంబంధిత పత్రాలు కలిగి ఉండటం వంటి అంశాల్లో నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు.మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు గురిచేసే పరిస్థితులు తల్లిదండ్రులు సృష్టించకూడదని, పిల్లల భద్రతను దృష్టిలో పెట్టుకుని బాధ్యతగా వ్యవహరించాలని ఎస్ఐ బైరెడ్డి అంజిరెడ్డి సూచించారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిపై నిరంతరం ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి వెంట హెడ్ కానిస్టేబులు బాల్త్ శ్రీనివాస్, గంట సత్యనారాయణ, హోంగార్డు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఐక్యతకు , మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం


**-తుమ్మనపల్లి శ్రీనివాస్**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 15 :**
నుస్తులాపూర్ గ్రామ సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో స్థానిక మక్కా మస్జిద్‌లో ముస్లిం సోదరులకు భారీ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఉపవాస దీక్షలను విరమించారు.?ఈ సందర్భంగా మాజీ వైస్ ఎం.పి.పి తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రంజాన్ మాసం శాంతి, సహనం మరియు సోదరభావాన్ని చాటిచెప్పే పవిత్రమైన నెల అని కొనియాడారు. కులమతాలకు అతీతంగా గ్రామంలోని ప్రజలందరూ ఐక్యంగా, సఖ్యతతో మెలిగినప్పుడే గ్రామం అభివృద్ధి చెందుతుందని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఏటా ఇలాగే అందరం కలిసి పండుగలు జరుపుకోవడం సంతోషదాయకమని అన్నారు. అనంతరం ముస్లిం సోదరులు తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు ని శాలువాతో ఘనంగా సత్కరించి, తమ పట్ల చూపుతున్న ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మక్కా మసీదు అధ్యక్షులు సయ్యద్ షౌకత్ అలీ, ఉపాధ్యక్షులు మొహమ్మద్ బాబు పటేల్, కార్యదర్శి మొహమ్మద్ నిసార్, ఖజాంచీ సయ్యద్ హుస్సేన్ ,మసీద్ కమిటీ సభ్యులు నెహాల్, జునైద్, జుబైర్, సోహైల్, మహ్మూద్‌తో పాటు గ్రామ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ మీద అభిమానం ఉన్న కాన్సిరాం

**నక్సలైట్ల విషయంలో కాన్షీరామ్ చెప్పింది నిజమే - ( కాన్షీరామ్ 92 వ జయంతి సందర్భంగా )**






**నేలకొండపల్లి మార్చి 15 మీడియా టుడే**
ప్రజా యుద్ధనౌకగాపిలువబడే గద్దర్ మీద అగ్రకుల పాలకులు కాల్పులు జరిపినప్పుడు మాన్యవర్ కాన్సిరాంచెప్పినదే నిజమనిపిస్తుంది.1997 ఏప్రిల్ 6న గద్దర్ మీద కాల్పులు జరిగినప్పుడు భారతదేశం మొత్తం ఉలిక్కిపడిన సందర్భం. ఇక్కడ గద్దర్మీదకాల్పులు,అక్కడ ఉత్తర భారత దేశంలో, దక్షిణ భారతదేశానికి చెందిన పెరియర్ రామస్వామి నాయకర్ పేరుమీద పెరియార్. మేళఅద్భుతంగాజరుగుతున్న సందర్భం. పెరియార్ మేళాను ముగించుకొని గద్దర్ విషయం తెలుసుకున్న బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాన్సిరాం ఆంధ్ర ప్రదేశ్ కు రావడం జరిగింది. సికింద్రాబాద్ లో రైలు దిగిన వెంటనే గద్దర్ ఉన్న నిమ్స్ హాస్పిటల్ కు పరామర్శించడానికి వెళ్ళాడు. ఏ జాతీయ నాయకుడు కూడా గద్దర్ ని పరామర్శించడానికి రాలేదు. ఎందుకంటే ఆనాడు ఉన్న జాతీయ పార్టీల అధ్యక్షులు మొత్తం అగ్రకుల నాయకులు. గద్దర్ పై అభిమానం ఉన్న కాన్షిరాం ఆగమేఘాల మీద గద్దర్ దగ్గరికి రావడం జరిగింది.మీ నక్సలైట్ పార్టీల నాయకులు కాన్సిరాం కు గద్దర్ అమ్ముడుపోయాడు అని భావించకుంటే నేను నిన్ను జర్మనీ తీసుకెళ్లి ట్రీట్మెంట్ ఇప్పిస్తాను అని చెప్పడంతో ఆనాడు గద్దరు కళ్లనిండా నీళ్లు కార్చారు.గద్దర్ ను పరామర్శించిన అనంతరం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సభ జరిగింది. ఆ సభలో కాన్షిరామ్ మాట్లాడుతూ.. రహస్యంగా ఓటు వేయలేని వారు తుపాకీ ఏ విధంగా పట్టుకోగలరు అని అన్నారు.నక్సలైట్ల కంటే ప్రభుత్వాల దగ్గర ఆయుధ సంపత్తి మెండుగా ఉంటుంది. ఆయుధాలను ఉత్పత్తి చేసే కార్మా గారాలు ఉన్నాయి. అంటే నక్సలైట్ల ఆయుధాల కంటే వారు శత్రువుగా భావించే ప్రభుత్వాల దగ్గర ఆయుధ సంపత్తి అధికంగా ఉన్నప్పుడు మీరు ఏ విధంగా వారితో పోటీ పడగలరు అని అన్నాడు. దాదాపు 30 సంవత్సరాల క్రితం కాన్సిరాం చెప్పిన మాట ఈరోజు నిజమవుతున్నది.భారతదేశంలో నక్సలిజం అంతం అవుతున్నది అనడానికి నేడు ఆ పార్టీ కేంద్ర కమిటీ పొలిటి బ్యూరో సభ్యులు లొంగిపోతున్న విధానం ద్వారా మనం అర్థం చేసుకోవచ్చు. సుదీర్ఘంగా ఒక ఆశయం కోసం పనిచేయడం చాలా అరుదు. అటువంటిది సాయుధ పోరాటం ద్వారా రాజ్యాధికారం వస్తుందని నమ్మి ప్రాణాలకు తెగించి పోరాటంలో చాలామంది అమరులు అయ్యారు. వారి త్యాగాని ఇక్కడ చిన్నగా చూడడం లేదు. వారిది అమోఘమైన త్యాగం.కానీ భారతదేశ పరిస్థితులు సాయుధ పోరాటానికి ఒక దశలో అనుకూలమైనప్పటికీ ఈ రోజు ఉన్న పరిస్థితులలో సాయుధ పోరాటం పనికిరాదు. భారతదేశంలో పుట్టి భారతదేశ స్థితిగతులను అర్థం చేసుకున్న మహాత్మ జ్యోతిబాపూలే, అంబేద్కర్ సిద్ధాంతాలను అర్థం చేసుకొని ముందుకు వెళితే బడుగు,బలహీన వర్గాలైన పేద ప్రజలకు ప్రజాస్వామ్యబద్ధంగా అంటే బ్యాలెట్ ద్వారా రాజ్యాధికారం వస్తుంది. కొన్ని రోజుల సమయం పట్టిన పూలే, అంబేద్కర్ దారి భారతదేశానికి సరియైనది. 1936 లో అంబేద్కర్. కమ్యూనిస్టులను ఉద్దేశించి మాట్లాడుతూ కమ్యూనిస్టులారా! మీరు మీకు నచ్చిన ఏ దిశలోనైనా (కమ్యూనిజం, సోషలిజం అనే ముసుగులు వేసుకుని) తిరగండి మీ దారికి అడ్డుపడే భయంకరమైన భూతం కులమే. ఈ భూతాన్ని చంపకుండా మీరు ఏ రాజకీయ సంస్కరణ చేయలేరు, ఏ ఆర్థిక సంస్కరణా చేయలేరు" అని స్పష్టం చేశారు ఇప్పటికైనా కమ్యూనిస్టు సోదరులు "పూలే-అంబేద్కర్" గార్ల సిద్ధాంతాన్ని అర్థం చేసుకొని బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్సిరాం పని విధానం ద్వారా ముందుకు వెళితే భారత దేశంలో సామాజిక ఆర్థిక రాజకీయ విప్లవం వస్తుంది. మేధావుల మాట అర్థం చేసుకుంటే సామాజిక మార్పు, ఆర్థిక విముక్తి నుండి ప్రజలను విముక్తి చేయగలం. (బైరం ప్రసాదరావు ఫ్రీ లాన్స్ జర్నలిస్ట్ నేలకొండపల్లి)

# దిగ్విజయంగా ద్విపాత్రానీయంలో మేకల కాపరి

**- పిన్సిపాల్ గా కొనసాగేనా - మేకలు తోలుకొని పాల్వంచ పోయేనా.**

**- విలేకరుల కాలనీలో ఏం జరుగుతుంది.- విలేకరుగా ప్రిన్సిపాల్ రూటు మార్చానా...**

**- పోలీస్ అధికారులే నా చెప్పు చేతల్లో ఉంటారు ప్రిన్సిపాల్ వింత అత్యుత్సాహం**

**- ఉద్యోగం దమ్మపేట ఉండేది పాల్వంచ విలేకర్ కాలనీ**

**- బూతు పురాణంతో చిందులేస్తున్న ప్రిన్సిపాల్ ఆశ్చర్యంలో ప్రశ్నార్థకం**



**కొత్తగూడెం, మార్చి 15 (మీడియా టుడే):**
బడికి పోతానమ్మ అంటే , వద్దురా మనకి బర్రెలు ఉన్నాయి అవి మేపుకుంటే చాలు పది రోజులకోసారి పరమన్నం వండుకోవచ్చు, అన్న రోజుల నుంచి బడుగు బలహీన వర్గాల కోసం అభివృద్ధి కావాలని లక్ష్యం తోటి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన విద్యాసంస్థలు అనేకంగా ఉన్నాయి అందులో భాగంగానే నిర్మించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఓ ప్రిన్సిపాల్ కల్లు తాగిన కోతి వలె చిందులేస్తున్న సందర్భాలు రోజురోజుకు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి, దమ్మపేట మండలంలో సోషల్ వెల్ఫేర్ లో విద్యార్థులను, ఉపాధ్యాయులను, వసతి గృహ సముదాయ పరిస్థితులను, కార్మికులను, నిర్ణీత సమయంలో సమయపాలన పాటించడంలో కీలకపాత్ర వహించాల్సిన ఓ ప్రిన్సిపాల్ నేడు ఉపాధ్యాయ యంత్రాంగం పట్ల, విద్యార్థుల పట్ల, విద్యార్థుల తల్లిదండ్రుల పట్ల, కార్మికులను సైతం లెక్కచేయకుండా, పరిశీలన అనుకూలించకుండా తన ఇష్ట రాజ్యంగా, పదులు, ఈరవై, వందల సంఖ్యల్లో ఏకంగా పాఠశాల ఆవరణలోనే విద్యార్థులు ఆకర్షింపతులు అయ్యే విధంగా ప్రవర్తిస్తూ ఉండటం, ప్రశ్నించిన తల్లిదండ్రులను సైతం వీధి రౌడీల ప్రవర్తించడం, పాత్రికేయున్నంటూ పొగరు చూపించడం, అన్ని పాత్రికేయ రంగాలు తన చెప్పు చేతుల్లోనే నడుస్తాయని చెప్పుకొస్తా ఉండటం, తనే ఒక పెద్ద పాత్రికే రంగంలో పనిచేస్తున్న అని చెప్పుకొస్తా ఉండటం, వింత ప్రవర్తనగా ప్రస్తుతం సామాజిక సంక్షేమం పాఠశాల ప్రాంగణంలో కనిపిస్తా ఉండటం , ప్రస్తుతం మతిస్థిమితం లేని మాదిరిగా ప్రిన్సిపాల్ పరిస్థితి కనిపిస్తుంది,

**మేకలు ఎవరివి.**

సమాచారం అందుకున్న ప్రిన్సిపల్ కథనాలు అందుతున్నాయి అన్న సమాచారం తెలుసుకొని మొత్తం మేకల్ని గుత్తేదారు బేరానికి అమ్మకానికి ఇవ్వబోతున్నారు అన్న సమాచారాలు కూడా ప్రస్తుతం స్పష్టం అవుతున్నాయి, పూర్వ వైభోగ స్థితిలో పశువులను పాఠశాల ప్రాంగణంలో ఆకర్షింపులను చేస్తే విద్యార్థులకు పూర్వ వైభోగాలు గుర్తు వచ్చి, విద్యాబుద్ధులు మాని పశువులు కాపరిగానే కొనసాగే పరిణామాలు లేకపోలేదు,

**విలేకరుల కాలనీలో ఉంటుంది ఎవరు...?**

సుమారు 50 నుంచి 60 కిలోమీటర్ల దూరం ఉన్న పాల్వంచ పట్టణానికి సామాజిక సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ కు పరస్పర సంబంధాలు మాత్రం తెలియటం లేదు, పాఠశాల ప్రాంగణంలో ఉండాల్సిన అధికారులు ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం మండల కేంద్రం సమీపంలో ఉండాల్సిన పరిస్థితి లేకపోవడంతో విద్యార్థులు నిస్పత్తాయ స్థితిలో ఉండిపోయారు,

**గతంలో విద్యార్థులు మిస్సింగ్**

ప్రస్తుత ప్రిన్సిపల్ పరిపాలన కాలంలోనే పాఠశాల ఆవరణంలో ఆటల ప్రదేశంలో నుంచి, వసతి గృహం ప్రదేశంలో నుంచి అనేకమంది కనపడకపోం యినప్పటికీ ఎలాంటి ఫిర్యాదులు లేకపోవడంతో ప్రిన్సిపాల్ పాత్రికే రంగంలోకి అడుగుపెట్టి ఎవరిని కథనాలు రాపియ్యకుండా అడ్డుకున్నారన్న వాస్తవాలు కూడా వస్తున్నాయి,

**అధికారులే నా చెప్పు చేతల్లో ఉంటారు**

ప్రశ్నించిన సామాన్యులను సైతం నువ్వెంత చిన్నపిల్లవాడివి నీ అంతు చూస్తా నా తడాఖా చూపిస్తా అంటూ ప్రిన్సిపాల్ ఏకంగా బెదిరిస్తూ ఉండటం, సంబంధిత అధికారులు సైతం నా చెప్పు చేతల్లోనే ఉంటారు నన్నెవరూ ఏమి చేయలేరన్న ధీమా వ్యక్తం చేస్తా ఉండటం ప్రిన్సిపల్ పవర్ తనపై పలువురు కోపొద్దేశాన్ని ఉద్రేకిస్తున్నారు,

**నేనే పాత్రికేయుడానీ.**

నేను పాల్వంచ పట్టణంలో ఉంటాను, విలేకరుల కాలనీలో నా జీవనం సాగిస్తుంటాను నా చుట్టూరా పరిసర ప్రాంతంలో పాత్రికేయులను ఉచిస్తా ఉన్నారు. నేను నివాసం ఉండేది విలేకరుల కాలనీ నేనే ఒక పెద్ద పాత్రికే రంగంలో పనిచేస్తున్నాను అంటూ ప్రశ్నించిన సామాన్యులను సైతం మెనూ మాటను పక్కనపెట్టి బెదిరింపులకు పాల్పడతా ఉండటం విడ్డూరంగా ఉండిపోయింది,

**ప్రిన్సిపాల్ పై చర్యలు ఉంటాయా..? లేవా...?**

మేకల్ని వెంటనే తోలుకొని పాల్వంచ వెళ్లిపోవాలని, లేకుంటే అదే పరిణామాని జీవన ఉపాధిగా తమ పిల్లలు జీవనోపాధికి అలవాటు పడే అవకాశం ఉందని, ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, ఇదే పరిణామములు కొనసాగుతున్న అధికారిని అనేక చోట్లగా ఇన్చార్జిగా వ్యవహరిస్తే అన్ని వసతి భవనాల్లో కూడా ఇదే కోణంలో దరి చూపే అవకాశం ఉందని, విద్యార్థుల తల్లిదండ్రులు స్థానికులు ప్రాధేయపడుతున్నారు,

**ప్రిన్సిపల్ కు సపోర్ట్ చేస్తుంది ఎవరు...?**

నిజంగా రెండు విభాగాలలో ప్రిన్సిపాల్ పని చేస్తున్నారా అలా చేసే అవకాశం ఉందా పాత్రికేయులు నిజంగా ప్రిన్సిపాల్ చేసే అక్రమాలను కప్పిపుచ్చే ప్రయత్నానికి సహాయపడుతున్నారా అన్న వాస్తవాలు కూడా ప్రస్తుతం చర్చిని అంశమైంది,




# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బి జె పి నిరసన కార్యక్రమం

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , మార్చి 15,**
సోమవారం భారతీయ జనతా పార్టీ పశ్చిమ జోన్ పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ నిరసన చేపట్టడానికి ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ రోడ్డు లోని కృషి భవన్ కు రావాలని 49 వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నమ్ లక్ష్మి ప్రకాష్ పిలుపు నిచ్చారు. తదనంతరం ర్యాలీగా వెళ్లి అర్బన్ ఎమ్మార్వో కు వినతిపత్రం ఇవ్వడానికి తీర్మానించారు. రాష్ట్ర నాయకులు, జిల్లా పదాధికారులు , కార్పొరేటర్లు , శక్తి కేంద్రం ఇన్చార్జులు, మండల కమిటీ నాయకులు , బూతు అధ్యక్షులు , కార్యకర్తలు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని తెలిపారు.

## తెలంగాణ మాండలికంతో, చేనేత నేపథ్యంలో


# పోరంకి నవల 'ముత్యాల పందిరి'




"అ న్నీ నేనే మొదట రాశాను" అని చెప్పుకోవడం దాశరథి రంగాచార్యకు అలవాటు. 'చిల్లర దేవుళ్ళు' నవలతో తొలి తెలంగాణ మాండలిక నవల రాసింది కూడా తానేనని ఆయన ఇంటర్వ్యూలలో, సభలలో బాహాటంగా చెప్పుకున్నారు. చదివే ఓపిక, పరిశోధించే తీరిక లేని విమర్శకులు రంగాచార్య మాటలనే వేదవాక్కుగా భావించి దాన్ని బలపరుస్తూ వ్యాసాలు రాసేశారు. దాశరథి రంగాచార్య కంటే ముందు, అనగా 1964 లోనే పోరంకి దక్షిణామూర్తి 'ముత్యాల పందిరి' పేరిట తెలంగాణ మాండలికంలో నవల రాయడం, అదే సంవత్సరం ఆంధ్రప్రభ ఉగాది నవలల పోటీలో అది మూడవ బహుమతి పొందడం జరిగింది. ఆంధ్రప్రభలో 1964లో సీరియల్‌గా వచ్చిన ఈ నవల, 1968లో ఎమెస్కో పాకెట్ బుక్‌గా వచ్చింది. రంగాచార్య 'చిల్లర దేవుళ్ళు' కూడా 1970లో ఎమెస్కో పాకెట్ బుక్స్ లోనే వచ్చింది. తర్వాత జరిగిన పరిశోధనలలో, 1955లోనే లోకమలహరి రాసిన 'జెగ్గని యిద్దె' అనే నవల తెలంగాణ మాండలికంలో వచ్చిందని తేలింది. కాబట్టి తెలంగాణ మాండలికంతో వచ్చిన నవలల్లో రెండవ నవల 'ముత్యాల పందిరి' కాగా, మూడవది మాత్రమే దాశరథి రంగాచార్య 'చిల్లర దేవుళ్ళు'. ఆ తర్వాత మాదిరెడ్డి సులోచన 'తరం మారింది' నవల వచ్చింది. మాండలిక వృత్తి పదకోశాల నిర్మాణంలో భాగంగా క్షేత్ర పర్యటన చేసి, మాండలిక పదాలను సేకరించిన పరిశోధకుడిగా పోరంకి దక్షిణామూర్తి మాండలికాల మీద విపరీతమైన ఆసక్తిని పెంచుకున్నారు. దాంతో వివిధ మాండలికాల మీద నవలలు రాయాలని సంకల్పించి ముందుగా తెలంగాణ మాండలికంలో 'ముత్యాల పందిరి', తర్వాత కోస్తా మాండలికంలో 'వెలుగు వెన్నెల గోదారి', రాయలసీమ మాండలికంలో 'రంగవల్లి' నవలలు రాసి రికార్డు సృష్టించారు. సృజనాత్మక రచయితగా, క్షేత్ర పర్యటనలతో చేనేత పనివారి జీవన విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం వల్ల, అదే నేపథ్యంగా తీసుకుని 'ముత్యాల పందిరి' నవలను రూపొందించారు. ఇందులో చేనేత పని వారి కుటుంబంలో జన్మించిన చంద్రయ్యకు నేత పని ఇష్టం లేక, చదువుకోవడానికి బడికి వెళుతుంటాడు. ధనవంతుడైన మేనమామ లచ్మయ్య కూతురు ముత్యాలుతో ఆటపాటలతో అన్యోన్యంగా మెసలుతాడు. దరిద్రులన్న ఈసడింపుతో లచ్మయ్య మేనరికం పట్ల ఆసక్తి చూపడు. ముత్యాలు పుట్టినరోజుకు తండ్రి కొత్తగా చేయించిన ఉంగరాన్ని చూసి ముచ్చటపడిన చంద్రయ్య తన వేలికి పెట్టుకుని పోగొట్టుకుంటాడు. తండ్రికి, మేనమామకు భయపడి ఇల్లు వదిలి పారిపోతాడు. కొత్త ఊర్లో చేరదీసిన సాలోండ్ల ఇంట్ల పెరుగుతూ నేత పని నేర్చుకుంటాడు. చంద్రయ్య వెళ్ళిపోయిన చాన్నాళ్ళకి బతుకమ్మ పండుగ సందర్భంగా నీళ్లకుంటలో ముత్యాలుకు ఉంగరం దొరుకుతుంది. చంద్రయ్య నిర్దోషి అని తేల్చుకుంటుంది. ముత్యాలు తండ్రి లచ్మయ్య మరో మోసగాడైన రాములుతో కలిసి ఊర్లో సహకార సంఘం పెట్టి అందర్నీ మోసం చేసి బోలెడు డబ్బు గడిస్తాడు. కొడుకు మీది బెంగతో వృద్ధాప్యంతో చంద్రయ్య తండ్రి చనిపోతాడు. తల్లిదండ్రులు జ్ఞాపకం వచ్చి చంద్రయ్య, పెంచిన వాళ్లకు చెప్పి వాళ్ళ సహాయంతో ఇంటికి చేరుకొని తల్లిని ఆదుకుంటాడు. ముత్యాలు, చంద్రయ్య మనసులు కలుస్తాయి. ముత్యాలు పట్ల తన ప్రేమకు గుర్తుగా చంద్రయ్య అపురూపమైన 'ముత్యాల పందిరి' చీర నేయడానికి పూనుకుంటాడు. అంతలో ముత్యాలుకు రాములుతో పెళ్లి చేసేస్తాడు ఆమె తండ్రి లచ్మయ్య. లంబాడి లచ్మి వల్ల రాములు దుర్మార్గుడని, వాడు అమ్మాయిలను పెళ్లి చేసుకొని అమ్మివేస్తాడని తెలుసుకున్న చంద్రయ్య, పెళ్లికూతురుతో వెళుతున్న రాములను అదే రైలు ఎక్కి వెంబడిస్తాడు. రాములు పారిపోగా, ముత్యాలును ఓదార్చి 'ముత్యాల పందిరి' చీర కప్పి తన సొంతం చేసుకుంటాడు. ఇందులో చంద్రయ్య తల్లిదండ్రులు స్వతంత్రంగా మగ్గం పని చేసుకుంటూ ఉంటారు. కానీ మేనమామ లచ్మయ్య పేద నేతకారులు నేసిన వస్త్రాలని వ్యాపారస్తులకు అమ్మి బాగా కమిషన్ సంపాదించి గొప్పవాడు అవుతాడు. లచ్మయ్యను వ్యతిరేకిస్తూ ఊళ్లో నేత పనివారు ఒక సంఘం పెట్టి చంద్రయ్య తండ్రిని దానికి అధ్యక్షుడిగా చేస్తే, బావ అని కూడా చూడకుండా లచ్మయ్య, అతని మీదనే అభాండాలు సృష్టించి సంఘాన్ని విచ్ఛిన్నం చేస్తాడు. ఆ బాధతోనే చంద్రయ్య తండ్రి ప్రాణాలు వదులుతాడు. కులవృత్తులు చేసుకునే వారిలోనే కొందరు దళారులు ఏర్పడి మిగిలిన వారిని దోపిడీ చేయడమనేది వర్గ సమాజంలో ఒక సహజమైన పరిణామం అని లచ్మయ్య పాత్ర ద్వారా రచయిత నిరూపించారు. లచ్మయ్య కూలి సరిగా ఇవ్వక పనివాళ్ళను వేధిస్తూ ఉంటాడు. కూలి గురించి ఒక నేత పనిమనిషి ఇలా అంటాడు. "లచ్మయ్య పెంచుతాడా? ఆయన ఎంత అంటే అంతనే. ఎక్కువ గావాల్నంటే పనులకెళ్ళి తీపిస్తాడు. నువ్వు కాకుంటే నీ యసుంటోండ్లు, మంది లెస్సగున్నరులే పొమ్మంటాడు. ఏమి సెయ్యాలె. సచ్చి సచ్చి సేస్తనే ఉంటాం. ఇయ్యాలరేపు పైసగలోనిదే రాజ్యం. కష్టమొకనిది, లాభమొకనిది. గా పనులన్నీ లచ్మయ్య పేటల, పట్నంల పైసకు పైస లెక్కన లాభం చూసుకొని అమ్ముకుంటాడు." ఈ ప్రధాన ఇతివృత్తాన్ని ఆధారంగా చేసుకుని చేనేత వృత్తి పనివారి గురించి, వాళ్ల జీవన విధానాన్ని గురించి వివరంగా తెలియజేయడంలో రచయిత సఫలమయ్యారు. నేతపని-తీరొక్క రీతులు, సాలోళ్ళలో రకాలు, నెంబర్‌ను బట్టి దారం తెలుసుకోవడం, కండెలు పట్టడం అన్నింటి గురించి సందర్భోచితంగా తెలియజేశారు. హోలీ, బతుకమ్మ పండుగలతో పాటు, చంద్రయ్య పెరిగిన ఇంట్లో అక్కగా ఉన్న పున్నమ్మ పెండ్లి సందర్భంగా సాంస్కృతికపరమైన విషయాలనెన్నింటినో వివరంగా తెలియజేశారు. సాలె వాళ్ల గురించి, వారి ఆశ్రిత కులాల గురించి వివరించారు. మధ్యలో లంబాడీల ప్రస్తావన వస్తే వాళ్ల పేర్లు, వాళ్ళ ఇంటి పేర్లు, వారు ధరించే నగల వివరాలను ఇచ్చారు. "తరీక, సాల్లె, థోడం దినాల, శనారం, పొద్దుమీకి, పోరలు, ఎక్క, అంబటాల, పెయ్యి" లాంటి ఎన్నో మాండలిక పదాలను పొదుపుకున్న ఈ నవలలో సంభాషణలే కాకుండా కథాకథనాలను కూడా తెలంగాణ మాండలికంలో రాసి పాఠకులను ఆకట్టుకోగలిగారు.

# ప్రజల మనసు కమ్యూనిస్టులకు తెలియదు!





స్వాతంత్ర్యోద్యమ కాలంలో గాంధీజీ 'ఒకే భారతదేశం' అనే జాతీయ భావనను ప్రజల్లో రగిలించి, బ్రిటిషర్లకు వ్యతిరేకంగా పోరాడేలా వారిని పురిగొల్పారు. సామ్యవాదులు, కమ్యూనిస్టులు సహా వివిధ రాజకీయ శక్తులను ఏకతాటిపైకి తెచ్చి, ఎన్నికల ఆధారిత ప్రజాస్వామ్యానికి నెహ్రూ నాంది పలికారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన జాతీయ భావనతో కమ్యూనిస్టులు విభేదించారు. గాంధేయ జాతీయవాదానికి, నెహ్రూ అనుసరించిన వ్యూహానికి ప్రత్యామ్నాయం రూపొందించడం ఎం.ఎన్.రాయ్, ఎస్.ఏ. డాంగే, పి.సి.జోషి, ఆర్.పి.దత్‌లకు కష్టసాధ్యమైంది. ఒకవైపు జాతీయవాదం క్రమంగా బలపడుతున్న తరుణంలో, దానికి ప్రత్యామ్నాయంగా రైతు-- కార్మిక రాజకీయాలను కమ్యూనిస్టులు ప్రతిపాదించారు. కాంగ్రెస్ పాలన మొదలైన వెంటనే, నెహ్రూ ప్రభుత్వాన్ని కూలదోయాలని వారు ఉవ్విళ్లూరారు. పశ్చిమ యూరప్, రష్యా అనుభవాల ప్రభావంతో దేశంలో నెహ్రూ ప్రజాస్వామ్య నిర్మాణాన్ని చేపట్టి, రాజులను తన పాలనలో భాగస్వాములుగా చేసుకున్నారు. అనంతరం భూసంస్కరణల కమిషన్‌ను ఏర్పాటు చేసి, రైతు సమస్యల పరిష్కారంపై దృష్టి సారించారు. తత్ఫలితంగా, జమీందార్లు, భూస్వాముల స్థానంలో రైతులు భూ యజమానులయ్యారు. వారు పంటలు పండించి అమ్మడంతో వ్యవసాయం కొత్త దశలోకి మళ్లింది. అదే ఆధునిక ఆర్థిక వ్యవస్థకు పునాది అయింది. 'దున్నే వాడిదే భూమి' అనే కమ్యూనిస్టుల ప్రాథమిక నినాదాన్ని నెహ్రూ తమ పాలనలో ఆచరిస్తూ, ఆ పార్టీని బలహీనపరిచారు. కమ్యూనిస్టులు ఈ ధోరణులను అర్థం చేసుకున్నారా? లేదు. నిజానికి, నెహ్రూ అమలు చేసిన వ్యవసాయ విధానానికి ప్రత్యామ్నాయంగా కార్మిక వర్గాన్ని సంఘటితం చేయాల్సిన బాధ్యత కమ్యూనిస్టుల మీద ఉంది. కానీ వారు అలా చేయలేదు. అంతేకాదు, శూద్రుల్లోని ఉన్నత రైతు వర్గం కాంగ్రెస్‌లో భాగమవుతున్నప్పుడు, కమ్యూనిస్టులు కనీసం ఆ వర్గంలోని కింది కులాలనైనా తమవైపు తిప్పుకునేందుకు ప్రయత్నించాల్సింది. అదీ చేయలేదు. కమ్యూనిస్టులు ప్రధానంగా రైతు కులాల నుంచి వచ్చినవారు కావడంతో రైతు ప్రయోజనాలు దాటి, వ్యవసాయ కూలీ-- దళిత రాజకీయ దృష్టిని అభివృద్ధి చేసుకోలేకపోయారు. చట్టాల ద్వారా ఎప్పుడో అమలైన వ్యవసాయ విప్లవాన్నే (ఇప్పటికీ జరగలేదన్నట్లుగా) కమ్యూనిస్టు పార్టీలన్నీ ఇంకా డిమాండ్ చేస్తూనే ఉన్నాయి! భూ సంస్కరణలతో బలపడిన రైతు కులాలు, అనంతర కాలంలో సొంత ప్రాంతీయ పార్టీలను స్థాపించి రాజకీయ శక్తులుగా ఎదిగాయి. ఈ దశలో ఇందిరాగాంధీ, రైతు రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా దళితులను, క్రింది కులాల అజెండాను ముందుకు తెచ్చారు. దాంతో కమ్యూనిస్టులకు స్పష్టమైన రాజకీయ అజెండా మిగలకుండా పోయింది. వ్యవసాయ పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఏర్పడిన రైతు కూలీ, దిగువ కులాల ఐక్యతను వారు ఇప్పటికీ గుర్తించలేదు! నా ఉద్దేశం ప్రకారం, భారతీయ సమాజంలో వచ్చిన చైతన్యాన్ని కమ్యూనిస్టులు సరిగ్గా అర్థం చేసుకోలేకపోయారు. ఈ దేశంలో కులవ్యవస్థే ప్రధాన పాత్ర పోషిస్తున్నదన్నది నిజం. గతంలో బ్రిటిషర్ల వలస పాలన, స్వాతంత్ర్యానంతరం ప్రజాస్వామ్య వ్యవస్థ కూడా కులాన్ని ఆధారంగా చేసుకొని ఏర్పడినవే. పెట్టుబడిదారీ వ్యవస్థకు, ప్రజాస్వామ్యానికి శూద్రులే వెన్నెముకగా నిలిచారు. ఇక, కమ్యూనిస్టులకు ప్రత్యామ్నాయం-- దిగువ కులాల ఆధారంతో సామాజిక న్యాయం ప్రాతిపదికన ప్రజాస్వామ్యాన్ని స్థాపించడం. ఇక్కడే అసలు సమస్య. భారతదేశంలో రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థ, సామాజిక నిర్మాణం... వీటన్నింటినీ నిర్ణయించే ప్రధాన అంశం 'కులమే' అయినప్పటికీ, ఆ పదాన్ని తమ విధానాల్లో ఉపయోగించడానికి కమ్యూనిస్టులు సంకోచి ంచారు. కుల వాస్తవికతను అర్థం చేసుకోవడంలో వారు విఫలమయ్యారు. క్రమంగా వామపక్ష పార్టీల్లో చీలికలు మొదలై, ఆ పార్టీలు మరింతగా బలహీనపడ్డాయి. 1940-50 దశకంలో ప్రభుత్వాన్ని నడపడానికి లౌకిక-మతవాద రాజకీయాలు నెహ్రూకు రాజకీయ అవసరంగా మారాయి. దేశ విభజన సమయంలో అల్లర్లకు కారణమైన హిందుత్వ శక్తులను నెహ్రూ తన మతతత్వ వ్యతిరేక విధానం ద్వారా ఒంటరిని చేశారు. తొలుత హిందూ మహాసభ, అనంతర కాలంలో జనసంఘ్ అభివృద్ధి చేసిన హిందూ ఆధిపత్య రాజకీయాలను పక్కకు నెట్టి, మతభేదం లేకుండా అందరికీ ప్రజాస్వామ్య పాలనను అందించడానికి ఆయన కృషి చేశారు. దీంతో కమ్యూనిస్టులు సైతం సెక్యులరిజానికి మౌన అనుచరులుగా మారాల్సి వచ్చింది. ప్రారంభంలో రణదివే, రాజేశ్వరరావు లాంటి ప్రముఖ కమ్యూనిస్టు నేతలు నెహ్రూ విధానాలను గుడ్డిగా వ్యతిరేకించారు. కానీ నెహ్రూ రాజకీయాలకు దీటుగా తమ రాజకీయ విధానాలను రూపొందించుకోవడంలో విఫలమయ్యారు. దీంతో క్రమంగా వారు కూడా నెహ్రూవియన్ కమ్యూనిస్టులుగా మారిపోయారు! ఎమర్జెన్సీ కాలంలో హిందుత్వ రాజకీయ అజెండా మళ్లీ తెరపైకి వచ్చింది. జనసంఘ్ అనంతర కాలంలో బీజేపీగా మారి మతవాద రాజకీయాలను ముందుకు తెచ్చింది. అప్పటికే ఏర్పడిన రాజకీయ శూన్యతను క్రమంగా తనకనుకూలంగా మలుచుకుంటూ 2014లో అధికారాన్ని చేజిక్కించుకుంది. ప్రజలకు మతం ఒక విశ్వాసం. కానీ మతతత్వవాదం అనేది పక్కాగా రాజకీయం. ప్రజలకు ఈ విషయంలో పూర్తి స్పష్టత ఉంది. ప్రజల మనస్తత్వాన్ని కమ్యూనిస్టులు అర్థం చేసుకోవాలి. నేటికీ భారతీయులు తమ పండుగలతో పాటు పెళ్లిళ్లు, చావులకు సంబంధించిన తంతులన్నింటినీ వారి మతాచారాల ప్రకారంగానే జరుపుకుంటున్నారు. అయినప్పటికీ ప్రజలు స్వభావరీత్యా మతవాదులు కారు. వారు బీజేపీకి ఓటు వేయడానికి హిందూత్వం ఎంతమాత్రం కారణం కాదు. ప్రజల దృష్టిలో మతమనేది మోక్ష సాధనం మాత్రమేగానీ రాజకీయ సాధనం ఏమాత్రం కాదు. నిజానికి దేశంలో సరళీకరణ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి బాగా పెరిగిపోయింది. ఈ అవినీతి, కుల రాజకీయాలపై ప్రజలు విరక్తి చెందారు. బీజేపీ అధికారంలోకి రావడానికి ఈ అంశాలే దోహదం చేశాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ తన పరువును కాపాడుకోవడానికి మతతత్వవాదం అనే ఎత్తుగడను తెరపైకి తెచ్చింది. అయితే, ఈ రాజకీయ మార్పును కూడా కమ్యూనిస్టులు అర్థం చేసుకోలేకపోయారు. హిందుత్వ నినాదం నగరాల్లో మాత్రమే ప్రభావం చూపగలదని బీజేపీకి తెలుసు. అందుకే, ప్రాంతీయ రాజకీయాల్లో మతపరమైన అంశాల కంటే ఇతర అంశాలపైనే వారు అధిక దృష్టి పెట్టారు. నేడు వీలైనంతగా తటస్థ రాజకీయాలను అవలంబిస్తూ, ముస్లింల మద్దతు కోసమూ ప్రయత్నిస్తున్నారు. ఇక, తెలంగాణలో ఏ ధోరణిని అనుసరించాలో బీజేపీకి ప్రస్తుతం అర్థం కాకుండా ఉంది. ఇప్పటికే రాజకీయంగా అభివృద్ధి చెందిన రెడ్డి సామాజికవర్గాన్ని ఆధారంగా చేసుకుని పార్టీని నిర్మించాలా, లేక ఎగిసిపడుతున్న బీసీ అజెండాను తలకెత్తుకోవాలో తెలియని సందిగ్ధ స్థితిలో ఉంది. ఏదేమైనా రాష్ట్ర కమలదళం హిందుత్వ అజెండాను మాత్రం తెరపైకి తీసుకురావాలనుకోవడం లేదు. అలాంటి మతవాదాన్ని ప్రజలు ఆదరించరని బీజేపీకి తెలుసు. అందుకే కాంగ్రెస్ కూడా ప్రస్తుతం సామాజిక న్యాయం అనే అజెండాను అనుసరిస్తోంది. ఇటీవల ఖమ్మంలో నిర్వహించిన కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల వేడుకల్లో వామపక్ష నేతలు మాట్లా డుతూ, బీజేపీ హిందుత్వ వాదానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. కానీ ప్రజల మనసులో ఏముందో మాత్రం వారు గుర్తించడం లేదు. రైతులు తమ పంటలకు గిట్టుబాటు ధర కావాలని కోరుకుంటున్నారు. కానీ రైతు, కార్మిక సమస్యలపై కూడా కమ్యూనిస్టులు దృష్టి సారించడం లేదు. పట్టణ కార్మికవర్గం ఇప్పటికే పెట్టుబడిదారీ వ్యవస్థలో భాగమైంది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల్లో వచ్చిన రాజకీయ చైతన్యం నేడు పాలక పార్టీలను కుదిపేస్తోంది. అందుకే ఆయా వర్గాల నాయకులను తమ పార్టీల్లోకి లాక్కోవడానికి పాలకులు ప్రయత్నిస్తున్నారు. నేడు పార్టీలకు అత్యంత అనుకూలమైన అజెండా సామాజిక న్యాయమే. ప్రజా నేతలమని చెప్పుకునే కమ్యూని స్టులు, ఓటు బ్యాంకు రాజకీయాల్లో కులం ఎంత ప్రధాన అంశమో అర్థం చేసుకోలేకపోయారు. తత్ఫలితంగా, పార్టీకి కట్టుబడి ఉండే క్రింది కులాల కార్యకర్తలు సైతం క్రమంగా ఆ పార్టీని వీడుతున్నారు. దీంతో కమ్యూనిస్టులు క్షేత్రస్థాయిలో బలహీనపడి, చివరకు ఎన్నికల్లో పొత్తుల కోసం ఆ పార్టీని, ఈ పార్టీని ప్రాధేయపడే స్థితికి దిగజారారు. భారత పెట్టుబడులు ఇప్పుడు ప్రపంచ పెట్టుబడులతో పోటీ పడుతున్నాయి. దీనివల్ల మానవ విలువలు, సంబంధాలు కుటుంబ జీవితం కూడా బూర్జువా భావజాలంతోనే నడుస్తోంది. ప్రజలు కొత్త రకమైన రాజకీయాలను కోరుతున్నారు. కానీ కమ్యూనిస్టు పార్టీలు ఈ వాస్తవాన్ని అర్థం చేసుకోలేకపో తున్నాయి. 'సామాజిక న్యాయం' అనే నినాదం దేశంలో ఇప్పుడు మార్మోగుతోంది. తమకు ఎంతగానో ఉపకరించే ఈ అజెండాను కమ్యూని స్టులు అనుసరిస్తారా? లేక, ఎప్పటిలాగే కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుని రాజకీయంగా మున్ముందుకు సాగాలనే సీపీఐ కోరిక ఫలిస్తుందా? కమ్యూనిస్టుల ఐక్యత ఏనాటికైనా సాధ్యమవుతుందా? వేచి చూడాలి.

# పల్లె కథా భారతి..


గడిచిన ఆరేడేళ్ల కాలంలో కథా ప్రక్రియకు సంబంధించి తెలుగు సాహిత్య యువనికపై ఎండపల్లి భారతి అనే వేగుచుక్క పొడిచింది. 2018లో 'ఎదారి బతుకులు' పేరిట 30 కథల సంపుటి, 2021లో 'బతుకీత' పేరుతో 20 కథల సంపుటి, 2023లో 'జాలారి పూలు' పేరిట మరో 20 కథల సంపుటి గాక, అదే ఏడాది 'జక్కీకు' నవల, గత ఏడాది 'దేవరహస్యాలు' కథా సంపుటి వెలువరించి కథా ప్రవంతితో అలజడి సృష్టించింది. ఎలిమెంటరీ స్కూలు దాటని ఒక పల్లెపడుచు, అందులోనూ మాదిగపల్లె ఆడపిల్ల, పన్నెండేళ్లకే పెళ్ళై సంసార సాగరంలో నెట్టబడ్డ ఒక వెనుకబాటుకు గురైన ప్రాంతపు ఆడపిల్ల, ఇంత తక్కువకాలంలో ఇన్ని కథలు రాయటమే కాదు 40 వేల కాపీలు అమ్ముడయ్యే 'నవోదయం' పత్రిక సంపాదకవర్గ సభ్యురాలిగా ఉంది, ఒక సినిమాతో పాటు, మరికొన్ని లఘు చిత్రాలు నిర్మించిందంటే నమ్మ లేం. కాని అది నిజం. గతంలో నామిని 'మిట్టూరోడి' భాషను చూసి చిత్తూరు జిల్లా భాషలో ఇంత మాధు ర్యముందా! అనుకొని చిత్తయిన పాఠకులు ఎండపల్లి భారతి మదన పల్లె ప్రాంతపు (దిగువ బురుజు) మాండలికానికి అబ్బురపడ్డారు, ఆస్వాదించారు. భారతి కథల్లో తాత్వికత, కథనంలో కళాత్మకత, జీవం, జనజీవిత విస్తృతి ఉన్నాయి. బూతు మాటలు, సామెతలు కథలో అలవోకగా ఇమిడిపోవటమేగాక అశ్లీలత ఛాయలు ఎక్కడా కనపడవు. కులవివక్ష, లింగవివక్ష అత్యంత సహజంగా చూపటంలో భారతి కథన కౌశలం అపూర్వం. గ్రామీణ జీవితంతో సంబంధం ఉన్న పాఠకులకు మన పక్కన రోజూ జరిగిన విషయమంత సహజంగా, పల్లె జీవితంతో సంబంధంలేని పట్టణ వాసులకు అబ్బురంగా అన్పించే కథలు ఇవి. 'ఎదారి బతుకులు' పుస్తకానికి ముందుమాటలో ఇండస్ మార్టిన్ అన్నట్లు, "ఈ భూ ప్రపంచకం మొత్తం మీద ఏ మూలకి వెళ్లినా ఆడోళ్లు దిగనాసితనంలోకి తోసెయ్యబడ్డాళ్లే. ఈ దేశపు ఆడోళ్లు మరికాస్త ఎక్కువ తోసెయ్యబడ్డవాళ్లే. ఇందులో మళ్లీ మా దళితగూడెం ఆడోళ్లు బయట సమాజంలో కులం పేరుతో, ఇంట్లో మొగాళ్ల చేతుల్లో ఆడంగితనం పేరుతో, మిగతా కులాల ఆడోళ్ల మజ్జనేమో కులంతో పాటు బీదరికాన్నిబట్టీ మొత్తంగా ఈసడించుకోబడుతున్నారు..

# ఉపాధి హామీపై ఉక్కుపాదం



భారత గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వీబీ జీ రామ్ జీగా మారుస్తూ కేంద్రం ఇటీవల కొత్త చట్టాన్ని తెచ్చింది. ఒక చట్టాన్ని రూపొందించేటప్పుడు విధివిధానాల రూపకల్పన సమగ్రంగా ఉండాలి. కానీ ఉన్న పథకానికి తూట్లు పొడుస్తూ తెచ్చిన కొత్త చట్టం నిరుపేదల పొట్టకొట్టడమే కాకుండా, రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపుతోంది. దేశంలో ఆకలిచావులు ఉండకూడదనే మానవతా దృక్పథంతో, కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ చొరవతో-- రెండు దశాబ్దాల క్రితమే మన్మోహన్‌సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం, వలసలను తగ్గించింది. అంతేకాదు, ఉపాధికి చట్టపరమైన హామీ కల్పించడం ద్వారా ఇది కుటుంబ ఆదాయాన్ని పెంచి, మహిళా సాధికారతకు, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి తోడ్పడింది. గ్రామీణ పేదల పాలిట ఈ పథకం ఒక భద్రతా కవచంగా నిలుస్తోంది. ఇరవయ్యేళ్ల క్రితం- 2006, ఫిబ్రవరి 2న ఉమ్మడి రాష్ట్రంలోని అనంతపురం జిల్లా బండ్లపల్లికి వచ్చి, ప్రధాని మన్మోహన్ స్వయంగా ఈ పథకాన్ని ప్రారంభించారు.'కాంగ్రెస్ అంటే ఉపాధి హామీ.. ఉపాధి హామీ అంటేనే కాంగ్రెస్' అనేలా నిరుపేదల గుండెల్లో ఈ పథకం చెరగని ముద్ర వేసింది. దానిని చెరిపివేసేందుకే మోదీ సర్కార్ అవకాశవాద రాజకీయాలకు తెరలేపింది. కొత్త చట్టం ద్వారా పని దినాలను 125కు పెంచడమే కాకుండా, రోజువారీ వేతనం పెంచుతున్నామని ప్రగల్భాలు పలుకుతున్న కేంద్రం, ఉపాధి హామీ కార్మికులకు చెల్లించే వేతనాల ఖర్చులో 40శాతం భారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలపై మోపాలనుకోవడం ఆక్షేపణీయం. గతంలో 90శాతం ఖర్చును కేంద్రం భరించగా, కేవలం 10శాతం మాత్రమే రాష్ట్రాలు భరించేవి. తెలంగాణ విషయానికి వస్తే.. 2025--26 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పనిదినాలను 8 కోట్ల నుంచి 6.5 కోట్లకు కేంద్రం కుదించింది. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ సర్కార్ 12 కోట్ల పనిదినాలు కోరితే, వాటిని సగానికి తగ్గించడమే కాకుండా రావాల్సిన నిధుల్లో కోత విధించడం గర్హనీయం. నిబంధనల పేరుతో కేంద్రం విధిస్తున్న ఆంక్షలు రాష్ట్ర ఉపాధి రంగాన్ని కుదిపేస్తున్నాయి. బడ్జెట్‌లో ఉపాధి హామీ నిధులను గణనీయంగా తగ్గించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో అమలుకు అసాధ్యమైన నిబంధనలను రుద్దుతోంది. కొత్తగా ప్రవేశపెట్టిన నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం యాప్ ద్వారా రోజుకు రెండుసార్లు ఫొటోలు తీయాలనే నిబంధన, సిగ్నల్ లేని మారుమూల ప్రాంతాల్లోని కూలీలకు శాపంగా మారింది. చిన్నపాటి సాంకేతిక కారణాలను సాకుగా చూపి, తెలంగాణకు రావాల్సిన వందల కోట్ల రూపాయల బకాయిలను కేంద్రం నిలిపివేస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయంతో అనుసంధానం చేసి, 'కల్లాలు' నిర్మించుకుంటే, దానిని నిబంధనల ఉల్లంఘనగా పేర్కొంటూ రూ.150 కోట్లకు పైగా నిధులను తిరిగి చెల్లించాలని రాష్ట్ర సర్కారుకు నోటీసులు ఇవ్వడం గమనార్హం. చెరువుల పూడికతీత, ఫీల్డ్ ఛానల్స్ వంటి పనుల ద్వారా రాష్ట్రం సాధించిన ప్రగతిని మెచ్చుకోవాల్సింది పోయి, రికవరీ నోటీసులు ఇవ్వడం తెలంగాణ రైతాంగాన్ని దెబ్బతీయడమే అవుతుంది. కేంద్రం నిర్ణయాల వల్ల తెలంగాణలోని దాదాపు 1.2 కోట్ల మంది జాబ్‌కార్డ్ హోల్డర్లు ప్రభావితమవుతున్నారు. ఆధార్ అనుసంధాన చెల్లింపుల కారణంగా సామాన్య కూలీలకు సకాలంలో డబ్బులు అందక ఇబ్బందులు పడుతున్నారు. దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించే ఉపాధి హామీ పథకాన్ని రాజకీయ కోణంలో కాకుండా, పేదల జీవనోపాధి కోణంలో చూడాల్సిన అవసరం ఉంది. ఉపాధి హామీ పథకం పట్ల తాము అనుసరిస్తున్న కఠిన వైఖరిని సవరించుకోకపోతే మోదీ సర్కార్ భారీ మూల్యం చెల్లించుకోవడమే కాకుండా గ్రామీణ భారతం కోలుకోలేని దెబ్బతింటుందని కేంద్ర ప్రభుత్వ పెద్దలు గ్రహించాలి.

# పాక్‌కు బలూచ్ భయం




పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్సులో ఏకకాలంలో దాదాపు పన్నెండు జిల్లాల్లో బలూచ్ ఆర్మీ జరిపిన భీకరదాడుల్లో వందలాది ప్రాణాలు పోయాయి. 36మంది పౌరులు, 22మంది పాక్ భద్రతా సిబ్బంది ఈ దాడుల్లో మరణించారని, 192మంది బలూచ్ ఉగ్రవాదులను తాము మట్టుబెట్టామని పాక్ ప్రభుత్వం అధికారికంగా చెబుతున్నప్పటికీ, దాడుల తీవ్రత దృష్ట్యా సైనికుల మరణాలు అనేక రెట్లు ఉండవచ్చునని అంచనా. ఇప్పటికీ అక్కడక్కడ పరస్పరదాడులు జరుగుతున్నట్టుగా, ఇతర ప్రావిన్సుల నుంచి వచ్చిన పాకిస్థానీలమీద స్థానికులు విరుచుకుపడుతున్నట్టుగా వార్తలు వెలువడుతున్నాయి. బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ)ను ఉగ్రవాద సంస్థగా గుర్తించిన నేపథ్యంలో, మంగళవారం ఐక్యరాజ్యసమితి కొన్ని పడిగట్టుపదాలతో ఈ ఘటనను ఖండించడంలో ఆశ్చర్యమేమీ లేదు. కానీ, బలూచ్ తిరుగుబాటు దారులను ఎదుర్కోవడం తమవల్ల కావడం లేదని పాకిస్థాన్ రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ జాతీయ అసెంబ్లీలో వ్యాఖ్యానించడం ద్వారా తమ పరువు తామే తీసుకున్నట్టు అయింది. విదేశీశక్తుల సాయంతోనే బలూచ్ ఆర్మీ రెచ్చిపోతోందని చెప్పుకోవడం పాక్ పాలకులకు క్షేమకరం. ఎవరో ఆర్థికసాయం చేస్తున్నారని, అత్యాధునిక ఆయుధాలు అందిస్తున్నారని అనడం ద్వారా తమ వైఫల్యాన్ని, నష్టాన్ని చక్కగా సమర్థించుకోవచ్చు. పాకిస్థాన్‌లోని అతిపెద్ద ప్రాంతంలో స్వల్పసంఖ్యలో ఉన్న ఈ టెర్రరిస్టుల దగ్గర ఒక్కొక్కటీ రెండుకోట్లు విలువచేసే అధునాతన రైఫిళ్ళు, మెషీన్‌గన్లు, నైట్‌విజన్ పరికరాలు, థర్మల్ వెపన్స్ వంటివి ఉన్నాయని, పాకిస్థాన్ సైన్యం దగ్గర ఆ స్థాయివి లేనేలేవని, అందువల్ల ఢీకొట్టడం కష్టమవుతోందని ఆయన వ్యాఖ్యల సారాంశం. బీఎల్‌ఏ నాయకత్వం అఫ్ఘానిస్థాన్‌లో ఉన్నదని, ఆయుధాలు అమెరికావని ఆయన మాట్లాడారు. రెబెల్స్ విరుచుకుపడుతూంటే పాక్ ఆర్మీ పరుగులు తీస్తోందని సామాజిక మాధ్యమాల్లో సాగుతున్న ప్రచారం ఆయనను ఇబ్బంది పెట్టడం సహజం. తిరుగుబాటుదారుల దెబ్బకు పాక్‌సైనికులు మిలటరీ క్యాంపులు వదిలేసి పారిపోతున్నారంటూ ఖాళీగా ఉన్న ఆ స్థావరాలు, సైనికదుస్తులు, వివిధ పరికరాలు సోషల్ మీడియాలో ప్రచారమవుతున్నాయి. సరైన సమన్వయంతో, ఏకకాలంలో, అనేక ప్రాంతాల్లో భయానక దాడులు జరిపి వందమందికి పైగా శత్రువులను మట్టుబెట్టామని బలూచ్ ఆర్మీ చెప్పుకుంటూంటే, పాక్ ఆర్మీ 'ఫిజికల్లీ హ్యాండీకాప్డ్' అయిపోయిందని స్వయంగా రక్షణమంత్రి చట్టసభలో అనడం విచిత్రం. బలూచ్ తిరుగుబాటుదారులకు భారత్ సహకరిస్తున్నదంటూ పాక్ పాలకులు విమర్శించడం, మనం ఖండించడం ఇప్పుడూ జరిగింది. ఇటీవలి కాలంలో బీఎల్‌ఏ ప్రతిఘటన స్థాయిలోనూ, తీవ్రతలో మార్పు వచ్చింది. పాక్ భద్రతాబలగాలను లక్ష్యంగా చేసుకొని రెబెల్స్ వివిధరకాల దాడులు చేస్తున్నారు. ఆత్మాహుతిదాడులు గతంలోనూ ఉన్నవే కానీ, మహిళలను అధికంగా వినియోగించడం పెరిగిందని అంటున్నారు. గతవారం జరిగిన దాడుల్లో ఇద్దరు మహిళలు ప్రధానపాత్ర పోషించారంటూ బలూచ్ ఆర్మీ వారి ఫోటోలను, వివరాలను, వీడియోలను సైతం విడుదల చేసి ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. వనరులదోపిడీ, అణచివేతను ఎదుర్కోవడానికి తమవారు నవ్వుతూ ప్రాణాలు వదిలేస్తున్నారంటూ ఆ సంస్థ చెప్పుకుంటోంది. మొత్తం పాకిస్థాన్‌లో నలభైశాతం భూభాగం ఉన్న ఈ ప్రావిన్సుని ఎందుకు అదుపుచేయలేపోతున్నామో పాకిస్థాన్ పాలకులు ఆలోచించాలి. అత్యంత విలువైన ఖనిజ సంపదతోపాటు, చమురు, సహజవాయువు, బంగారం ఇత్యాది భారీ నిల్వలున్న ఈ ప్రాంతాన్ని దోచుకోవడమే లక్ష్యంగా పాక్ పాలకులు ఆదినుంచీ వ్యవహరిస్తున్నారు. గనుల నిర్వహణతో పాటు, గ్వాదర్ నౌకాశ్రయాన్ని కూడా చైనా చేతుల్లో పెట్టి, అక్కడివరకూ చైనా--పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్‌ను నిర్మించుకొనేందుకు అనుమతించి బలూచ్‌లను మరింత రెచ్చగొట్టారు. బలూచిస్థాన్‌ను బలవంతంగా విలీనం చేసుకున్న పాకిస్థాన్ దానిని ఎన్నడూ తనది అనుకోలేదు. పాక్షిక స్వయంపాలనకు సైతం అనుమతించకుండా, ప్రజలు ఎన్నుకున్నవారిని కూలదోసి, తమ అనుకూలురని ప్రతిష్ఠించి, సైన్యంతో దానిని ఏలేందుకు ప్రయత్నించడమే ఈ పరిస్థితికి కారణం. పదేళ్ళకాలంలో పదివేలమంది బలూచ్‌లను మాయం చేసిన ఘనత పాక్ పాలకులది. గత ఏడాది మార్చిలో ఏకంగా ఒక రైలునే హైజాక్ చేసిన బలూచ్ ఆర్మీ, ఇటీవలి దాడితో తన శక్తిసామర్థ్యాలు మరింత హెచ్చినట్టుగా ప్రపంచానికి చాటగలిగింది.

## షుగర్, అధిక బరువు సమస్యలతో బాధపడుతున్నారా..?

### అయితే ఫైబర్ అధికంగా ఉండే ఈ ఆహారాలను తీసుకోండి..!



డయాబెటిస్ తో బాధపడే వారు ఆహార విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. వారు తీసుకునే ఆహారం రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచేలా, శరీరానికి శక్తిని, పోషకాలను అందించేదిగా ఉండాలి. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉండాలంటే ఎక్కువగా ఫైబర్ ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఫైబర్ ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచవచ్చు. ప్రాసెస్ చేసిన ఆహారాల లాగా కాకుండా ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా అడ్డుకుం టుంది. గ్లూకోజ్ శోషణ నెమ్మదించేలా చేస్తుంది. ఇక ఫైబర్ లో కూడా కరిగే ఫైబర్, కరగని ఫైబర్ రెండు రకాలు ఉన్నాయి. డయాబెటిస్ ఉన్న వారు రోజుకు 22 నుండి 35 గ్రాముల ఫైబర్ ను తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఫైబర్ ను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది, శరీర బరువు కూడా అదుపులో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారు తీసుకోదగిన ఫైబర్ అధికంగా ఉండే ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**అవకాడో, బెర్రీ పండ్లు..**

డయాబెటిస్ తో బాధపడే వారు అవకాడోను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. దాదాపు 100గ్రాముల అవకాడోలో 6.7 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఫైబర్ తో పాటు అవకాడోలో ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వులు కూడా ఉంటాయి. ఈ కొవ్వులు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో ఎంతో సహాయపడతాయి. మధుమేహంతో బాధపడే వారికి అవకాడో ఒక మంచి పండు అని చెప్పవచ్చు. స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ వంటి పండ్లల్లో చక్కెరలు తక్కువగా ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. 100గ్రాముల రాస్ప్‌బెర్రీల్లో 6.5 గ్రాముల ఫైబర్ ఉంటుంది. వీటిని తీసుకో వడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అదేవిధంగా పియర్స్‌ను తీసుకో వడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిని తొక్కతో తీసుకో వడం వల్ల మనం మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చు. మధ్యస్థంగా ఉండే ఒక పియర్ పండును తినడం వల్ల దాదాపు 6 గ్రాముల ఫైబర్ లభిస్తుంది. మధుమేహ నిర్వహణకు ఈ పండు ఎంతో సహాయపడుతుందని వైద్యులు చెబుతున్నారు.

**బ్రోకలీ, పచ్చి బఠానీలు..**

ఇక డయాబెటిస్ తో బాధపడే వారు బ్రోకలీని కూడా తీసుకోవచ్చు. ఒక కప్పు బ్రోకలీలో 2.2 గ్రాముల ఫైబర్ ఉంటుంది. దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు కూడా అధికంగా ఉంటాయి. క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కనుక బ్రోకలీని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి, శరీరానికి కావల్సిన పోషకాలు లభిస్తాయి. పచ్చిబఠాణీల్లో కూడా ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఒక కప్పు పచ్చిబఠాణీలలో దాదాపు 8.8 గ్రాముల ఫైబర్ ఉంటుంది. కనుక భోజనంలో వీటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా ఉంటాయి. అదే విధంగా డయాబెటిస్ ఉన్న వారు ఓట్స్ ను, బార్లీని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. వీటిలో కరిగే ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది గ్లూకోజ్ శోషణను, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఒక కప్పు ఉడికించిన బార్లీలో 6 గ్రాములు, అరకప్పు ఓట్స్ లో 4 గ్రాముల ఫైబర్ ఉంటుంది. డయాబెటిస్ తో బాధపడే వారు ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా ఉంటాయి. చక్కెర స్థాయిలల్లో వచ్చే హెచ్చుతగ్గులు రాకుండా నివారించవచ్చు. ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల శరీరానికి కావల్సిన పోషకాలు లభిస్తాయి. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంతో పాటు మొత్తం శరీర ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

## కలుపు మందు వాడేటప్పుడు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే

తొగుట మండలంలోని ఎల్లారెడ్డిపేట్ గ్రామంలో వరి పంట పొలాలను వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరి పంటలో కలుపు మందులు వినియోగించే సమయంలో తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. పొలంలో నీటి మట్టం 2-3 సెంటీమీటర్లు మించకూడదు. కలుపు మందు వాడిన తర్వాత 48 నుండి 72 గంటల వరకు పొలంలోని నీటిని తీసివేయకూడదని చెప్పారు. అలాగే కలుపు ఎక్కువగా ఉందని కారణంగా మోతాదును పెంచరాదు అని సూచించారు. నాట్లు వేసిన 3-5 రోజుల దశలో, పలుచగా నీరు పెట్టి ఎకరాకు? 500 మి.లీ. ప్రెటిలాక్లోర్ లేదా 1లీ. బ్యూటాక్లోర్ ను 20 కిలోల ఇసుకతో కలిపి పొలంలో సమానంగా చల్లాలి. గుళిక రూపంలో ఉపయోగించాలనుకుంటే ఎకరాకు 4కిలోల బెన్సల్ఫ్యూరాన్ మిథైల్ ం ప్రెటిలాక్లోర్ లేదా? పైరజోసల్ఫ్యూరాన్ ప్రెటిలాక్లోర్ గుళికలను ఉపయోగించాలి. నాట్లు వేసిన 20-25 రోజుల దశలో, కలుపు3-5ఆకుల దశలో ఉన్నప్పుడు మందులు సమర్థవం తంగా పనిచేస్తాయి. పొలంలో ఏ రకమైన కలుపు ఉందో గుర్తించి దానికి అనుగుణంగా మందులు వాడాలి. ఏ కలుపు మందు కూడా 100% కలుపును పూర్తిగా నివారించదు. మందు వేసిన తర్వాత మిగిలిన కలుపును చేతితో తొలగించాలి.

# మీకు గోల్డెన్ మిల్క్ అంటే తెలుసా..?

**ఎలా తయారు చేయాలి..? ఏమేం లాభాలు కలుగుతాయి..?**



మనం ఎంతో కాలంగా పసుపును ఆహారంలో భాగంగా తీసుకుంటున్నాం. పసుపులో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయని దీనిని తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని మనందరికీ తెలుసు. వంటల్లో వాడడంతో పాటు పాలల్లో కూడా పసుపును కలిపి తీసుకుంటూ ఉంటాం. బంగారు పాలని కూడా ఈ పసుపు కలిపిన పాలను పిలుస్తారు. జలుబు, దగ్గు వంటి చిన్న చిన్న అనారోగ్య సమస్యలు రాగానే చాలా మంది పాలల్లో పసుపు కలిపి తీసుకుంటారు. శరీరంలో రోగనిరోధక శక్తి పెరగడానికి , అనారోగ్య సమస్య నుండి బయటపడడానికి ఇలా తీసుకుంటూ ఉంటారు. పసుపు కలిపిన పాలను ఎందుకు తీసుకోవాలి.. దీనిని తీసుకోవడం వల్ల మనకు కలిగే ప్రయోజనాలు ఏమిటి.. అలాగే ఈ పాలను ఎలా తయారు చేసుకోవాలి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**జీర్ణ వ్యవస్థకు..**

దీర్ఘకాలిక వాపు తీవ్ర అనారోగ్య పరిస్థితులకు దారి తీస్తుంది. పసుపులో ఉండే కర్కుమిన్ శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది వాపును, మంటను తగ్గించడంలో సహాయప డుతుంది. ఆర్థరైటిస్ వంటి సమస్యలతో బాధపడే వారు పసుపు పాలను తీసుకోవడం వల్ల సమస్య నుండి ఉపశమనం కలుగుతుంది. అంతేకాకుండా పసుపు పాలల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీరాడికల్స్ నుండి శరీరాన్ని కాపాడడంలో సహాయపడతాయి. పసుసు పాలను తాగడం వల్ల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. దీంతో దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ఈ పసుపు పాలల్లో దాల్చిన చెక్క పొడి, అల్లం రసం కలిపి తీసుకోవడం వల్ల మనం మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చు. గోరు వెచ్చని పాలల్లో పసుపు కలిపి తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. అజీర్ణం, ఉబ్బరం వంటి లక్షణాలు తగ్గుతాయి.

**రోగ నిరోధక శక్తికి..**

క్రమం తప్పకుండా పసుపు పాలను తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ లు మన దరి చేరకుండా ఉంటాయి. రాత్రి సమయంలో పసుపు పాలు తాగడం వల్ల నిద్ర నాణ్యత పెరుగుతుంది. నిద్రలేమి వంటి సమస్యలు తగ్గుతాయి. పసుపు పాలను తాగడం వల్ల మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. ఆందోళన, నిరాశ లక్షణాలు తగ్గించడంలో ఈ పాలు మనకు ఎంతో సహాయప డతాయి. పసుపులో యాంటీ ఇన్ఫ్ల మేటరీ లక్షణాలు గుండె ఆరో గ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ పాలను తాగడం వల్ల గుండె జబ్బు లు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.

**గొంతు సమస్యలకు..**

ఇక చలికాలంలో ఈ పాలను తీసుకోవడం వల్ల మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ పాలను తీసుకోవడం వల్ల శరీరానికి వెచ్చదనం కలుగుతుంది.

చలికాలంలో గొంతునొప్పి వంటి సమస్యలు తరచూ వస్తూ ఉంటాయి. ఆ సమయంలో గోరు వెచ్చని పాలల్లో పసుపు కలిపి తాగడం వల్ల గొంతు నొప్పి నుండి ఉపశమనం కలుగుతుంది. ఇక ఈ పాలను తయారు చేసుకోవడం కూడా చాలా సులభం. ఒక కప్పు పాలల్లో టీ స్పూన్ పసుపు వేసి కలపాలి. తరువాత చిటికెడు మిరియాల పొడి వేసి కలుపుతూ వేడి చేయాలి. వీటిని ఎక్కువగా మరిగించకూడదు. పాలు వేడెక్కిన తరువాత కప్పులోకి తీసుకుని రుచి కోసం తేనె కలిపి తీసుకోవచ్చు. ఈ విధంగా పసుపు పాలను తీసుకోవడం వల్ల శరీరానికి ఎంతో మేలు కలుగుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

# మెంతులను వీటితో కలిపి తినండి..

**ఎన్నో లాభాలు కలుగుతాయి..!**



మన వంటగదిలో ఉండే అనేక రకాల దినుసుల్లో మెంతులు కూడా ఒకటి. వీటిని మనం అనేక రకాల వంటకాల్లో వాడుతూ ఉంటాం. మెంతులు వేయడం వల్ల వంటలకు ఒక ప్రత్యేకమైన రుచి వస్తుంది. మెంతులను తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు కలుగుతుంది. వీటిలో అనేక రకాల పోషకాలు, ఔషధ గుణాలు ఉంటాయి. ముఖ్యంగా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో ఇవి ఎంతో సహాయపడతాయి. మెంతుల్లో కరిగే ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. కనుక వీటిని తీసుకోవడం వల్ల కార్బొహైడ్రేట్స్ ను శరీరం నెమ్మదిగా శోషిస్తుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా ఉంటాయి. అంతేకాకుండా మెంతులల్లో 4–హైడ్రాక్సీఐసోలూసిన్ వంటి సమ్మేళనాలు ఉంటాయి. ఇవి ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. మెంతులను నానబెట్టి లేదా భోజనంలో కలిపి తీసుకోవడం వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే ఇతర ఆహారాలతో కలిపి మెంతులను తీసుకోవడం వల్ల మనం మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు చెబుతున్నారు.

**ఇన్సులిన్ సెన్సిటివిటీ..**

మెంతులను నానబెట్టి ఆ నీటిలో కొద్దిగా దాల్చిన చెక్క పొడి కలిపి తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది, గ్లూకోజ్ స్థాయిలు అదుపులో ఉంటాయి. దాల్చిన చెక్క కూడా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో మనకు సహాయపడుతుంది. దాల్చిన చెక్క పొడిని తీసుకోవడం వల్ల ఫాస్టింగ్ ప్లాస్మా గ్లూకోజ్ స్థాయిలతో పాటు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు, ట్రైగ్లిజరాయిడ్స్ కూడా తగ్గుతాయని వైద్యులు చెబుతున్నారు. మెంతి గింజలను రాత్రి నీటిలో నానబెట్టి ఉదయం ఆ నీటిని తీసుకునే ముందు అందులో దాల్చిన చెక్క పొడి వేసి కలిపి తీసుకోవాలి. ఇలా తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. అదే విధంగా తాజా ఉసిరి రసంలో మెంతి గింజల పొడిని కలిపి తీసుకోవడం వల్ల మనం అనేక ఫలితాలను పొందవచ్చు. ఉసిరిలో విటమిన్ సితో పాటు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి పాంక్రియాటిక్ పనితీరును మెరుగుపరచడంలో, గ్లూకోజ్ జీవక్రియకు మద్దతు ఇవ్వడంలో సహాయపడతాయి. రోజూ ఒక గ్రాము ఉసిరి సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల గ్లూకోజ్, సీపిఆర్ సాంద్రతలు మెరుగుపడతాయి.

**అవిసె గింజలతో..**

ఇక అవిసె గింజలను, మెంతి గింజలను కలిపి తీసుకోవడం వల్ల చక్కెర శోషణ నెమ్మదిస్తుంది. భోజనం తరువాత చక్కెర స్థాయిల్లో వచ్చే హెచ్చుతగ్గులు తగ్గుతాయి. అవిసె గింజలను, మెంతులను కలిపి తీసుకోవడం వల్ల 24 గంటలకు పైగా రక్తంలో చక్కెర స్థాయిలు తక్కువగా నమోదయ్యాయని పరిశోధనల్లో వెల్లడైంది. వీటిని కలిపి తీసుకోవడం వల్ల రాత్రి సమయంలో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు తక్కువగా ఉంటాయి. పాన్కేక్స్, మఫిన్స్ వంటి వాటి తయారీలో అవిసె గింజలను, మెంతులను వేసి తయారు చేసి తీసుకోవచ్చు. ఇలా తీసుకోవడం వల్ల రుచితో పాటు ఆరోగ్యాన్ని పొందవచ్చు. అలాగే పసుపును, మెంతులను కలిపి తీసుకోవడం వల్ల కూడా రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి.

**పసుపుతో..**

పసుపులోని కర్కుమిన్ ఇన్సులిన్ నిరోధకతను, హైపర్ గ్లైసీమియా, హైపర్ లిపిడెమియా వంటి మధుమేహ సంబంధిత సమస్యలపై సానుకూల ప్రభావాన్ని చూపిస్తుందని పరిశోధనల ద్వారా నిరూపితమైంది. గోరు వెచ్చని పాలల్లో లేదా నీటిలో పసుపు, మెంతి గింజల పొడి కలిపి తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. అలాగే వంటల్లో కూడా పసుపు, మెంతి గింజల పొడి వేసి తీసుకోవచ్చు. ఈ విధంగా మెంతి గింజలను ఇతర ఆహారాలతో కలిపి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని మనం మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు చెబుతున్నారు.

# గ్యాస్, అజీర్తి, మలబద్దకం.. అన్నింటికీ ఒకేసారి చెక్ పెట్టాలంటే.. ఇలా చేయండి..!



మారిన జీవన విధానం కారణంగా మనలో చాలా మంది జీర్ణ సమస్యల తో బాధపడుతున్నారు. గ్యాస్, అజీర్ణం, మలబద్దకం, ఉబ్బరం, ఆకలి లేకపోవడం వంటి వివిధ జీర్ణ సమస్యలతో బాధపడే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఈ సమస్యలతో బాధపడుతున్నారు. క్రమరహిత భోజనం, ఫైబర్ లేని ఆహారం, నిద్రలేమి, వ్యాయామం లేకపోవడం వంటి వివిధ కారణాల వల్ల ఈ సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సమస్యల బారి నుండి బయటపడడానికి చాలా మంది మందులను కూడా వాడుతున్నారు. పెద్ద వారితో పాటు పిల్లలు, యువత కూడా మందులను వాడే పరిస్థితి నెలకొంది. అయితే ఈ జీర్ణ సమస్యల ను తగ్గించుకోవడానికి మందులు వాడాల్సిన పని లేదని మన జీవనశైలిలో మార్పులు చేసుకుంటే సరిపోతుందని వైద్యులు చెబుతున్నారు. జీవనశైలిలో మార్పులు చేసుకోవడం వల్ల మందులు వాడాల్సిన అవసరం లేకుండానే జీర్ణ సమస్యలు తగ్గుతాయని అలాగే భవిష్యత్తులో కూడా రాకుండా ఉంటాయని వారు చెబుతున్నారు. జీర్ణసమస్యల నుండి బయటపడడానికి మన జీవనశైలిలో ఎటువంటి మార్పులు చేసుకోవాలో.. ఇప్పుడు తెలుసుకుందాం.

**డిజిటల్ తెరల వాడకం..**

గ్యాస్, ఉబ్బరం వంటి జీర్ణ సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే రోజూ నిర్ణీత సమయానికి భోజనం చేయాలి. ఎప్పుడు పడితే అప్పుడు భోజనం చేయడం వల్ల గ్యాస్ సమస్య పెరుగుతుంది. మనం రోజూ ఒకే సమయానికి భోజనం చేయడం వల్ల శరీర అంతర్గత గడియారం జీర్ణ ఎంజైమ్ లను సరైన సమయానికి విడుదల చేస్తుంది. దీంతో ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. గ్యాస్, ఉబ్బరం, మలబద్దకం, ఆమ్లత్వం వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. అలాగే తినేటప్పుడు టీవీ, సెల్ఫోన్ వంటి వాటిని చూడకూడదు. డిజిటల్ స్క్రీన్ లను చూడడం వల్ల మెదడు దృష్టి సరిగ్గా ఉండదు. దీంతో పేగులకు సంకేతాలు సరిగ్గా వెళ్లక ఉబ్బరం వంటి సమస్యలు తలెత్తుతాయి. కనుక తినేటప్పుడు మన దృష్టి అంతా మన భోజనంపై ఉండేలా చూసుకోవాలి. జీర్ణ సమస్యలు రాకుండా ఉండాలంటే రాత్రి పూట త్వరగా నిద్రించడం కూడా అవసరమని వైద్యులు చెబుతున్నారు. ఆలస్యంగా నిద్రించడం వల్ల ఆహారం సరిగ్గా జీర్ణమవ్వదు. దీంతో యాసిడ్ రిఫ్లెక్స్ వంటి సమస్యల బారిన పడాల్సి వస్తుంది.

**ఫైబర్ ఉండే ఆహారాలను..**

మనం ఆహారం తీసుకోవడానికి, నిద్రించడానికి మధ్యలో 2 నుండి 3 గంటల సమయం ఉండడం వల్ల తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది, శరీరం పోషకాలను సరిగ్గా గ్రహించుకుంటుంది. అలాగే మనం తీసుకునే ఆహారంలో ఫైబర్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు, తృణ ధాన్యాలు, చిక్కుళ్లు వంటి వాటిని ఎక్కువగా తీసుకోవాలి. ఫైబర్ కలిగిన ఆహారాలను తీసుకోవడం వల్ల పేగులల్లో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. మలబద్దకం సమస్య తగ్గుతుంది. ఆహారంలో ఫైబర్ తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ మొత్తానికి మేలు కలుగుతుంది. అదే విధంగా రోజూ ఉదయం మల విసర్జన తప్పకుండా జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఉదయంపూట మలవిసర్జన చేయడం ఒక అలవా టుగా చేసుకోవాలి. మలవిసర్జన చేయడం వల్ల ఉబ్బరం, గ్యాస్ వంటి వాటితో పాటు ఇతర జీర్ణ సమస్యలు కూడా రాకుండా ఉంటాయి.

**వ్యాయామం కూడా..**

జీర్ణ సమస్యలతో బాధపడే వారు ప్రతిరోజూ వ్యాయామం చేయడం అవసరం. వ్యాయామం చేయడం వల్ల జీర్ణవ్యవస్థతో పాటు మొత్తం శరీరానికి మేలు కలుగుతుంది. వ్యాయామం చేయడం వల్ల పేగు కదలికలు ఎక్కువగా ఉంటాయి. దీంతో అజీర్తి, గ్యాస్, మలబద్దకం వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. ఈ విధంగా మన జీవనశైలిలో, మన ఆహారపు అలవాట్లల్లో మార్పులు చేసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడుతుంది. తద్వారా జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయని మందులు వాడే అవసరం కూడా ఉండదని వైద్యులు పేర్కొంటున్నారు.

# ఉదయాన్నే పరగడుపునే గోరు వెచ్చని నీటిని తాగుతున్నారా..?

**అయితే ఈ విషయాలను తెలుసుకోవాల్సిందే..!**



నీరు మన శరీరానికి ఎంతో అవసరమన్న సంగతి మనందరికీ తెలిసిందే. శరీరంలో డిటాక్సిఫికేషన్ ప్రక్రియకు, రక్తప్రసరణకు, జీర్ణవ్యవస్థ సక్రమంగా పని చేయడానికి, శరీర జీవక్రియలకు నీరు ఎంతో అవసరం. రోజూ 8 నుండి 9 గ్లాసుల నీటిని తప్పకుండా మనం తాగాల్సిందే. అలాగే రోజూ మనం నీటిని తాగుతున్నప్పటికీ ఉదయం పూట ఖాళీ కడుపుతో గోరు వెచ్చని నీటిని తీసుకోవడం వల్ల మనకు మరిన్ని ప్రయోజనాలు కలుగుతాయి. ఇలా గోరు వెచ్చని నీటిని ఉదయం పూట తాగడం అందరికీ అలవాటుగా మారుతుందని కూడా చెప్పవచ్చు. ఉదయం పూట నీటిని తాగడం వల్ల అజీర్తి సమస్య తగ్గుతుందని చాలా మంది భావిస్తుంటారు. అయితే ఉదయం పూట ఖాళీ కడుపుతో గోరు వెచ్చని నీటిని తాగడం వల్ల నిజంగానే అజీర్ణ సమస్య తగ్గుతుందా.. ఇలా నీటిని తీసుకోవడం వల్ల శరీరానికి మేలు కలుగుతుందా.. ఇది అందరికీ ప్రయోజనకరంగా ఉంటుందా.. దీని గురించి వైద్యులు ఏమంటున్నారో.. తెలుసుకుందాం.

**జీర్ణక్రియకు..**


ఉదయం పూట ఖాళీ కడుపుతో గోరు వెచ్చని నీటిని తాగడం వల్ల జీర్ణక్రియకు సహజ ఉద్దీపనగా పనిచేస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఉదయం పూట గోరు వెచ్చని నీటిని తాగడం వల్ల ఆహారం సమర్థవంతంగా విచ్చినం అవుతుంది. గోరు వెచ్చని నీటిని తాగడం వల్ల పేగులకు రక్తప్రవాహం పెరుగుతుంది. జీర్ణక్రియ వేగంగా జరుగుతుంది. గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. కనుక ఉదయం పూట గోరువెచ్చని నీటిని తాగడం వల్ల జీర్ణవ్యవస్థకు ప్రయోజనాలు కలుగుతాయని వైద్యులు తెలియజేస్తున్నారు. అయితే మనం నీటిని తీసుకునే ఉష్ణోగ్రత, సమయం కూడా వీటిపై ఆధారపడి ఉంటాయని వారు చెబుతున్నారు. 37 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత కలిగిన నీటిని పొట్ట చలనశీలత కోసం తీసుకోవడం మంచిది. 50 నుండి 60 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత కలిగిన నీటిని గ్యాస్, ఉబ్బరం, అజీర్తి వంటి లక్షణాలను తగ్గించడానికి తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. కనుక ఉదయం తాగే నీరు 50 డిగ్రీల నుండి 60 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత మధ్య ఉండేలా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

**కిడ్నీల ఆరోగ్యానికి..**

ఇక ఉదయం పూట గోరు వెచ్చని నీటిని తీసుకోవడం వల్ల మనం తీసుకునే అల్పాహారం మరింత సమర్థవంతంగా విచ్చినం అవుతుంది. ఆమ్లత్వం తగ్గుతుంది. ఖాళీ కడుపుతో నీటిని తాగడం వల్ల ప్రేగు కదలికలు ఎక్కువగా ఉంటాయి. దీంతో మలబద్దకం సమస్య తగ్గుతుంది. గోరువెచ్చని నీటిని తాగడం వల్ల మూత్రపిండాలు వ్యర్థాలను సమర్థవంతంగా బయటకు పంపిస్తాయి. శరీరంలో డిటాక్సిఫికేషన్ ప్రక్రియ వేగంగా జరుగుతుంది. అంతేకాకుండా వేడి నీటిని తాగడం వల్ల రక్తప్రసరణ మెరుగుపడుతుంది. అవయవాలకు ఆక్సిజన్ మరింత సమర్థవంతంగా అందుతుంది. వేడి నీటిని తాగడం వల్ల మనం సులభంగా బరువు కూడా తగ్గవచ్చు. ఉదయం పూట గోరు వెచ్చని నీటిని తాగడం వల్ల శరీరంలో జీవక్రియల వేగం పెరుగుతుంది. నిల్వ ఉన్న కొవ్వు వేగంగా కరుగుతుంది. క్యాలరీలు ఎక్కువగా ఖర్చు అవుతాయి. తద్వారా మనం వేగంగా బరువు తగ్గవచ్చు.

**బాగా వేడిగా ఉన్న నీటిని తాగితే..**

ఉదయం పూట వేడి నీటిని తాగడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు కూడా ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. మనం తాగే నీరు 60 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ వేడి లేకుండా చూసుకోవాలి. ఎక్కువ వేడి ఉన్న నీటిని తాగడం వల్ల నాలుక సున్నితమైన పొర దెబ్బతింటుంది. దంతాలపైఉండే ఎనామిల్ కాలక్రమేణా బలహీనపడుతుంది. వేడి నీరు కొందరిలో యాసిడ్ రిఫ్లెక్స్ ను పెంచుతుంది. అంతేకాకుండా వేడి నీటిని తాగడం వల్ల గొంతు చికాకు, బొంగురు గొంతు, గొంతు నొప్పి వంటి సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంది. ఖాళీ కడుపుతో తక్కువ సమయంలో ఎక్కువ నీటిని తాగడం వల్ల రక్తంలో సోడియం స్థాయిలు పలుచగా అవుతాయి. దీంతో వికారం, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయి. ఉదయం పూట గోరు వెచ్చని నీరు తాగడం వల్ల శరీరానికి, జీర్ణ వ్యవస్థకు మంచిదే అయినప్పటికీ నీటిని తాగడం వల్ల కలిగే దుష్ప్రభావాలను కూడా దృష్టిలో ఉంచుకోవడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.



## తనకు నటన రాదని చెప్పాను

తండ్రి అంచనాలను తల్లకిందులు చేయడమే కాకుండా, తండ్రికి కావాల్సినంత పుత్రికోత్సాహాన్ని కూడా అందించింది మలయాళ మందారం కల్యాణి ప్రియదర్శన్. మలయాళ దిగ్దర్శకుడు ప్రియదర్శన్ గారాలపట్టి అయిన కల్యాణికి, అసలు యాక్ట్రస్ అవ్వాలనే ఆలోచనే లేదట. ఆర్కిటెక్ట్ కావాలనేది ఆమె డ్రీమ్ అట. అయితే.. అనుకోకుండా నటిగా మారింది. అంతేకాదు, తానే ప్రధాన పాత్రగా రూపొందిన లేడీ ఓరియెంటెడ్ థ్రిల్లర్ 'కొత్త లోక'తో బాక్సాఫీస్ వద్ద సన్సేషన్ క్రియేట్ చేసి, దాదాపు 300కోట్ల వసూళ్లను కొల్లగొట్టింది. దక్షిణాదిన ఓ లేడీ ఓరియెంటెడ్ సినిమాకు ఈ స్థాయిలో వసూళ్లు రావడం ఓ రికార్డ్. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. కల్యాణి నటిగా మారింది తెలుగు సినిమాతోనే. అది ఎలా జరిగిందో ప్రియదర్శన్ చెబుతూ 'కల్యాణి సినిమాల్లో రాణిస్తుందని నేనస్సలు అనుకోలేదు. సెట్స్‌కి రావడానికి కూడా తను ఇష్టపడేది కాదు. కేరళంలో పెరగకపోవడంతో తనకు మలయాళం కూడా సరిగ్గా రాదు. ఆర్కిటెక్ట్ కావడం ఆమె గోల్. అయితే.. ఓ రోజు అక్కినేని నాగార్జున నాకు కాల్ చేశారు. తన కుమారుడు అఖిల్ హీరోగా రూపొందుతున్న 'హలో' సినిమాలో హీరోయిన్‌గా కల్యాణిని అడిగారు. తనకు నటన రాదని కరాఖండీగా చెప్పేశాను. అయితే.. కల్యాణి మాత్రం చేస్తానంది. 'ఒక్కసారి ట్రై చేస్తా నాన్నా.. పోయేదేముంది.. కుదరకపోతే ఆర్కిటెక్ట్‌గా నా ప్రయత్నాలు నాకెలాగూ ఉన్నాయికదా..' అని నచ్చజెప్పింది. దాంతో తప్పక ఒప్పుకున్నా. కానీ నా అంచనాలు తారుమారు చేస్తూ పెద్ద స్టార్‌గా ఎదిగింది. ఈ విషయంలో నా కూతుర్ని చూస్తుంటే గర్వంగా ఉంటుంది' అన్నారు ప్రియదర్శన్.

### స్వయంభు ప్రమోషన్స్ టైం..

# విద్యార్థినులతో నిఖిల్ డ్యాన్స్

టాలీవుడ్ యాక్టర్ నిఖిల్ సిద్దార్థ నటిస్తోన్న స్వయంభు . భరత్




కృష్ణమాచారి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. తొలి పాన్ ఇండియా ప్రాజెక్టుగా **Nikhil** 20గా వస్తోన్న ఈ చిత్రంలో మలయాళ భామ సంయుక్తామీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీని 2026 వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. స్వయంభు ప్రమోషనల్ ఈవెంట్‌లో భాగంగా నిఖిల్ టీం మలినేని లక్ష్మయ్య ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజ్ గుంటూరులో సందడి చేసింది. ప్రమోషన్స్ కోసం వచ్చిన నిఖిల్‌కు వేలాది మంది విద్యార్థినులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిఖిల్ అండ్ స్టూడెంట్స్ టీం స్టేజ్‌పై సూపర్ ఎనర్జిటిక్‌గా స్వయంభు పాటకు డ్యాన్స్ చేశారు. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. స్వయంభులో నిఖిల్ యుద్ధ వీరుడిగా ఇదివరకెన్నడూ కనిపించని సర్‌ప్రైజింగ్ లుక్‌లో మెరువబోతున్నట్టు ఇప్పటివరకు షేర్ చేసిన పోస్టర్లు చెబుతున్నాయి. ఈ చిత్రానికి కేజీఎఫ్ ఫేం రవిబస్రూర్ స్వయంభు చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

# ఈ సారి వచ్చేది ఉస్తాద్ ఉగాది



'ఎవరి సినిమా అయినా బాగా ఆడాలనే కోరుకుంటాన్నేను. ఓ ప్రజాప్రతినిధిగా టికెట్ రేట్ల విషయంలోనూ నేను వివక్ష చూపలేదు. నన్నడిగితే.. టికెట్ రేట్లు పెంచమని ప్రభుత్వాలను ప్రత్యేకంగా అడగాల్సిన అవసరం లేదు. పెంచకపోతే బ్లాక్ మార్కెట్ పెరుగుతుంది. అందుకే.. టికెట్ రేట్ల విషయంలో ఎవరు పెంచమని అడిగినా మేం కాదనలేదు. చివరకు కన్నడ సినిమా 'కాంతారా2'కు కూడా టికెట్లు పెంచుకునే అవకాశం ఇచ్చాం. సినిమా బావుండాలి. అందరూ చూడాలి. అందులో మన సినిమాలు కూడా ఉండాలని కోరుకుంటాన్నేను' అన్నారు అగ్రహీరో పవన్‌కల్యాణ్. ఆయన కథానాయకుడిగా రూపొందిన ప్రస్టేజియస్ యాక్షన్ డ్రామా 'ఉస్తాద్ భగత్‌సింగ్'. శ్రీలీల, రాశీఖన్నా కథానాయికలు. హరీశ్‌శంకర్ దర్శకత్వంలో మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యర్నేని, యలమంచిలి రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ నెల 19న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో పవన్‌కల్యాణ్ మాట్లాడారు. ఇంకా చెబుతూ 'ఈ సినిమా బాగా రావడానికి కారణం హరీశ్‌శంకర్. నా కాలం తాలూకు విలువను అర్థం చేసుకొని నన్ను ముందుకు నడిపించాడు తను. 45రోజుల్లో సినిమా పూర్తి చేశాడు. సినిమాలు చేయాలా వద్దా అనే మీమాంసలో ఉన్న నాకు, ఈ ప్లానింగ్‌తో ముందుకెళ్తే సినిమాలు చేయొచ్చని నమ్మకాన్నీ, ధైర్యాన్నీ ఇచ్చాడు. తను తెలంగాణ బిడ్డ. కరీంనగర్ నుంచి వచ్చిన వ్యక్తి. అద్భుతమైన పాండిత్యం గల గొప్ప దర్శకుడు. ఈ సినిమాకోసం తను పడ్డ తపన సామాన్యమైనది కాదు. ఈ సినిమాని అందరూ మెచ్చేలా తను తీర్చిదిద్దారు. మా తప్పు లేకుండా సినిమా చేశాం. బెస్ట్ ఎఫెర్ట్ పెట్టాం. తుది తీర్పు ప్రేక్షకులదే' అని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. 'కల్యాణ్‌గారి సినిమా అనగానే పనిచేసిన వారంతా ప్రాణం పెట్టేశారు. కమిట్మెంట్ ఉన్నోడికే కటౌట్ ఉంటది. ఆ కటౌట్ జనం గుండెల్లో ఉంటది. అందుకు నిలువెత్తు నిదర్శనం పవన్‌కల్యాణ్. నా గుండెలో పవన్‌కల్యాణే, గుండె బయట పవన్‌కల్యాణే. నా గుండె ధైర్యం కూడా పవన్‌కల్యాణే. ఒక అభిమానిగా సినిమా చేశా. ఈసారి మార్చి 19న వచ్చేది ఉస్తాద్ ఉగాది. రాసుకోండి' అని దర్శకుడు హరీష్‌శంకర్ నమ్మకంగా చెప్పారు. ఇంకా చిత్రబృందంతోపాటు పార్థీబన్, టీజీ విశ్వప్రసాద్, బుచ్చిబాబు పాల్గొన్నారు.

# విరోష్ జంట పెళ్లిపై లావణ్య త్రిపాఠి ఆసక్తికర వ్యాఖ్యలు..

### ఆ సినిమా నేను చేసి ఉంటే వాళ్లు కలిసేవారు కాదేమో..



టాలీవుడ్ పాపులర్ జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న పెళ్లిపై తాజాగా హీరోయిన్ లావణ్య త్రిపాఠి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న లావణ్య త్రిపాఠి 'గీత గోవిందం' సినిమా గురించి మాట్లాడుతూ కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించింది. లావణ్య త్రిపాఠి మాట్లాడుతూ.. గీత గోవిందం సినిమాకు మొదట నన్నే హీరోయిన్‌గా అడిగారు.

అప్పట్లో కథ వినకముందే నేను ఆ ప్రాజెక్ట్‌కు నో చెప్పాను. తర్వాత కథ విన్నాక మాత్రం సినిమా చేయడానికి ఓకే చెప్పాను. కానీ అప్పటికే కొన్ని మిస్ అండర్ స్టాండింగ్స్ వల్ల ఆ సినిమా నా చేతుల నుంచి వెళ్లిపోయింది అని చెప్పింది. అదే సందర్భంలో ఆమె మరో ఆసక్తికర వ్యాఖ్య కూడా చేసింది. ఆ సినిమా వల్లే విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న కలిశారు. వాళ్లిద్దరూ కలిసి నటించిన మొదటి సినిమా కూడా అదే. వాళ్లు కలవాలని ఆ సినిమా నా దగ్గర నుంచి వెళ్లిపోయిందేమో అనిపిస్తుంది. వాళ్లిద్దరూ నిజంగా చాలా అందమైన జంట అని లావణ్య త్రిపాఠి తెలిపింది. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న కలిసి చేసిన మొదటి సినిమా 'గీత గోవిందం'. ఆ సినిమా భారీ విజయాన్ని సాధించడమే కాకుండా ఈ జంటకు కూడా మంచి గుర్తింపు తీసుకొచ్చింది. ఈ సినిమా సమయంలోనే ఇద్దరి మధ్య మంచి స్నేహం ఏర్పడిందని తెలుస్తోంది. తర్వాత ఈ జంట మరోసారి 'డియర్ కామ్రేడ్' సినిమాలో కలిసి నటించారు. ఆ సినిమా షూటింగ్ సమయంలోనే ఇద్దరి మధ్య ప్రేమ పెరిగిందని అప్పట్లో వార్తలు వినిపించాయి. కొన్నేళ్ల పాటు ప్రేమలో ఉన్న ఈ జంట ఇటీవలే గ్రాండ్‌గా వివాహం చేసుకుని కొత్త జీవితాన్ని ప్రారంభించారు. ఇప్పుడీ విషయంపై లావణ్య త్రిపాఠి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. "లావణ్య త్రిపాఠి ఆ సినిమా చేసి ఉంటే విజయ్--రష్మిక కలిసేవారు కాదేమో" అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికి ఒక సినిమా కథ ఎలా ఇద్దరి జీవితాలను మార్చిందో అన్న విషయంపై ప్రస్తుతం సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ నడుస్తోంది.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103